ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నవోదయం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అందరికీ స్వాగతం... సుస్వాగతం

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 133 పేజీలు: 16 వెల: 6.50






## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నవోదయం





ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల సాకారానికి శుభారంభం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్డీయే శాసనసభాపక్ష నేత

# శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రమాణ స్వీకార మహోత్సవం

**తేదీ & సమయం**

జూన్ 12, 2024 (బుధవారం), ఉదయం గం. 11:27 ని.లకు

**స్థలం**

కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద, గన్నవరం, కృష్ణా జిల్లా

**ముఖ్య అతిథులు**

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ గారు

భారత హోమ్ శాఖామాత్యులు శ్రీ అమిత్ షా గారు

**విశిష్ట అతిథులు**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి పురందేశ్వరి గారు

జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు

అందరికీ స్వాగతం... సుస్వాగతం

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రజాతీర్పు అపూర్వం

>> నని ప్రతిజ్ఞ చేసి బయటకు వచ్చానన్నారు.ప్రజలు నా శపథాన్ని గౌరవించారు.గౌరవించిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని,అన్ని విధాలుగా వారి స్థితిగతుల్లో మెరుగుదల ఉండాలన్నారు.పోలవరం పనులు 72శాతం పూర్తి చేసామన్నారు. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుని పోయింది. కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు.నదులు అనుసంధానించి ప్రతి ఎకరానికి నీరు అందిస్తామన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అవసరమన్నారు.అందుకే రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములయ్యామన్నారు.ప్రజలు మూడు పార్టీల కూటమిని గౌరవించారు.మూడు పార్టీల కార్యకర్తలు సంఘటితంగా పనిచేసారన్నారు.ఎన్నాకల్లో 93శాతం సీట్లు గెలుపొందామన్నారే.బిజెపికి 10 స్థానాల్లో 8 గెలుచుకుందన్నారు .ప్రజలు ఇచ్చిన తీర్పు వల్ల ఢిల్లీలో అందరు గౌరవించారు.ప్రజల తీర్పుతో రాష్ట్ర ప్రతిష్ట పెరిగిందన్నారు.పవన్ కల్యాణ్ సమయస్ఫూర్తిని ఎప్పటికి మరచిపోలేను.నేను జైలుఓ ఉన్నప్పుడు ఆయన వచ్చి పరామర్శించారు.టీడీపీ.జెఎస్పీ పొత్తు పెట్టుకుంటున్నట్లు చెప్పారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని చెప్పారు.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పొత్తు పెట్టుకున్నాం, ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా కలిసి పనిచేసామన్నారు.ప్రజలందరి సహకారంతో బుధవారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను.కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ, ఎన్డీఏ నేతలు హజరవుతున్నారు.సమిష్టిగా ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారం అవసరమన్నారు.రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తామని కేంద్ర నేతలు చెప్పారు.నా హోదా సేవ కోసం నేనెప్పుడు ప్రాధాన్యతనివ్వనను.సీఎం పర్యటనల సందర్భంగా షాపు బంద్ చేయడం, రోడ్లు మూసేయడం,పరదాలు కట్టుకోవడం అవన్ని ఉండవన్నారు.సీఎం ఎప్పుడు కుడా మామూలు మనిషే, మాములు మనిషగానే వస్తాను.మిత్రుడు పవన్‌తో పాటు మేమంతా సామాన్య వక్తులుగానే మీ వద్దకు వస్తాం,మీలో ఒకరిగా ఉంటామన్నారు.హోదా సేవ కోసం తప్ప, పెత్తనం కోసం కాదన్నారు.కాన్వాయ్ వచ్చే సమయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొదని చెప్పామన్నారు. ఒక సిగ్నల్‌కి మరో సిగ్నల్‌కు గ్యాప్ పెట్టుకొండి.అయిదు నిమిషాలు లేట్ అయినా పర్వాలేదు. ప్రజలు అసౌకర్యం అనుకోకూడదన్నారు.దాడులు చేసి బాధితులపైనే కేసులు పెట్టే పరిస్థితి ఉండదన్నారు.ఏ ఒక్కరి ఆత్మగౌరవానికి భంగం కలుగదు. ప్రజాహితం కోసమే పనిచేస్తామన్నారు. ప్రతి నిర్ణయం,ప్రతి అడుగు ప్రజల కోసమే ఉంటుంది."స్టేట్ ఫస్ట్"తో ముందుకు వెళ్దామన్నారు.తనకు అపూర్వ విజయం అందించిన అందరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు.



మంగళవారం పవన్‌ను ఆప్యాయంగంగా ఆలింగనం చేసుకుంటున్న చంద్రబాబు



మామ బాలకృష్ణను పలకరిస్తున్న లోకేష్

### పవన్‌ను ప్రేమతో ఆలింగనం చేసుకున్న చంద్రబాబు

ఎన్డీఏ కూటమి శాసనసభా పక్ష సమావేశంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్న చంద్రబాబు



మంగళవారం విజయవాడలో జరిగిన ఎన్డీయె శాసనసభాపక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు

ఎంతో ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు.సభా ప్రాంగణంలో పవన్,చంద్రబాబులు అడుగుపెడుతూనే ఎంతో ఆప్యాయంగా పలుకరించుకున్నారు.రాష్ట్రంలో ఓ అద్భుతాన్ని సాధించడానికి మీరెంతో సహకరించారు.మన కలయిక ఇలాగే ముందుకు సాగాలన్నారు. వేదికపై కుడా సభా కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో పవన్,చంద్రబాబు ఎంతో ఉత్సాహంగా కన్పించారు.అనేక అంశాలపై వారు ముచ్చటించారు. సమావేశ ప్రాంగణంలో చంద్రబాబు,పవన్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

### సందడి,సందడిగా లోకేష్

ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశ ప్రాంగణంలో మంగళగిరి ఎంఎల్ఏ,టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఎంతో సందడి. సందడిగా కన్పించారు. సమావేశానికి హాజరైన టీడీపీ. జనసేన,బీజెపి నాయకులను ఆయన పేరు,పేరున పలు కరించారు.పలువురు ఎంఎల్ఏలు ఆయన పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో ఆయన ఎంతో హుషారుగా ఎంఎల్ఏలు కూర్చున్న ప్రాంతాలకు వెళ్ళి కరచాళనం చేస్తూ పలుకరించారు.సమావేశ ప్రాంగణాని వచ్చిన హిందుపురం ఎంఎల్ఏ. తన మామ నందమూరి బాలకృష్ణ లోకేష్‌ను పలు కరించి. హాస్యోక్తులతో నవ్వించారు. మహిళా ఎంఎల్ఏలు,టీడీపీ కీలక నేతలతో లోకేష్ హూషారుగా గడిపారు.



విజయవాడ విమానాశ్రయంలో సినీనటులు రజనీకాంత్‌తో బందరు ఎంపి బాలశౌరి

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉ.11.27గం.

>> కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. ప్రతి గ్యాలరీకి సబ్‌కలెక్టర్‌స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించారు. సభకు వచ్చే ప్రజలకు 60వేల భోజనం ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నట్లు విజయవాడ కార్పోరేషన్ అధికారులు తెలిపారు. సభా ప్రాంగణంలో బయోటాయ్‌లెట్స్‌ను అందుబాటులో ఉంచారు. వైద్యశిబిరం ఏర్పాటు చేయటంతోపాటు, అంబులెన్స్‌లను సభా ప్రాంగణంలో సిద్దంగా ఉంచుతున్నారు. సభ జరిగుతున్నంతసేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా విద్యుత్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. రాష్ట్రంలో ఋతుపవనాలు ప్రవేశించటంతోపాటు అడపా దడపా వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రత్తగా సభకు హాజరైన ప్రజలు వర్షానికి తడవకుండా ప్రత్యేకంగా రెయిన్ ప్రూఫ్ పందిర్లు వేసారు. ఈకార్యక్రమంలో దాదాపు 50వేల మంది కూర్చునేందుకు సీటింగ్ ఏర్పాటు చేసారు. మొత్తం లక్షన్నర మంది ఈకార్యక్రమానికి హాజరు అవుతారని అంచనా వేస్తుండగా, ప్రమాణస్వీకారోత్సవం అందరికీ కనిపించేలా సభా ప్రాంగణంలో ఎల్‌ఈడిలు ఏర్పాటు చేసారు.

**భారీభద్రత :** సియం చంద్రబాబు ప్రమాణస్వీకారోత్సవానికి పలువురు వివిఐపిలు హాజరు కానుండటంతో గన్నవరం సమీప ప్రాంతాలను పోలీసులు తమ ఆదీనంలోకి తీసుకున్నారు. సభాప్రాంగణంతోపాటు వివిఐపిలు ప్రయాణించే మార్గాలను ఇప్పటికే పలు దఫాలు జల్లెడ పట్టారు. ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. బాంబ్‌స్క్వాడ్ ప్రముఖులు రాకపోకలు సాగించే రహదారుల్లో తనిఖీలు చేసారు. ఈసభ కోసం మొత్తం 7వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు విజయవాడ సిపి రామకృష్ణ తెలిపారు. విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలతోపాటు, సభా ప్రాంగణానికి వెళ్ళే దారుల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఏలూరు వైపు వెళ్ళే వాహనాలను ఇతర మార్గాలకు మళ్ళిస్తున్నారు. ఈరోజు ఉదయం 5గంటల నుండి ఏలూరు-విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్ళిస్తున్నట్లు సిపి తెలిపారు. కేవలం పాస్‌లు ఉన్న వాహనాలు, అంబులెన్స్‌లను మాత్రమే ఈమార్గంలో అనుమతిస్తామని తెలిపారు. ఇప్పటికే వివిఐపిలు ప్రయాణించే మార్గాల్లో కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. సభాప్రాంగణంలోనూ పలు మార్గాల్లోనూ ప్రత్యేకంగా సిసికెమెరాలు ఏర్పాటు చేసి డేగ కళ్ళతో గమనించటంతోపాటు, పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసారు.

**తరలి వస్తున్న వివిఐపిలు :** చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారోత్సవానికి దేశంలోని పలువురు ప్రముఖులు తరలి వస్తున్నారు. హోంమంత్రి అమిత్ షా, మాజీ ఉప రాష్ట్రపతి యం. వెంకయ్యానాయుడు, బిజెపి ఇన్‌చార్జ్ సిద్దార్ధనాథ్ సింగ్, సినీనటులు రజనీకాంత్, చిరంజీవి తన కుటుంబసభ్యులతో కలిసి ఇప్పటికే విజయవాడ చేరుకున్నారు.

**విజయవాడలో ప్రత్యేకంగా ఎల్‌ఈడితెరల ఏర్పాటు :** చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్సవాన్ని విజయవాడ నగర ప్రజలు తిలకించేందుకు వీలుగా పలు ప్రాంతాల్లో ఎల్‌ఈడి తెరలు ఏర్పాటు విజయవాడ పట్టణంలోని 20 ప్రాంతాల్లో ఎల్‌ఈడిలు ఏర్పాట్లు చేసి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర డిల్లీరావు తెలిపారు. ఈకార్యక్రమాన్ని ప్రజలు తిలకించేందుకు వీలుగా గ్రామాలు, పట్టణాల్లోనూ ఎల్‌ఈడి తెరలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

**ప్రజాప్రతినిధుల పరిశీలన :** కేసరపల్లి గ్రామంలో సియం ప్రమాణస్వీకార కార్యక్రమ ఏర్పాట్లను మంగళవారం ఉదయం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి బాబూరాజేంద్రప్రసాద్ తదితరులు పరిశీలించారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి బండి సంజయ్

**హైదరాబాద్,నజూన్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ విజయవాడకు వెళ్లనున్నారు. మంగళవారం సాయంత్రం విజయవాడకు వెళ్లిన బండి సంజయ్‌కుమార్, బుధవారం ఉదయం ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం తిరిగి ఢిల్లీకి బయలు దేరి వెళ్లనున్నారు.

## చంద్రబాబుకు గవర్నర్ ఆహ్వానం

>> తదితరంశాలపై చర్చించారు.తమ కూటమిలో భాగస్వామ్య పక్షాల గురించి వివరించారు.చంద్రబాబును అభినందించిన గవర్నర్ ఆయనను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. చంద్రబాబు తమ మద్దతుదారులు,ఇతరంశాలకు సంబంధించిన వివరాలను గవర్నర్‌కు అందజేసారరు.అంతకు ముందు గవర్నర్‌ను ఎన్డీఏ కూటమి నేతలు కలిశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ కూటమి ఎమ్మెల్యేల మద్దతు లేఖను అందజేశారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గవర్నర్ కలిశారు. విజయవాడలో మంగళవారం ఎన్డీయే శాసన సభాపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జనసేన, భాజపా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కూటమి శాసనసభాపక్ష నేతగా తెలుగు అధినేత చంద్రబాబును వారంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యం లో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ కూటమి నేతలు గవర్నర్‌ను కలిసి కోరారు.వారి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడు,బిజెపి చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి, జనసేన నేత నాదెండ్ల మనోహర్ ఉన్నారు.



చంద్రబాబును ఆహ్వానిస్తూ లేఖ అందజేసిన గవర్నర్ నజీర్

| SINGAM KUIL GREEN TUESDAY DrawDate on:11/06/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:243 | DAY - KUIL SERIES Dr No:243 |
| 1st Prize Rs.100000/- 254405 | 1st Prize Rs.100000/- 441264 |
| 2nd Prize Rs.7000/- 26295 | 2nd Prize Rs.7000/- 75937 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15107 15316 22032 37845 42728 | 00095 10170 22184 35060 71606 |
| 49365 50705 66430 81916 99390 | 73533 74000 74759 74897 87058 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1152 1474 1956 2281 2518 2520 3592 | 1194 2899 3947 5426 5877 6564 7928 |
| 7531 8310 9779 | 8299 9107 9953 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0430 2743 4499 5755 5991 6418 6448 | 0192 0333 0456 0884 1549 3945 4270 |
| 7160 7299 9448 | 7878 8292 9502 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0198 1362 3067 4722 5830 7297 8871 | 0211 2042 3107 4457 6243 7429 8705 |
| 0225 1426 3212 4800 6002 7639 8943 | 0252 2055 3213 4465 6348 7450 9024 |
| 0362 1505 3249 4960 6170 7651 8973 | 0357 2153 3469 4915 6460 7549 9140 |
| 0408 1568 3291 4977 6460 7714 9150 | 0405 2165 3580 5215 6501 7637 9181 |
| 0433 1570 3419 5161 6522 7771 9222 | 0414 2183 3582 5371 6506 7822 9235 |
| 0532 1578 3488 5190 6560 7947 9288 | 0595 2284 3735 5375 6673 7863 9333 |
| 0589 1632 3690 5209 6608 8052 9298 | 0731 2364 3768 5379 6701 7917 9541 |
| 0808 1664 3897 5242 6667 8096 9328 | 0872 2550 3823 5393 6906 8041 9602 |
| 0839 1896 3918 5334 6698 8212 9368 | 0939 2554 3876 5479 6980 8048 9756 |
| 1014 2252 4273 5360 6821 8270 9369 | 0985 2607 4084 5584 6982 8070 9888 |
| 1020 2450 4309 5512 6876 8328 | 1006 2613 4295 5672 6999 8102 |
| 1177 2527 4428 5568 6964 8425 | 1440 2795 4344 6004 7085 8143 |
| 1210 2625 4462 5620 7004 8434 | 1536 2885 4399 6024 7135 8201 |
| 1327 2769 4529 5724 7130 8559 | 1573 3001 4411 6046 7146 8218 |
| 1346 2920 4535 5789 7166 8770 | 1734 3030 4436 6067 7293 8419 |

| ROSA DEAR SUPER TUESDAY DrawDate on:11/06/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:243 | DAY - DEAR SERIES Dr No:243 |
| 1st Prize Rs.100000/- 939721 | 1st Prize Rs.100000/- 359136 |
| 2nd Prize Rs.7000/- 68413 | 2nd Prize Rs.7000/- 84996 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09478 19280 39341 52638 58285 | 16199 22754 25512 31926 35143 |
| 79462 93309 93647 95023 99542 | 36117 50090 57171 88936 98796 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0261 0636 1620 2236 4361 5058 5952 | 0354 0447 4945 5614 6431 6858 7439 |
| 8263 8364 9742 | 7496 8446 9882 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0429 0514 1765 1980 4892 5761 5810 | 2534 3489 3686 4418 4611 6580 6907 |
| 6104 7719 9361 | 7037 7861 8986 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0141 1610 3752 4982 6083 8026 9419 | 0098 1254 2762 4785 6363 7972 9194 |
| 0331 1646 3987 5045 6208 8027 9453 | 0141 1290 2857 4787 6646 8004 9218 |
| 0466 1981 4071 5117 6270 8102 9457 | 0226 1311 2911 5102 6805 8116 9283 |
| 0548 1985 4118 5132 6411 8119 9592 | 0301 1489 3052 5205 6949 8195 9288 |
| 1064 2204 4200 5194 6518 8255 9612 | 0331 1633 3252 5269 6950 8400 9408 |
| 1065 2494 4357 5281 6714 8295 9629 | 0435 1634 3513 5330 7081 8562 9447 |
| 1141 2523 4372 5317 6800 8507 9649 | 0610 1742 3524 5374 7164 8635 9612 |
| 1150 2530 4542 5377 6868 8812 9695 | 0612 1820 3643 5397 7230 8699 9799 |
| 1335 2649 4560 5519 7048 8821 9784 | 0622 1867 3710 5440 7313 8783 9906 |
| 1357 2727 4681 5599 7375 8846 9855 | 0650 1977 3793 5775 7476 8801 9962 |
| 1394 3020 4744 5659 7519 8876 | 0696 2114 3985 5887 7565 8807 |
| 1419 3233 4748 5748 7612 9044 | 0718 2209 4199 5907 7640 8817 |
| 1421 3285 4783 5793 7741 9109 | 0754 2334 4468 6096 7790 8981 |
| 1436 3344 4876 5904 7799 9192 | 0882 2650 4485 6116 7853 9038 |
| 1474 3385 4974 5940 7951 9379 | 0967 2668 4759 6285 7954 9166 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY DrawDate on:11/06/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:243 | DAY - VAIRAM SERIES Dr No:102 |
| 1st Prize Rs.100000/- 116710 | 1st Prize Rs.50000/- 276779 |
| 2nd Prize Rs.7000/- 04760 | 2nd Prize Rs.7000/- 06435 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03782 08416 15469 23042 23238 | 20350 24136 31966 38559 69076 |
| 23937 47119 57627 60332 98824 | 72866 72880 85704 89779 95879 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0264 2408 4395 4969 6018 6091 7201 | 0582 0756 1051 1078 2290 2438 4021 |
| 7767 8945 9941 | 4130 5593 9766 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0468 2321 5216 5647 6526 6810 7279 | 0291 0668 0853 2348 3186 3264 6456 |
| 7597 9150 9329 | 7797 9662 9998 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0171 1371 2811 4732 6362 7461 9370 | 0251 2350 3438 5334 6772 7683 8949 |
| 0299 1517 2824 4737 6495 7567 9372 | 0320 2357 3561 5353 6846 7703 9005 |
| 0300 1636 3023 4774 6608 7675 9430 | 0453 2392 3577 5588 6948 7772 9070 |
| 0534 1734 3085 4819 6763 7712 9526 | 0569 2449 3605 5662 6962 7794 9144 |
| 0673 1959 3121 5046 6765 7807 9546 | 0651 2555 3667 5782 7010 7808 9276 |
| 0699 1977 3344 5169 7003 8024 9618 | 0751 2613 3695 5858 7013 7847 9301 |
| 0734 2039 3357 5238 7053 8063 9773 | 0811 2680 3718 5864 7114 8200 9470 |
| 0787 2061 3375 5271 7091 8150 9877 | 1017 2813 3755 6050 7142 8216 9530 |
| 0820 2308 3429 5326 7101 8413 9879 | 1180 2910 3760 6240 7228 8396 9621 |
| 0836 2317 3433 5398 7162 8514 9967 | 1301 3029 4029 6319 7273 8637 9917 |
| 0952 2397 3499 5733 7256 8578 | 1473 3046 4268 6368 7451 8734 |
| 1044 2476 3630 5737 7257 8743 | 1476 3074 4396 6482 7504 8773 |
| 1215 2556 3656 5825 7273 8759 | 1701 3298 5119 6508 7533 8861 |
| 1247 2672 4518 6259 7323 8906 | 1788 3409 5129 6542 7572 8866 |
| 1266 2673 4707 6264 7425 9273 | 2112 3434 5171 6584 7625 8935 |

| NALLANERAM MANI CHANCE TUESDAY DrawDate on:11/06/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:243 | DAY - MANI SERIES Dr No:102 |
| 1st Prize Rs.50000/- 419482 | 1st Prize Rs.50000/- 735823 |
| 2nd Prize Rs.7000/- 83346 | 2nd Prize Rs.7000/- 69192 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07296 17523 49794 53336 63606 | 05371 12238 34025 34080 57502 |
| 68559 69292 69523 73834 75264 | 68295 74555 93697 95403 97346 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0400 1036 1168 1490 1567 3179 3252 | 0628 0658 2285 3498 5968 6027 7447 |
| 7599 9094 9102 | 7516 8818 9158 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0068 0162 0379 2130 4719 7285 7368 | 0058 0297 1489 2198 3393 4225 4882 |
| 7369 9467 9493 | 8412 8562 9575 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0252 1269 2751 4376 6452 7764 8882 | 0031 1608 3772 5759 7023 8108 9438 |
| 0322 1329 2885 4497 6538 7819 8927 | 0032 1731 4265 5846 7181 8191 9441 |
| 0332 1428 2950 4647 6559 7839 9098 | 0198 1956 4362 5972 7191 8214 9456 |
| 0443 1480 3020 4936 6612 7917 9169 | 0483 1958 4463 5973 7224 8233 9495 |
| 0544 1600 3181 4965 6886 7933 9337 | 0704 1971 4585 6119 7477 8257 9504 |
| 0597 1953 3204 5042 6997 8087 9439 | 0728 2063 4914 6317 7482 8349 9516 |
| 0605 1959 3264 5062 7101 8126 9649 | 0754 2341 4960 6325 7487 8365 9523 |
| 0688 1964 3515 5356 7108 8258 9729 | 0797 2441 5100 6373 7503 8764 9714 |
| 0786 2105 3584 5603 7137 8304 9808 | 0911 2609 5180 6577 7751 8847 9721 |
| 0858 2386 3918 5767 7467 8415 9827 | 0933 2705 5193 6650 7756 8869 9976 |
| 1127 2387 4061 5773 7607 8458 | 0942 3106 5279 6719 7770 8932 |
| 1170 2513 4078 5779 7704 8547 | 1017 3163 5315 6797 7799 9044 |
| 1175 2567 4159 5809 7709 8589 | 1333 3415 5367 6814 7829 9074 |
| 1202 2574 4176 5909 7732 8710 | 1482 3750 5559 6902 7888 9080 |
| 1263 2721 4230 5937 7763 8745 | 1495 3767 5755 6970 8095 9284 |

| KUMARAN VISHNU MOON TUESDAY DrawDate on:11/06/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:243 | DAY - VISHNU SERIES Dr No:243 |
| 1st Prize Rs.50000/- 739611 | 1st Prize Rs.50000/- 364545 |
| 2nd Prize Rs.7000/- 29838 | 2nd Prize Rs.7000/- 58747 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02049 25914 31146 32040 41114 | 21737 37766 40221 40796 45450 |
| 47580 52146 52728 55343 71691 | 46329 61455 80863 85214 94080 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1133 2527 4029 4895 5647 6559 6711 | 0909 3574 4426 4558 4598 5491 6976 |
| 7187 8582 9474 | 7223 8804 8832 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0595 1996 2853 3494 4279 6080 7812 | 1306 2010 3413 3668 4102 5259 5293 |
| 7888 8392 8534 | 7322 9024 9143 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0049 1773 3211 4237 5943 7460 9008 | 0046 1180 3054 4554 6371 7402 9244 |
| 0060 1925 3220 4578 5957 7509 9171 | 0135 1231 3074 4792 6382 7407 9300 |
| 0158 1982 3228 4660 6009 7707 9326 | 0190 1465 3081 4793 6403 7538 9358 |
| 0468 2048 3268 5051 6104 7737 9331 | 0206 1474 3095 4796 6481 7678 9410 |
| 0517 2052 3324 5128 6147 8090 9415 | 0216 1532 3153 4903 6487 7748 9426 |
| 0526 2066 3372 5195 6148 8099 9543 | 0292 1566 3418 4983 6579 7827 9442 |
| 0564 2325 3393 5302 6182 8135 9673 | 0366 1717 3776 5117 6598 7966 9531 |
| 0768 2374 3511 5339 6325 8154 9691 | 0663 1771 3823 5348 6607 7990 9615 |
| 0777 2489 3547 5507 6333 8436 9699 | 0692 1990 4047 5375 6998 7991 9945 |
| 0853 2648 3704 5567 6482 8444 9832 | 0767 2031 4061 5386 7024 8103 9985 |
| 1087 2769 3871 5599 6532 8638 | 0801 2165 4081 5395 7047 8286 |
| 1203 2879 3911 5654 6672 8701 | 0811 2368 4262 5537 7074 8650 |
| 1331 2897 3943 5662 6695 8717 | 0877 2523 4270 5680 7100 8656 |
| 1347 2976 3961 5829 6824 8787 | 0999 2652 4278 5709 7318 8890 |
| 1576 3177 4151 5918 6966 8808 | 1141 2779 4365 5762 7372 8930 |

| SWARNALAXMI LION CORAL TUESDAY DrawDate on:11/06/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:243 | DAY - LION SERIES Dr No:102 |
| 1st Prize Rs.50000/- 735827 | 1st Prize Rs.50000/- 256929 |
| 2nd Prize Rs.7000/- 68127 | 2nd Prize Rs.7000/- 56233 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13310 24272 35209 46195 57151 | 12159 23370 34500 34865 45200 |
| 57362 68863 79719 81433 92274 | 56696 67812 78963 89126 91505 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1442 1960 2245 3333 3581 5670 5781 | 2236 2616 2986 3892 4300 4906 6235 |
| 6231 7196 8937 | 6386 8328 8563 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3023 3097 3356 3383 3414 3657 4782 | 0350 1599 2498 4846 5676 6326 8359 |
| 5885 6559 7130 | 8467 8861 9993 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 1834 3218 4461 5182 6955 8761 | 0036 1519 2425 3635 5468 6810 9288 |
| 0060 1966 3265 4557 5277 7161 8784 | 0092 1540 2534 3739 5719 6920 9470 |
| 0061 2067 3334 4602 5586 7417 8868 | 0267 1557 2641 3786 5775 7259 9492 |
| 0189 2085 3418 4624 5597 7459 9091 | 0269 1614 2644 3805 5869 7336 9568 |
| 0382 2206 3480 4682 5604 7566 9522 | 0412 1621 2674 4185 5927 7692 9600 |
| 0386 2372 3488 4767 5620 7568 9552 | 0714 1934 2844 4243 5961 7822 9737 |
| 0506 2390 3501 4850 5851 7761 9558 | 0816 1977 2967 4485 6094 7894 9814 |
| 1098 2473 3539 4852 6045 7848 9705 | 1018 2006 3055 4687 6125 8219 9879 |
| 1305 2487 3666 4866 6066 8180 9978 | 1150 2124 3112 4745 6236 8397 9938 |
| 1424 2527 3709 4886 6092 8208 9982 | 1160 2178 3148 4821 6388 8446 9964 |
| 1463 2610 3815 4935 6119 8272 | 1273 2186 3237 5011 6430 8501 |
| 1621 2753 3848 4997 6337 8314 | 1282 2189 3311 5052 6538 8514 |
| 1636 2781 3983 5021 6567 8353 | 1322 2200 3329 5098 6654 8669 |
| 1745 2902 4102 5043 6676 8386 | 1410 2342 3344 5201 6701 8702 |
| 1810 3186 4184 5174 6793 8442 | 1432 2407 3523 5279 6755 9244 |

## అమిత్‌షాతో బాబు భేటీ

>>విమానాశ్రయానికి చేరు కున్నారు.ఆయనకు ఇతర మంత్రులు టీడీపీ జాతీ య కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు భారీ స్వాగతం పలికారు.బిజెపి నేతలు సీఎం రమేస్,సుజనా చౌదరి, సత్యకుమార్,టీజీ వెంకటేష్ తదితరులు స్వాగతం పలికిన వారు ఉన్నారు.

### బాబును చూడాలంటూ కాన్వాయ్ వెంట మహిళ

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబును చూసేందుకు విజయవాడలో ఆయన కాన్వాయ్ వెంట మహిళ పరుగులు పెట్టింది,అది గమనించిన కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు కారు ఆమెను పలకరించిన ఆసక్తికర ఘటన విజయవాడలో చోటు చేసుకుంది. ఎన్డీయే కూటమి శాసనసభాపక్ష సమావేశం మంగళవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. సమావేశం అనంతరం ఉండవల్లికి ప్రయాణమైన చంద్రబాబును చూసేందకు ఓ మహిళ కాన్వాయ్ ఆపి దగ్గరకకు పిలిచి మాట్లాడారు. తన పేరు నందిని అని తమరిని చూసేందకుకు మదనపల్లి నుంచి వచ్చానని చెప్పింది. సెక్యూరిటీని వారించి చంద్రబాబు ఆమె వివరాలు తెలుసుకున్నారు. కష్టం ఫలించి మా కోరిక మేరకు సీఎం అయ్యారు సార్ ఒక్కసారి మీ కాళ్లు మొక్కుతానని ఆ మహిళ అనగా చంద్రబాబు సున్నితంగా వారించారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఫోటో దిగారు. తనకు జ్వరం ఉన్నా చూడటానికి వచ్చానని చెప్పగా ముందు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆమె ఎక్కడ ఉంటారో తెలుసుకొని అవసరమైన వైద్యం అందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.

## ఇంపి సెట్ ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్,అగ్రికల్చర్,ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీ సెట్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి,ఈ ఫలితాలను ఉన్నత విద్యాశాఖ ముఖ్యకా ర్యదర్శి జె.శ్యామలరావు,ఉన్నత విద్యామం డలి ఛైర్మన్ ప్రొపెసర్ కె.రామ్మోహనరావు, జేఎన్టీయూ కాకినాడ వీసీ ప్రొపెసర్ జీవీఆర్ ప్రసాదరాజు తదితరులు విడుదల చేసారు.ఈ పరీక్షకు 3.62 లక్షల మంది దరఖాస్తు చేసు కోగా 3.39లక్షల మందికిపైగా విద్యార్థులు హజరయ్యారు.

## 24 నుంచి ప్రత్యేక పార్లమెంటు!

>> ఎంపిల ప్రమాణస్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండవచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోడీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న టిడిపి, జెడియు ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వవచ్చని అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.



మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో కేంద్రహోం మంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న నారా లోకేష్

## విశిష్ట అతిథిగా చిరంజీవి

>>స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహ పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. తెదేపా, జనసేన, భాజపా కూటమి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ జనసేనకు చిరంజీవి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కూటమి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెట్టారు. పవన్ కల్యాణ్ కూడా ఎన్నికల ఫలితాల అనంతరం చిరంజీవి నివాసానికి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 12-06-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా.7.17,
మఖ రా.2.11,
వర్జ్యం మ.12.55-2.41,
దు.ఉ.11.49-12.42,
శుభ సమయం : ఉ.9.00-9.40,
సా.6.00-6.40,
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** ఋణవత్తిడుల నుండి బయటపడతారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభం :** కుటుంబ సమస్యలు ఎదురైనా సోదరుల సహాయంతో తీర్చుకుంటారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు. సంఘంలో ఆదరణ, బాకీలు వసూలవుతాయి.

**కన్య :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

**వృశ్చికం:** భూవివాదాలు తీరి ఊరట చెందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**మీనం :** అనుకోనిఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### అతిసారా అదుపులోకి వచ్చే వరకు ఉచిత వైద్య శిబిరం

రెంటచింతల, జూన్ 11 ప్రభాతవార్తః అతిసారా పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు వడ్డెర బావి సమీపంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పీహెచ్‌సీ డాక్టర్ ఎన్ కృష్ణారెడ్డి తెలిపారు. తాగునీటి వనరులైన వాటర్ ప్లాంట్, పబ్లిక్ ట్యాప్స్ నుంచి నీటిని సేకరించిన పరీక్షలు నిమిత్తం ల్యాబ్‌కు పంపించనున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు నేతృత్వంలో సైడు కాలువల్లో వేసిన నీటి పైపులను తొలగించే కార్యక్రమం మంగళవారం చేపట్టారు.

### చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి వైసీపీ బాధితులకు ఆహ్వానం

రెంటచింతల, జూన్ 11 ప్రభాతవార్తః చంద్రబాబు ప్రమాణ స్వీకరానికి రాష్ట్ర వ్యాప్తంగా 104





వైసీపీ బాధిత కుటుంబాలకు ఆహ్వానం అందింది. వీరిలో పల్నాడు జిల్లా నుంచి 90 మంది ఉన్నారు. ప్రధానంగా మాచర్ల నియోజకవర్గం నుంచి పాలువాయిగేటు పోలింగ్ బూత్‌లో పిన్నెల్లిని అడ్డుకొని గాయపడిన నంబూరి శేషగిరిరావు కుటుంబం, పోలింగ్ రోజు గొడ్డలి దాడిలో తీవ్రంగా గాయపడిన రెంటాలకు చెందిన మహిళ చేరెడ్డి మంజుల తదితరులు ఉన్నారు.

## అడంగళ్ కోసం రైతుల అగచాట్లు

రెంటచింతల, జూన్ 11 ప్రభాతవార్తః మండలంలో రైతులు బ్యాంకుల్లో పంట రుణాల రెన్యువల్‌కు అవసరమైన 1బీ, అడంగళ్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటిని జారీ చేయాల్సిన సచివాలయ సిబ్బంది సక్రమంగా సర్వర్ సక్రమంగా అందకపోవడంతో అవస్థలు పడుతున్నారు. దీంతో రైతులు బ్యాంకుల్లో రుణాలు రెన్యువల్ చేయడానికి ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు వాపోతున్నారు.

## వేసవి సెలవులు ఒకరోజు పొడిగింపు

రెంటచింతల, జూన్ 11 ప్రభాతవార్తః ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఈనెల 12వ తేదీన ప్రారంభం కావాల్సి ఉండగా సెలవులు ఒక్కరోజు పొడిగించినట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. ఈనెల 13వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నట్లు చెప్పారు. చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం నేపథ్యంలో 12వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించింది.

## చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే రావి

పొన్నూరు, జూన్ 11,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణస్వీకారం



చేయబోతున్న నారా చంద్రబాబునాయుడుని ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రావి వెంకటరమణ చంద్రబాబునాయుడికి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి గెలుపుకు కృషి చేసిన రావి వెంకటరమణను చంద్రబాబునాయుడు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## మైనేనికి ఘనసత్కారం

కొల్లూరు, జూన్ 11 (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కొల్లూరులోని ఏఈఎల్‌సి టౌన్ చర్చి యూత్ ఆధ్వర్యంలో స్థానిక టౌన్ చర్చి సెంటర్ నందు మంగళవారం వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు శాసన సభ్యునిగా ఎన్నిక అయ్యినందుకు, తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోయే సందర్భంగా కొల్లూరు మండల



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణని మర్యాద పూర్వకంగా ఆహ్వానించి వారిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎసీ ్స సెల్ నాయకులు పెదపూడి నాగరాజు, కొమ్ము తులామాన్, యడ్ల శ్రీనివాస్, బుర్రి జగన్, మున్నంగి విజయ్, మెరకనపల్లి ప్రభాకరరావు, ఆరమళ్ళ కోటయ్య, చొప్పర రమేష్, ఆరమళ్ళ పెదబాబు, చొప్పర వంశీ, నలుకుర్తి నాని, నలుకుర్తి సిద్దు, చొప్పర రవికిరణ్, గొరికపూడి రాజా, ఆళ్ళమూడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కనగాలకు సన్మానం

కొల్లూరు, జూన్ 11 (ప్రభాతవార్త) : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కూటమిగా విజయభేరి మోగించిన సందర్భంగా మంగళవారం కొల్లూరు మండల అంగన్‌వాడీ సిబ్బంది కొల్లూరులోని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్ ప్రసాద్‌ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ, కొల్లూరు మండల అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పూర్ణాహుతితో ముగిసిన హనుమత్ జయంతి వార్షిక ఉత్సవాలు

తెనాలి, జూన్ 11 (ప్రభాతవార్త) : అరుదైన ఆలయంగా విరాజిల్లుతున్న స్థానిక షరాఫ్ బజారులోని శ్రీ సువర్చలా సమేత పంచముఖ ఆంజనేయ స్వామి వార్షిక హనుమత్ జన్మదిన



వేడుకలు 16వ లక్ష శ్రీహనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు మంగళారం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. సాయంత్ర స్వామివారికి ఊంజల్ సేవను నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, ఆర్‌వి కిరణ్, సురేష్, వైఖానస పండితులు నాగమారుతీలు, ఆఘమోక్తంగా ఉత్సవాలను నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రచవన కర్త ములుకుట్ల విశ్వనాధశర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మహిళా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని శ్రీహనుమాన్ చాలీసా పారాయణ చేశారు. ఆలయ ఈవో అవుతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పూర్ణాహుతి కార్యక్రమం చాలీసా ప్రతులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన తీరును వివరించారు. కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తనా బృందం సేవా సంఘం సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా నియమితులైన అశ్విని వైష్ణవ్‌కు శుభాకాంక్షలు

ఆచార్య నాగారు ్జన విశ్వవిద్యాలయం,జూన్ 10,ప్రభాతవార్త : కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి క్యాబినెట్‌లో రైల్వే శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అశ్విని వైష్ణవ్‌కు అభినందనలు తెలియజేస్తూ సౌంత్ సెంట్రల్ రైల్వే గుంటూరు డివిజన్ కమిటీ సభ్యులు,ఏఎన్యూ ఎన్ఎంఆర్ అధ్యక్షులు పిల్లి నాగేశ్వరరావు తెలియజేశారు.భారతదేశ అభివృద్ధిలో నరేంద్ర మోడీ పాత్రం కీలకంగా ఉందని గడిచిన 10ఏళ్ళలో భారతదేశాన్ని అగ్రపదాన్ని నిలిపేందుకు అహర్నిశలు కృషిచేశారని పేర్కొన్నారు.అలాగే రైల్వే శాఖ మంత్రిగా అశ్విని వైష్ణవ్ భారతదేశ రైల్వే రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేస్తారని ఈ సందర్భంగా తనకు వెన్నుదన్నుగా ఉంటూ తన ఎదుగుదలకు సహకారం అందిస్తున్న బిజేపి జిల్లా అధ్యక్షులు వనమా నరేందర్ కి,భారతీయ జనతా మజ్దూర్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొత్తూరి వెంకటసుబ్బారావు లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పంటకాలువల ఆధునీకరణ జరిగేనా?

కర్లపాలెం,జూన్11,ప్రభాతవార్త: కర్లపాలెం మండలంలో సాగునీరు కాలువలు ఆధునీకరణ జరిగి చాలా కాలమైంది.కావ్వలుసరిగ్గా లేక పోలాలకు నీరు రాక రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.కర్లపాలెం మండలానికి ప్రధానంగా సాగునీరు అందజేయడానికి రెండు ప్రధాన



కాలువలు ఉన్నాయి,పీటి చానల్,లంక కాలువ, ఈ కాలువల ద్వారానే సాగునీరు కర్లపాలెం మండలానికి వస్తాయి,అయితే ఈ కాలువల ఆధునీకరణ జరగక తీర గ్రామాలకు సాగునీరు రాక రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా పంట కాలువల కట్టలు బలహీనంగా ఉంటం ,రిటైనింగ్ గోడలు అసలు లేకపోవడం అనదికారిక తూములు ఏర్పాటు చేసుకోవడం వలన సాగునీరు తీరగ్రామాలకు రావడం లేదు,దీనిపై అదికారులు దృష్టి సారించి వర్షాలు రాకముందే పంట కాలువల ఆధునీకరణ పనులు చేపట్టి నీరు అందించాలని రైతులుకోరుకుంటున్నారు. అంతేకాకుండా పూర్తిస్థాయి ఆధునీకరణ పనులు జరగకపోయినా కనీసం మరమత్తులైనా చేసి సముద్రతీర గ్రామాలకు సాగునీరు అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం,పొంచి ఉన్న రోగాలు



కర్లపాలెం, జూన్11, ప్రభాతవార్త: మండలంలోని పాత నందాయపాలెం గ్రామంలో పారిశుద్యం పూర్తిగా పడకేసింది.జాతీయ రహదారి వెంట ఎక్కడికక్కడే చెత్త కుప్పలుగా కనిపిస్తుంది.శుభ్రం చేయాల్సిన పంచాయితీ సిబ్బంది అసలు పట్టించుకొడంలేదు, మండల పరిదిలోని పాత నందాయపాలెం గ్రామంలో జాతీయ రహదారి పక్కన పూర్తిగా అపరిశుభ్రంగా తయారైంది,దీని వలన పరిసర గ్రామ ప్రాంతాల వారికి అంటు రోగాలు ప్రభలే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. వెంటనే పంచాయితీ వారు స్పందించి పేరుకుపోయిన చెత్తను తొలగించాలని పంచాయితీ ప్రజలు కోరుతున్నారు.

## వారధిలా అన్నదాత సుఖీభవ సేవలు

తెనాలి, జూన్ 11 (ప్రభాతవార్త) : సేవా దృక్పదంతో ముందుకు సాయం చేసేందుకు వచ్చే వారికి సాయం అందుకునే వారికి మధ్య వారధిలా అన్నదాత సుఖీభవ స్వచ్ఛంద సేవా సంస్థ తమ సేవలను కొనసాగిస్తుందని సంస్థ ముఖ్యులు కుర్రా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బోసురోడ్డులోని పొట్టి




శ్రీరాములు బొమ్మ సెంటర్‌లో వేసవి దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం సేవలు గత 50రోజులుగా కొనసాగుతున్నాయి. ఈ నేపధ్యంలో మంగళవారం దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమానుద్దేశించి సంస్థ నిర్వాహకుల్లో ఒకరైన కుర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 50రోజులుగా చలివేంద్రం ద్వారా లక్షా యాబది వేల రూపాయల మేరా వేసవి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ, మినరల్ వాటర్ పంపిణీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా సహాయం చేయాలన్న ఆసక్తి ఉండి సహాయం పొందే వారిని గుర్తించే క్రమంలో అన్నదాత సుఖీభవ సంస్థ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మెరిట్ విద్యార్థుల ఉన్నత విద్యకు స్కాలర్‌షిఫ్‌లు, వృద్ధాశ్రమాల్లో మౌలిక సదుపాయాలు వంటి సేవలకు పలువురు దాతలు తమ వంతు ఆర్థిక చేయూతనందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుల్లిమిల్లి పోతురాజు కొత్తగొర్ల శ్రీనివాసరావు, ఓలేటి వెంకట ప్రతాప్, డి.సందీప్, జి.వి.నారాయణ, బాణావత్తు బాలునాయక్, శ్రీరామమూర్తి, శిఖనం వరప్రసాద్, డి.శ్రీనివాస్‌ప్రసాద్, అబ్దుల్ రజాక్, చంద్రశేఖర్‌రెడ్డి, కొత్తగొర్ల పూర్ణచంద్రరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిపై కత్తితో దాడి

తెనాలి,జూన్ 11 (ప్రభాతవార్త) : హోటల్‌కు వెళ్ళి టిఫిన్ చేసి బయటకు వచ్చిన వ్యక్తిపై అప్పటి వరకు కాపు కాచి కత్తితో దాడి చేసిన ఉదంతం మంగళవారం స్థానిక బోసురోడ్డులో వెలుగు చూసింది.



ఒన్‌టౌన్ సిఐ దశరధరామారావు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని 16వ వార్డు మాజీ కౌన్సిలర్ భర్త కాళిదాసు వెంకట సత్యనారాయణ మార్నింగ్ వాకింగ్ వచ్చి హోటల్‌లో టిఫిన్ చేసి ఇంటికి వెళ్ళేందుకు తన ద్విచక్ర వాహనం వద్దకు వెళ్ళిన క్రమంలో అప్పటికే అతని కొరకు కాపు కాసిన అదే వార్డుకు చెందిన చౌకడిపో డీలర్ షేక్ అబ్దుల్లా సత్యనారాయణపై కత్తితో దాడి చేశాడు. ఈ క్రమంలో బాధితుడు సత్యనారాయణ తనపై దాడి చేసిన అబ్దుల్లాను నిలువరించే ప్రయత్నంలో కొంత పెనుగులాట జరిగింది. పలు సార్లు అబ్దుల్లా సత్యనారాయణపై తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేసి గాయపరచి పరారయ్యాడు. స్థానికులు సత్యనారాయణను జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్ళి ప్రాథమిక చికిత్స చేయించారు. ఈ క్రమంలో ఒన్‌టౌన్ సిఐ దశరధరామారావు దాడికి గల కారణాలపై తమకు లభించిన సమాచారాన్ని మీడియాకు తెలిపారు. గతంలో ఇరువురు తెలుగుదేశం పార్టీలో స్నేహితులేనని, 2019లో సత్యనారాయణ వైఎస్‌ఆర్‌సిపిలోకి రావడం జరిగిందని, ఈ క్రమంలో అబ్దుల్లా రేషన్ షాపు విషయంలో పలుసార్లు సత్యనారాయణ ఇబ్బందులకు గురి చేయడంతో వ్యక్తిగతంగా కక్ష పెంచుకున్న అబ్దుల్లా కాపు కాసి దాడి చేసినట్లు తెలిపారు. ఇది పాతకక్షల నేపథ్యంలో జరిగిన దాడి మాత్రమేనని రాజకీయ కోణం ఏ మాత్రం లేదని సిఐ దశరధ రామారావు మీడియాకు వివరించారు. ఇదిలా ఉండగా బాధితుడు సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ తనకు, అబ్దుల్లాకు ఎలాంటి గొడవలు లేవని అబ్దుల్లాకు రేషన్ షీప్ ఇప్పించింది కూడా తనేనని అయితే డీలరు షిప్ పంపిణీ విషయంలో అవకతవకలు ఉన్నందున అధికారులకు ఫిర్యాదు చేసిన మాట కూడా వాస్తవమేనన్నారు. అయితే రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమేనని, నాయకులు అందరూ బాగానే ఉంటారని, సగటు కార్యకర్తలు కక్షలు పెంచుకోవడం ద్వారా వారి కుటుంబాలకు ఇబ్బందులు వస్తాయన్న విషయాన్ని గమనించాలన్నారు. తనపై అబ్దుల్లా ఎందుకు దాడి చేశాడన్న విషయం అర్థం కావడం లేదన్నారు. కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళి బాదితుడు సత్యనారాయణను పరామర్శించారు. దాడికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గెలుపు ఓటములు, రాజకీయాల్లో సహజమేనన్నారు. దాడులు, ప్రతిదాడులు విధానం సరైంది కాదని ఈ దాడి విషయం ఎమ్మెల్యేకు తెలిసి జరిగిందని అనుకోవడం లేదని ఇటువంటి పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షంపై గెలిచిన వారు దాడులు చేసే సంస్కృతి పెరిగిపోయిందని, తెనాలిలో గతంలో తాను గెలిచిన సమయంలో ఎవరిపైనా వ్యక్తిగతంగా దాడులు చేయలేదన్నారు.ఈ అంశాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సహనాన్ని పరీక్షించవద్దన్నారు.

## 13నుండి నవగ్రహ సహిత నక్షత్ర శాంతి హోమములు

తెనాలి, జూన్11 (ప్రభాతవార్త) : క్రోధినామ సంవత్సరంలో నవగ్రహ సంచారం ద్వారా గ్రహకూటములు ఏర్పడుతున్నాయని, వీటి వల్ల ఆయా నక్షత్రముల వారికి దోషం



లేకుండా పరిహార్థారం నవగ్రహసహిత నక్షత్ర శాంతి హోమును సామూహికంగా భక్తులే స్వయంగా నిర్వహించుకునే విధంగా ఈనెల 13నుండి ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ విద్యాపీఠం నిర్వాహకులు శ్రీబాలస్వామిజీ పేర్కొన్నారు. స్థానిక గంగానమ్మపేటలో శ్రీ విద్యాపీఠం ప్రాంగణంలో సామూహిక నక్షత్ర శాంతి హోమముల కోసం ఏర్పాటు చేసిన యజ్ఞవేదికను మంగళవారం స్వామిజీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27నక్షత్రాలకు నవగ్రహ సహిత శాంతి హోమ పూజలు 27రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ విద్యాపీఠం సాలిగ్రామ మఠం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాని ్న నిర్వహించనున్నట్లు స్వామిజీ తెలిపారు. ప్రతి ఒక్కరికి జన్మనక్షత్రాన్ని బట్టే ఏర్పడే దోషానికి హోమ పూజలు జరిపించుకునేందుకు అవకాశం కుదరని పరిస్థితిని అధిగమించేందుకు తమ సంస్థ ద్వారా సామూహిక శాంతి హోమ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ప్రతి నిర్మాణానికి అనుమతులు తప్పని సరి



బాపట్ల,జూన్11,ప్రభాతవార్త: బాపట్ల బావుడా పరిదిలో చేపట్టే ప్రతి నిర్మాణానికి అనుమతులు తప్పని సరిగా తీసుకునే విధంగా పంచాయితీ కార్యదర్శులు గ్రామీణ ప్రాంతాల్లో వారికి అవగాహన కల్పించాలని బావుడా వైస్ చైర్మన్ బాబూరావు తెలిపారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశపు మందిరంలో మంగళవారం బాపట్ల,రేపల్లె,వేమూరు,నియోజకవర్గాలతో పాటు ,కాకుమాను,పెదనందిపాడుమండలాల పంచాయితీ కార్యదర్శులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణదారులు ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకున్న తరువాతనే నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బావుడా పరిదిలో ఉన్న రెండు పురపాలక సంఘాలతో పాటు పంచాయితీలకు కూడా ప్రతి నిర్మాణంకు అనుమతులు తప్పని సరి అన్నారు. ప్రతి నిర్మాణానికి,బహుళ అంతస్తులతో సహా అనుమతులు తీసుకున్న అనంతరం మాత్రమే నిర్మానాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామ పంచాయితీ పరిదిలో భవన నిర్మాణాలకు అనుమతులను మాన్యువల్ గా కాకుండా అన్‌లైన్ విదానాన్నిబావుడా అమలుచేస్తుందన్నారు. అన్‌లైన్ విధానంలో లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సనల్ ద్వారా దరఖాస్తు చేయించి పంచాయితీలకు సంబందించిన ఫీజులు,బావుడా అభివృద్ధి ఫీజులు చెల్లించిన తరువాత పంచాయితీ కార్యదర్శులు అనుమతులు మంజూరు చేయాలన్నారు. 300 చదరపు మీటర్ల లోపు నిర్మించే నివాస భవన నిర్మాణాలకు అనుమతి మంజూరు చేసే అధికారం పంచాయితీ కార్యదర్శులకు ,అపైస్థల విస్తీర్ణంలో నివాసేతర నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే అధికారం బావుడా కు ఉందన్నారు. నూతన ఆన్‌లైన్ విదానం పై పంచాయితీలలో ప్రజలకు అవగాహన కల్పించి పంచాయితీ పరిదిలొ ప్రణాళికా బద్దంగా భవణాలు ,లేఔట్‌లు నిర్మించి పంచాయితీల అభివృద్ధికి పాటుపడాలన్నారు. పంచాయితీ కారదర్శులు,బావుడా సిబ్బంది సమన్వయంతో పనిచేసుకుంటా ముందుకు వెళ్ళాలన్నారు. అనుమతుల మంజూరు లో అలస్య కాకుండా త్వరిత గతిన భవననిర్మాణాలకు అనుమతులుమంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పివో శంకరరావు,డిఎల్‌విఓ స్వరూపారాణి,ఏపిఓ వెంకటేశ్వర్లు, ఈవోపిఆర్‌డిఏలిషా బాబు, పంచాయితీకార్యదర్శులు,లైసెన్స్‌డ్ టెక్నికల్ సిబ్బంది,బావుడా సిబ్బంది,పాల్గొన్నారు.

## జీవితానికి మిళితమైనవే పరిషత్ నాటికలు

### -ధూళిపాళ్ళ నరేంద్రకుమార్: ఉత్తమ కళాకారులకు బహుమతులు అందజేత

### -మెండుగా అందిన దాతల సహకారం

పొన్నూరు, జూన్ 11,ప్రభాతవార్త: మానవ జీవితాలకు ఎంతో దగ్గరగా ఉండి తప్పొప్పులను సూక్ష్మ దృష్టితో పరిష్కరించగలిగినవి నాటికలను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలోని డాక్టర్ నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళావేదికపై సోమవారం రాత్రి జరిగిన పొన్నూరు కళాపరిషత్ నాటకోత్సవ ముగింపు సభలో ఆయన మాట్లాడారు. సమాజంలో ఎదురయ్యే మూఢనమ్మకాలు, అతి విశ్వాసాలు, కుటుంబ నేపథ్యపు సమస్యలను పరిష్కరించ గల రచనలే ఈ











కాటికలు. మహా మేథస్సుతో కవులు సమాజోద్ధరణకు కృషి చేసి ఉద్ధరించకపోతే సరియైన ఆలోచనలు కలగవన్నారు. మూడు రోజులపాటు జరిగిన నాటిక ప్రదర్శనలను న్యాయనిపుణులు పరిశీలించిన పిమ్మట ఆయా విభాగాలలో ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. "నిశ్శబ్దమానీ ఖరీదెంత" నాటిక మొదటి బహుమతిని కైవసం చేసుకొంది. ఈ నాటికలో చట్టాలను సక్రమంగా వినియోగించుకోకుండా దుర్వినియోగపరిచే వ్యవస్థను మేల్కొల్పడమే కవి ముఖ్య ఉద్దేశము. ముఖ్యంగా వివాహ వ్యవస్థలో భార్యాభర్తలు ఎవరు తప్పు చేసినా ఆ ఫలితం కన్నబిడ్డల మీద పడుతుంది. భార్యాభర్తలు విడిపోతే ఆ బిడ్డలకు అమ్మ, నాన్నల ఆదరణ కరవవుతుంది. చట్టం ఏమీ చేయలేదు. సమాజ మేథస్సు చూస్తూ ఊరుకొంటుంది. ఈ అన్యాయ, అక్రమాలకు సమాజమే హితవు కావాలి. కానీ అలా కావడం లేదు. ఈ నిశ్శబ్ద సంఘటనలను ఎత్తి చూపడంతో ఎంతో ఆలోచనను రేకెత్తించింది. అందుకే ఈ నాటిక ప్రథమస్థానంలో నిలిచింది. ద్వితీయ బహుమతి "ఇంద్రప్రస్థం" నాటికకు అందజేశారు. "రైతే రాజు" తృతీయ బహుమతిని సాధించింది. "ఇంద్రప్రస్థం" నాటికలో సౌందర్య పాత్రధారిణి జి.నాగ కుసుమ సాయి, "నిశ్శబ్దమా నీ ఖరీదెంత" నాటికలో వామనరావు పాత్రధారి జి.కన్నబాబు, "రైతేరాజు" నాటికలో నిజం, సత్యం పాత్రధారి తిరుమలరావు, "ఏడనున్నాడో ఎక్కడున్నాడో" నాటికలో శ్రావణి పాత్రధారిణి మాధవి, "నాలోన నీవె" నాటికలో జానకి పాత్రధారిణి కరణం సరిత వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ స్థానాల్లో ప్రత్యేక ప్రశంసా బహుమతులను అందుకొన్నారు. ఉత్తమ రచనా అవార్డును "నిశ్శబ్దమా నీ ఖరీదెంత" నాటిక రచయిత పి.టి.మాధవ్‌కు అందజేశారు. "ఇంద్రప్రస్థం" నాటిక దర్శకుడు ఎన్.రవీంద్రారెడ్డికి ఉత్తమ దర్శకుడు అవార్డు సొంతం చేసుకొన్నాడు. "కౌసల్యా సుప్రజా రామా" నాటికలో సీతారామ్ పాత్రధారి గోపరాజు వియజ్‌కు, "నిశ్శబ్దమా నీ ఖరీదెంత" నాటికలో కుమార్ పాత్రధారి పి.వరప్రసాద్‌కు ప్రథమ, ద్వితీయ స్థానాల ఉత్తమ నటుడు అవార్డును బహూకరించారు. "కౌసల్యా సుప్రజారామా" నాటికలో కౌసల్య పాత్రధారిణి సురభి ప్రభావతికి ఉత్తమ నటి అవార్డు అందజేశారు.ఉత్తమ హాస్యనటుడు అవార్డును "ఏడనున్నాడో ఎక్కడున్నాడో" నాటికలోని కొండవీటి దొంగ, భూతవైద్యుడు, శ్రీనివాస్ పాత్రధారి షేక్ షఫీలకు అతిథులు అందజేశారు. ఉత్తమ క్యారెక్టర్ నటుడు అవార్డును "ఇంద్రప్రస్థం" నాటికలోని సుభద్రయ్య పాత్రధారి వి.సిహెచ్‌కె.ప్రసాద్‌కు అందజేశారు. ఉత్తమ ప్రతినాయకురాలు అవార్డును "నిశ్శబ్దమా నీ ఖరీదెంత" నాటికలోని పల్లవి పాత్రధారిణి డి.హేమను ఎంపిక చేశారు. "బంధం" నాటికకు రంగాలంకరణ గావించిన పిఠాపురం బాబూరావుకు ఉత్తమ రంగాలంకరణ అవార్డు ఇచ్చారు. ఉత్తమ ఆహార్యం అవార్డును "ఏడనున్నాడో ఎక్కడున్నాడో" నాటికకు ఆహార్యాన్ని అందించిన నాగేశ్వరరావుకు ఇచ్చారు. ఉత్తమ సంగీతం అవార్డును "రైతేరాజు" నాటికకు సంగీతాన్ని సమకూర్చిన తేజను ఎంపిక చేశారు. ఈ పోటీలకు డాక్టర్ కె.జి.వేణు, ఎవి శివయ్యలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

పొన్నూరు కళాపరిషత్ నేతృత్వంలో పరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులునాయుడు ఆధ్వర్యంలో విజయోత్సవ నాటికలు ముగిశాయి. మూడు రోజులపాటు ఎంతో వ్యయప్రయాలకు దాతల సహకారం పూర్తిగా అందిందని పరిషత్ కమిటి హర్షం వెలిబుచ్చింది. నగదు బహుమతులు, జ్ఞాపికలు, దుశ్శాలువాలు తదితర కళా ప్రోత్సాహకాలను దాతలు స్వచ్ఛందంగా అందజేసి కళాభిమానాన్ని చూరగొన్నారని కమిటి ఉద్ఘాటించింది. కమిటి సభ్యులు ఆకుల సాంబశివరావు,నన్నపనేని రఘునాథ్, ఎస్.శివకుమార్, డిఎస్‌ఆర్ కోటేశ్వరరావు, ఎం.విజయకుమార్‌రెడ్డి, గుమ్మడి సోమయాజులు, కొల్లిపర సత్యనారాయణ, షేక్ సుబాని, సిహెచ్‌వి రామకృష్ణారావు, గారా కృష్ణకుమారి తదితరులు ఏర్పాట్లు చేశారు.

## భక్తిశ్రద్ధలతో రామాలయ వార్షికోత్సవం

పొన్నూరు, జూన్ 11,ప్రభాతవార్త: మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ



సీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండరామాలయంలో వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. దేవాలయం ప్రధాన అర్చకులు చిలకపాటి వీర రాఘవాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్వామివారికి ఉదయాన్నే పంచామృతాలతో విశేషాభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ సిద్ధి వినాయకస్వామివారికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లెపూలతో పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఆలయ కమిటి సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# 'వరదరాజు గోవిందం' ప్రీరిలీజ్



సింహరాశి, శివరామరాజు, ఎవడైతే నాకేంటి లాంటి సూపర్ హిట్ సినిమాలకు దర్శకత్వం వహించిన వి సముద్ర తాజాగా రవి జంగు హీరోగా ప్రీతి కొంగన హీరోయిన్‌గా శివమహాతేజ ఫిలిమ్స్, వి.సముద్ర మూవీస్ బ్యానర్లపై విజయలక్ష్మి సమర్పణలో వి.సాయి అరుణ్ కుమార్ నిర్మాతగా 'వరదరాజు గోవిందం' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రం ఆగస్టులో రిలీజ్‌కు సిద్ధం అవుతోంది. కాగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ కార్యక్రమం చిత్ర ప్రముఖులు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరో సుమన్, నటుడు శుభలేఖసుధాకర్, హీరో రవిజంగు, హీరోయిన్ ప్రీతి కొంగన, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, ముప్పలనేని శివ, చంద్రమహేష్, రవికుమార్ చౌదరి, శివనాగు, నగేష్ నారదాసి, గోసంగి సుబ్బారావు, అమ్మరాజశేషర్ నిర్మాతల మండలి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత కెకె రాధ మోహన్ మాట్లాడుతూ, 'మా బ్యానర్లో ఫస్ట్ మూవీ సముద్రతో అధినేత ఫిల్మ్‌తీశాను. అక్కడ నుంచి ఇప్పటి వరకు 14 సినిమాలు నిర్మించాను. సముద్రకి సినిమా అంటే ఫ్యాషన్, కసి. సముద్రతో మా సంస్థలో ఇంకో సినిమా చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ, సినిమా హిట్ అవ్వాలని బలంగా కోరుకుంటే అది కచ్చితంగా జరుగుతుంది. ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ సముద్ర మీద ప్రేమతో వచ్చారు. అందరూ సినిమా హిట్ అవ్వాలని దీవించారు. అది గ్యారెంటీగా హిట్ అవుతుంది. ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో నటించాను. అలు పెరుగని శ్రామికుడిలా సముద్ర ఎప్పుడూ సెట్లో నవ్వుతూ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు అన్నారు. శుభలేఖ సుధాకర్ మాట్లాడుతూ, 'భగవత్ గీత అంటే భారతదేశం.. భారతదేశం అంటే భగవత్ గీత అదే ఈ సినిమా ముఖ్య ఉద్దేశం. ఈ చిత్రంలో ఒక ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. సముద్ర అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అన్నారు. దర్శక నిర్మాత వి.సముద్ర మాట్లాడుతూ కృష్ణుడు బ్యాక్ డ్రాప్‌లో ఈ చిత్రాన్ని రూపొందించాం. ఎన్టీఆర్, రవితేజ లాగా హీరో రవిజంగు ఫుల్ ఎనర్జిటిక్‌గా చేశాడు. హీరోయిన్ ప్రీతిచక్కగా కోపరేట్ చేస్తూ అద్భుతంగా చేసింది అన్నారు. కేయల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, ఇప్పుడొచ్చే సినిమాలు అన్నీ కాస్ట్ ఫెయిల్యూర్స్ అవుతున్నాయి. అదికాకుండా చూసుకుంటే బాగుంటుంది. సముద్రకి 24 క్రాఫ్ట్స్ మీద మంచి పట్టుంది. వేస్టేజీ లేకుండా సినిమా తీసే దర్శకుడు సముద్ర అన్నారు. హీరో రవి జంగు మాట్లాడుతూ, హిందీ, హర్యానా, అస్సోంలలో మూవీస్ చేశాను. తెలుగులో సినిమా చేయాలని నా డ్రీమ్. సముద్రగారు నన్ను నమ్మి ఈ సినిమాలో అవకాశం ఇచ్చారు అన్నారు. హీరోయిన్ ప్రీతి కొంగన మాట్లాడుతూ, ఈ చిత్రం లో మంచి క్యారెక్టర్ చేశాను. ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన సముద్ర గారికి థాంక్ అన్నారు.

# తెలుగు ఆడియన్స్‌కు చేరువగా 'మహారాజ్ఞ'

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్‌స్టోన్ మూవీ 'మహారాజ్ఞ రిలీజ్‌కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ఫ్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్‌పై సుధన్‌సుందరం, జగదీష్ పళనిసామి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్‌ఫుల్ రోల్‌లో నటించారు. విజయ్‌సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్ట్‌ని హ్యూజ్ బడ్జెట్‌తో లావిష్‌గా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలో మ్యాసీవ్‌గా రిలీజ్ చేయనుంది. ఈ సినిమా జూన్ 14న థియేట్రికల్ రిలీజ్ కానున్న నేపథ్యంలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రామోజీరావుకి అంజలి ఘటిస్తున్నాను. ఆయన మృతి ఎంతో బాధ కలిగించింది. హైదరాబాద్‌తో కంటే రామోజీ ఫిల్మ్‌సిటీతోనే నాకు మెమోరీస్ ఉన్నాయి. 2005లో ధనుష్ సినిమా కోసం తొలిసారి ఫిల్మ్‌సిటీకి వెళ్లాను. సినిమాకు సంబంధించి ఏం కావాలో అవన్నీ ఫిల్మ్‌సిటీలో కనిపించడం చూసి స్టన్ అయిపోయాను. ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది దర్శకులు మంచి సినిమాలు తీస్తున్నారంటే అందులోని సదుపాయాలే కారణం. రామోజీరావు విజన్‌కు ఫిల్మ్‌సిటీనే నిదర్శనం. సినిమా పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు. పిజ్జా ప్రమోషన్స్‌కి ఇక్కడికి వచ్చాను. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ హైదరాబాద్ ప్రమోషన్స్‌కి రావడం ఆనందంగా వుంది. మహారాజ 50వ సినిమా. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెన్స్‌తో వున్నాం. ఈ సినిమాని చాలా మందికి చూపించాం. చూసిన అందరికీ నచ్చింది. తెలుగు ప్రేక్షకులందరూ సినిమాని ఇష్టపడతారనే నమ్మకం వుంది. జూన్ 14న సినిమా విడుదలౌతుంది. తప్పకుండా అందరూ థియటర్స్‌కి వచ్చి సినిమాని చూడాల్లి అని కోరారు. హీరోయిన్ మమతామోహన్‌దాస్ మాట్లాడుతూ.. తమిళ్‌లో కొంత బ్రేక్‌తర్వాత చేస్తున్న సినిమా ఇది. ఈ సినిమా భాగంకావడం గర్వంగా వుంది. చాలా మంచి స్క్రిప్ట్ ఇది. యూనిక్ స్క్రీన్‌ప్లే. ఇలాంటి సినిమా ఈ మధ్యకాలంలో చూడలేదు. ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సేతుకి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆయనతో వర్క్ చేయడం ఆనందంగా వుంది. డైరెక్టర్ నితిలన్ సామినాథన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మాది చిత్తూరు పక్కన చిన్న విలేజ్. చిన్నప్పటి నుంచి చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున ఇలా అందరి సినిమాలు చూస్తూ పెరిగాను. విజయ్‌సేతుపతి యాభైసినిమాతో మీ అందరినీ కలుసుకోవడం ఆనందంగా వుంది. ప్రేక్షకులు సినిమా అటలే చాలా ఇష్టం, ఫ్యాషన్. ఎన్వీ ప్రసాద్‌గారితో పాటు అందరికీ థాంక్స్ చెప్పారు. అభిరామి మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత తెలుగు సినిమాతో ఇక్కడి రావడం ఆనందంగా వుంది. మంచి కథ, మాస్ ఎలిమెంట్స్, ప్రేక్షకుడికి కావల్సిన అన్ని అంశాలు ఇందులో వున్నాయి. అన్నింటికి మించి విజయ్‌సేతుపతి వున్నారు. డైరెక్టర్ అద్భుతంగా తీశారు అన్నారు.

**ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో హీరో విజయ్‌సేతుపతి**




# 14న 'రాజధాని రౌడీ'



సంతోష్ ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై నిర్మాత సంతోష్‌కుమార్ నిర్మాణంలో, సంచలన విజయం సాధించిన కెజియఫ్ ఫేమ్ హీరోగా, షీనా హీరోయిన్‌గా, కె.వి రాజు దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'రాజధాని రౌడీ' ఈ చిత్రం జూన్ 14న విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా నిర్మాత సంతోష్‌కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు, మద్యపానం బారినపడి, నలుగురు యువకులు తమ జీవితాల్ని ఎలా నాశనం చేసుకున్నారు అనే కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'రాజధాని రౌడీ' వినోదానికి, సందేశాన్ని జోడించి రూపొందిన చిత్రమిది. చెడు పరిణామలను ఎత్తి చూపుతూ, ఆలోచనల రేకెత్తించే ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్ పోలీస్ ఆఫీసర్‌గా అద్భుతమైన నటన ప్రదర్శించారు. ముమైత్‌ఖాన్ తన అందాలతో కనువిందు చేస్తారు. అర్జున్‌జన్య అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఇలాంటి మంచి చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నందుకు గర్వంగా వుంది. అత్యధిక థియేటర్లలో ఈ నెల 14న విడుదల చేస్తున్నాం. తెలుగు ప్రేక్షకులందరు ఈ చిత్రాన్ని విజయవంతంచేయాలని కోరుకుంటున్నా అన్నారు.



# ఎమ్4ఎమ్ టీజర్ రిలీజ్

సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్ సినిమాలకు ఇప్పుడు థియేటర్, ఓటీటీలో మంచి ఆదరణ లభిస్తోంది. దర్శక నిర్మాత మోహన్ వడ్లపట్ల ఎమ్4ఎమ్ (మోటివ్ ఫర్ మర్డర్) అనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ మూవీ టీజర్‌ను ప్రమఖ నిర్మాత దిల్‌రాజు ఎమ్4ఎమ్ టీజర్‌ను అమెరికాలో లాంచ్ చేశారు. టీజర్‌తో చిత్రంపై అందరిలోనూ అంచనాలను అమాంతం పెంచేశారు. సంబీత్ ఆచార్య, జోశర్మ జంటగా నటించిన ఎమ్4ఎమ్ (మోటివ్ ఫర్ మర్డర్) టీజర్‌ను గమనిస్తుంటే హై స్టాండర్డ్ విజువల్స్‌తో, క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో అందరినీ ఆకట్టుకునేలా కనిపిస్తోంది. కాలిఫోర్నియా ఫ్రీమాంట్‌లో ఉన్న సినీలాంచ్ సినిమాస్ వెండి తెరపై ప్రముఖ నిర్మాత డిస్ట్రిబ్యూటర్ దిల్‌రాజు విడుదల చేసి అభినందించారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని, ప్రేక్షకులకు రీచ్ అవుతుందని చిత్ర యూనిట్‌ని అభినందించారు. ఇక ఈ టీజర్‌లో సంబీత్ యాక్షన్, జోశర్మ గ్లామర్ ప్లస్ యాక్టింగ్ హైలెట్ అవుతోంది. వీరిద్దరి పర్ఫామెన్స్, సినిమాలోని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటాయని, జో శర్మ యాక్షన్ మరింత అట్రాక్షన్‌గా నిలవనున్నట్లు టీజర్ చెబుతోంది. ఎమ్4ఎమ్ చిత్రాన్ని మోహన్ మీడియా క్రియేషన్స్ పతాకంపై అమెరికన్ కంపెనీ మెక్‌విన్ గ్రూప్‌తో కలిసి నిర్మించింది. త్వరలోనే ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో విడుదలకు సిద్ధం కానుంది.

# 'కల్కి 2898 ఎడ్డి ట్రైలర్

మోస్ట్ ఎవైటెడ్ ఆఫ్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898ఎడ్డి, మ్యాసీవ్ అంచనాలతో ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న ట్రైలర్ రిలీజ్ అయ్యింది.'కల్కి 2898 ఎడ్డి సినిమాటిక్ యూనివర్స్‌ని ఎక్స్‌ట్రార్డినరీ పరిచయం చేస్తూ రెండు నిమిషాల యాభై ఒక్కసెకన్ల నిడివి గల ట్రైలర్ ప్రేక్షకులను ఇండియన్ మైథాలజీ వరల్డ్‌లోకి తీసుకెళ్లింది. ఎక్సయిట్మెంట్‌ని మరింతగా పెంచుతూఫ్యూజర్ వెహికల్, బెస్ట్ ఫ్రెండ్ 'బుజ్జితో ప్రభాస్ తన పవర్- ఫ్యాక్డ్ యాక్షన్, కెమిస్ట్రితో అదరగొట్టారు. ట్రైయిలర్ హోరిజోన్‌లో 'నయా యుగ్ (కొత్త యుగం) రాబోయే బాటిల్ గురించి రిఫరెన్స్‌లతో నిండి ఉంది. పవర్ - ప్యాక్ట్ డైలాగ్‌లు, అద్భుతమైన బీజేఎం, టాప్ క్లాస్ విఎఫ్‌ఎక్స్‌తో, 'కల్కి 2898 ఎడ్డి ట్రైలర్ ప్రేక్షకులు ఆడ్రినలిన్ - ఫ్లూయిడ్‌తో కూడిన సినిమాటిక్ జర్నీని హామీ ఇస్తుంది. ప్రతి అంశంలోనూ అద్భుతం అనిపిస్తూ, బెస్ట్ ఇంటర్ నేషనల్ సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తూ, ట్రైలర్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ 'ఈ రోజు నా మనసు చాలా ఎమోషన్స్‌తో నిండి ఉంది. ఒక ఫిల్మ్ మేకర్స్‌గా ఇండియాన్ మెథాలజీ, సైన్స్‌ఫిక్షన్ పట్ల నాకు చాలా ఫ్యాషన్. 'కల్కి 2898 ఎడ్డిలో ఈ రెండు ఎలిమెంట్స్‌ని మెర్జ్ చేయడం మా ఆర్టిస్టులు టీం అద్భుతమైన ప్రతిభ అంకితభావం వల్ల సాధ్యమైంది. ఈ కలని సాకారం చేసుకోవడానికి మాకు సమయం పట్టింది. మా నిర్మాతలు, స్టార్‌కాస్ట్ నుంచి అద్భుతమైన క్రియేటివ్ మైండ్స్,'కల్కి 2898 ఎడ్డి మొత్తం సిబ్బంది, ప్రతి వ్యక్తి ఈ చిత్రానికి ప్రాణం పెట్టి పని చేశారు. ఈ ట్రైలర్ తెలుగు ప్రేక్షకులను, యావత్ దేశాన్ని గర్వించేలా చేస్తోందని, సినిమాకోసం వారిని ఎక్సయిట్ చేసేలా ఉంటుందని మేము ఆశిస్తున్నామ్ము అన్నారు. జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.





నిధి అగర్వాల్ నయా లుక్

# రవితేజ 75వ చిత్రం పూజా కార్యక్రమం

మాస్ మహారాజా రవితేజ ఎందరో ఔత్సాహిక దర్శకులకు, నటీనటులకు స్ఫూర్తి. తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్, మాస్ యాటిట్యూడ్, విలక్షణమైన డైలాగ్ డెలివరీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. స్వయం కృషితో స్టార్‌గా ఎదిగిన రవితేజ, యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ డెలివరీతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. స్వయంకృషితో స్టార్‌గా ఎదిగిన రవితేజ, యువప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. అలా యువ దర్శకులతో పనిచేసి పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను, గుర్తుండిపోయే పాత్రలను అందించారు. తెలుగు చిత్రసీమలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాతో కలిసి రవితేజ 75వ చిత్రాన్ని ప్రొడక్షన్ నంబర్ 28గా నిర్మిస్తోంది. యువ రచయిత భాను భోగవరపు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మాస్ మహారాజా రవితేజ పేరు వినగానే గుర్తొచ్చేది మాస్, కామెడీ. తనదైన మాస్ యాటిట్యూడ్, కామెడీ టైమింగ్‌తోనే ఆయన ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు రవితేజ తన 75వ చిత్రంలో హాస్యంతో కూడిన మాస్‌పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం వెల్లడించింది. వినోదంతో కూడిన పూర్తిస్థాయి మాస్ పాత్రలో రవి తేజను చూడాలని అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంతో అభిమానుల కోరిక నెరవేరుతుందని చిత్రం బృందం హామీ ఇచ్చింది. బ్లాక్‌బస్టర్ చిత్రం'వాల్తేరు వీరయ్య'కి మాటల రచయితగా, మరో బ్లాక్‌బస్టర్ 'సామజవరగమన'కు కథ, స్క్రీన్‌ప్లే రచయితగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. భాను బోగవరపు. నందమూరి భాలకృష్ణ కథనాయకుడిగా తెరకెక్కుతోన్న 'ఎన్‌బికె 109'కి సంభాషణలు అందిస్తున్నారు. ఇలా రచయితగా అనతికాలంలోనే తనదైన ముద్ర వేసిన భాను బోగవరపు, ఇప్పుడు రవితేజ కెరీర్‌లో ఓ మైలురాయి లాంటి ఈ చరిత్రలో దర్శకుడిగా మారుతున్నారు. ఈ చిత్రంతో అదిరిపోయే మాస్ ఎంటర్‌టైనర్ అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో యువసంచలనం శ్రీలీల కథనాయికగా నటిస్తోంది. రవితేజ - శ్రీలీల జోడి గతంలో 'ధమాక్ఞతో బ్లాక్ బస్టర్ హిట్ అందించారు. అలాగే 'ధమాక్ఞా విజయంలో కీలకపాత్ర పోషించిన సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు విధు అయ్యన్న ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భాను కథ - కథనం అందించిన ఈ చిత్రానికి నందు సవిరిగాన సంభాషణలు రాస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. జూన్ 11వ తేదీన ఉదయం 07: 29 గంటలకు పూజా కార్యక్రమంతో మేకర్స్ అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. ముహూర్తపు షాట్‌కి శ్రీలీల క్లాప్ కొట్టగా, భాను బోగవరపు దర్శకత్వం వహించారు. నేటి నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. తారాగణం: రవితేజ, శ్రీలీల, కథ, కథనం, దర్శకత్వం: భాను బోగవరు, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సంగీతం: భీమ్స్‌సిసిరోలియో, ఛాయాగ్రహణం: విధుఅయ్యన్న, కూర్పు: నవీన్ నూలి, సంభాషణలు: నందు సవిరిగాన, కళ: నాగేంద్ర తంగాల, పిఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్, బ్యానర్: సితార ఎంటర్‌టైనర్‌మెంట్.



# 'నేను-కీర్తన' మంచి బ్లాక్ బస్టర్

చిమటా రమేష్‌బాబు హీరోగా, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'నేన కీర్తన్న ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. సంచన దర్శకుడు - నిర్మాత సాయిరాజేష్. ఈ చిత్రంలోని 'సీతాకోకై ఎగిరింది మనస్లే గీతం లిరికల్ వీడియోను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'నేను -కీర్తన్నలో సక్సెస్ కళ కులుమనాలిలో చిత్రీకరించిన పాట చాలా బాగుంది. చిమటా రమేష్‌బాబుకి దర్శకుడిగా, హీరోగా ఉజ్వల భవిష్యత్ ఉందనిపిస్తోంద్ని అన్నారు. చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్‌బాబు('సి.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన చిత్రం 'నేను - కీర్తన్న 'ఎంతో బిజీ షెడ్యూల్‌లో సైతం తమకోసం సమయాన్ని కేటాయించిన సాయిరాజేష్‌కు హీరో కమ్ డైరెక్టర్ చిమటా రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. నేను -కీర్తన్న చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామన్ని దర్శకుడు చిమటా రమేష్‌బాబు అన్నారు. మల్టీ జోనర్ ఫిల్మ్‌గా తెరకెక్కి సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్ కాపీతో సిద్ధంగా ఉన్న 'నేను కీర్తన్న చిత్రానికి బిజినెస్ పరంగానూ మంచి క్రేజ్ ఏర్పడింది. కులుమనాలిలో చిత్రీకరించిన పాటలతోపాటు.. ఆరు రోప్‌ఫైట్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయని చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్రం విడుదల తేదీ అతిత్వరలో ప్రకటించనున్నారు. సంధ్య, జీవా, విజయరంగరాజు, జబర్దస్త్ అప్పారావు, జబర్దస్త్ సన్నీ, రాజ్‌కుమార్, ఇతర ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రానికి పి.ఆర్ఓ : ధీరజ్ - అప్పాజీ, డి.ఐ : భానుప్రకాష్, వి.ఎఫ్.ఎక్స్ : నవీన్, ఎస్.ఎఫ్. ఎక్స్: ఎ. నవీన్‌రెడ్డి, పోరాటాలు : నూనెదేవరాజ్, నృత్యాలు : అమిత్‌కుమార్ - సి.హెచ్. ఆర్. పాటలు : సి.హెచ్.ఆర్ - అంచుల నాగేశ్వర రావు - శ్రీరాముల, సంగీతం : ఎం ఎల్.రాజా, ఛాయాగ్రహణం : కె.రమణ, కూర్పు : వినయ్‌రెడ్డి బండారపు, సమర్పణ : చిమటాజ్యోతిర్మయి (యు.ఎస్.ఎ), నిర్మాత : చిమటాలక్ష్మికుమారి, రచన - దర్శకత్వం : చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్).

**దర్శక నిర్మాత సాయి రాజేష్**



12-6pg 9 cheli.qxd:12-6pg 9 cheli.qxd 01/01/01 10:23 AM Page 1



# నిర్లక్ష్యం చేయొద్దు !



మహిళలు ప్రతి ఉదయం వ్యాయామంలో భాగంగా అరగంటసేపు పరుగుపెడతారు. అయితే తరచూ కీళ్లనొప్పి వస్తుండటంతో వైద్యులను సంప్రదిస్తే చికిత్స తప్పనిసరైంది. పరుగు పెట్టేటప్పుడు మనం చేసే కొన్ని పొరపాట్లవల్ల ఆరోగ్యానికి బదులుగా మరిన్ని అనారోగ్యాలు చుట్టుముట్టే ప్రమాదం ఉందని నిపుణులు. హెచ్చరిస్తున్నారు. కాబట్టి కొన్ని జాగ్రత్తలతో వీటి నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు. అవేంటో చూద్దాం.

- పరుగుపెట్టడం ఆరోగ్యానికి మంచిదే కదా, అటువంటప్పుడు అనారోగ్యాలేంటి అనుకోకూడదు. వేగంగా పరుగెట్టేటప్పుడు కొన్నిసార్లు చీలమండ బెణకడం, ఒత్తిడి పెరగడంవంటి సమస్యలకు గురవుతుంటాం. కాబట్టి జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. కొంచెం నొప్పే కదా.. పరుగు పెడుతుంటే అదే తగ్గుతుందనుకుంటే క్రమేపీ కండరాల అసమతుల్యత మొదలవుతుంది. ఇది దీర్ఘకాల సమస్యగా మారి, వెన్నునొప్పికి దారి తీస్తుంది.
- . చాలామంది రన్నర్లు ఓవర్‌స్ట్రైట్ రన్నింగ్‌గా అడుగులు దూరంగా వేస్తూ పరుగుపెడుతుంటారు. దీనివల్ల మోకాలిపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది మోకాళ్లతోపటు చీలమండపైనా చెడు ప్రభావం పడేలా చేస్తుంది. కాలక్రమేణా ఉండాలంటే వేగంగా నడిచినా లేదా పరుగు పెట్టినప్పుడైనా అడుగుల మధ్య సహజమైన దూరాన్ని పాటించడం మంచిది.
- అధికబరువు తగ్గాలనీ, లేదా నిత్యం వ్యాయామం ఆరోగ్యకరమనే నియమాన్నీ పాటించడానికి పరుగుపెడుతుంటాం. అటువంటి సమయంలో కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. పాదాలవద్ద బెణికినట్లు లేదా కీళ్ల వద్ద చిన్నగా నిప్పి మొదలవుతుంది. ఇటువంటివాటిని నిర్లక్ష్యం చేయకూడదు. నొప్పిని విస్మరించడానికి ప్రయత్నిస్తూ పరుగును కొనసాగించకూడదు. ఈ తీవ్రత పెరిగి కీళ్లకు సంబంధించిన అనారోగ్యాలు మొదలవుతాయి. మన శరీరం చెప్పేదానినన వినడం, వైద్యసలహా తీసుకోవడం మంచిది.
- వ్యాయామానికే కాదు, పరుగు పెట్టే ముందు కూడా వార్మ్-అప్ తప్పనిసరి. లేదంటే కీళ్లగాయాలు మొదలవుతాయి. పరుగుపెట్టేటప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తకూడా సౌకర్యంగా ఉండాలంటే ముందుగా ఓ పది నిమిషాలపాటు వార్మ్-అప్ చేయాలి. దీనివల్ల కీళ్లు, పాదాలపై ఒత్తిడి కలగనివ్వకుండా, అలాగే పరుగుపెట్టడానికి కండరాలు కీళ్లను సిద్ధం చేస్తాయి.
- పరుగెత్తేటప్పుడు సౌకర్యంగా ఉండటానికి మనం ధరించే బూట్లు కూడా సహకరించాలి. బిగుతైన పాదరక్షలు కీళ్లపై ఒత్తిడి పెంచుతాయి. ఫ్లాట్‌గా ఉండేవాటిని ఎంచుకోవాలి. నిపుణుల సూచనలు తీసుకుంటే పరుగు మన ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది. ▫

# ప్రతిష్ఠాత్మక వేదికపై పేదింటి అమ్మాయి



**పేరున్న తారలు, ప్రముఖ డిజైనర్లు రూపొందించిన దుస్తులు వేసుకొని రెడ్‌కార్పెట్‌పై నడవడం.. కేన్స్‌లో కనిపించే సన్నివేశమే ఇది. అలాంటి ప్రతిష్ఠాత్మక వేదిక మీదకి ఓ పేదింటి అమ్మాయి వెళ్లడం మాట అటుంచితే.. డిజైనర్‌గా మెరవడం ఊహించగలమా? నాన్సీ త్యాగి దాన్ని నిజం చేసి చూపించింది. అందుకే ఈమెవరా అని సామాన్యులూ, తారలతోపాటు విదేశీయులూ వెదికేస్తున్నారు. ఇంతకీ ఎవరీ అమ్మాయి?**

ఓ రోజు ఉదయాన్నే నిద్రలేచి ఆత్రుతగా ఫోన్ చెక్ చేసుకుంటోంది నాన్సీ ఒక్క ఫాలోయర్ అయినా పెరిగారేమో చేద్దామని ఆశ. ఆ సంఖ్య పెరగలేదు కానీ.. తిడుతూ మెసేజులొచ్చాయి. నీ మొహమెప్పుడైనా అద్దంలో చూసు కున్నావా? అచ్చం అస్థిపంజరంలా ఉన్నావంటూ కామెంట్లు మొదట్లో ఎలాగోలా సర్దిచెప్పుకొన్నా.. రోజురోజుకీ విమర్శలు మరింత పెరుగుతోంటే తట్టుకోలేక ఏడ్చేసింది 20 యేళ్లమ్మాయి. తన ఆసక్తిని నిరూపించుకోవాలనుకుంది. తీరా అవమానాలు ఎదురయ్యేసరికి దాని జోలికే వెళ్లొద్దు అనుకుంది. కొన్ని రోజులు అలా చేసింది కూడా. అలాగని ఆగిపోతే తన గురించి మనమూ చెప్పుకోవాల్సిన అవసరముండేది కాదు. కానీ ఆ బక్కపలుచని అమ్మాయి తన గుండెలో కొండంత ధైర్యాన్ని నింపుకొని పోరాడింది కాబట్టే.. కేన్స్ వరకూ వెళ్లింది.

**లాక్‌డౌన్ దారి మార్చింది..** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బర్నావా నాన్సీది. ఊళ్లో బతకడం కష్టమై వాళ్ల కుటుంబం ఢిల్లీకి చేరింది. తల్లి ఫ్యాక్టరీలో పనిచేసేది, తండ్రి టివి మెకానిక్. సివిల్స్‌కి సన్నద్ధమవుతున్న సమయంలో లాక్‌డౌన్. తినడానికే కష్టమైంది. శిక్షణ కోసం దాచుకున్న డబ్బుతో ధైర్యం చేసి, కెమెరా కొంది నాన్సీ, నిజానికి అమెకది చాలా పెదనద అడుగే. విఫలమైతే అమ్మ కష్టమంతా వృథా చేసినట్లే. అయినా ప్రయతిననద్దామనుకుంటే వనయతిరేకత ఎదురైంది. బంధువులే కాదు తండ్రి కూడా అమ్మాయివి ఇవన్నీ చేసి, పరువు తీయొద్దు అనేవారు. అయిన తన ప్రయత్నం అపలేదు. మార్కెట్లన్నీ తిరిగి తక్కువ ఖర్చుతో వస్త్రం కొని, దుస్తులు కుట్టి, ఆ వీడియోలను పోస్ట్ చేసేది. ఆలియాభట్, జాన్వీ కపూర్ వంటి సెలెబ్రిటీల డిజైనర్‌వేర్‌ని తక్కువ ఖర్చులో చేసి చూపించేది. ఇక్కడా తనే మోడల్. వదులైన, చినిగిన దుస్తులే కాదు. పాత వాటిని అందంగా తిరిగి తీర్చిదిద్దడం వంటివెన్నో సలహాలిచ్చేది. ఆ వీడియోలు కాస్తా వైరల్ అయ్యాయి. అలా నెమ్మదిగా అనుసరించేవారు పెరిగారు. డిస్రప్టర్ ఆఫ్ ద ఇయర్, ఫేవరెట్ ఫ్యాషన్ హెరిటేజ్ ఐకాన్ వంటి అవార్డులూ అందుకుంది.

**భయపడిందట....** యూట్యూబ్, ఇన్‌స్టాల్లో లక్షలకొద్దీ ఫాలోయర్లు పెరగడం చూసి, నాన్సీ చాలా ఆనందించిందట. కానీ కేన్స్ నుంచి ఆహ్వానం అందినప్పుడు మాత్రం భయపడిది. కేన్స్ అంటే మాటలా? పెద్ద పెద్ద తారలు వస్తారు. వాళ్లతో పోటాపోటీగా నిలవడమంటే మాటలుకాదు కదా! ఇంకా ఏం వేసుకోవాలి? అనే సందేహం అప్పటివరకూ తను చేసినవన్నీ అనుకరణవే. అలాగని వేరేవాళ్ల సాయం తీసుకునే స్థోమత లేదు. చివరికి తనే డిజైనింగ్ మొదలు పెట్టింది. క్లాత్ బజార్‌కి వెళ్లి 1000 మీటర్ల వస్త్రాన్ని కొనుక్కొచ్చింది. తొలి గౌను చేయడానికి ఏకంగా 30 రోజులు పట్టింది. దాని బరువు 20 కేజీలు. తరవాతి నెలలో మిగతా మూడు పూర్తిచేసింది. 20 కేజీల గులాబీగౌనే.. భారతీయత ఉట్టిపడేలా తీర్చిదిద్దిన మోడరన్ శారీ, సస్టెయినబుల్ ప్యాంట్‌సూట్.. ప్రతిదీ చూపురుల ప్రశంసలు అందుకుంది తొలిసారి రెడ్ కార్పెట్ మీద నడక అన్న భయం, ఇంగ్లీష్ రాదన్న బెరుకూ ఏమాత్రం లేకుండా తన డిజైన్లను ప్రదర్శించింది నాన్సీ. అడిగిన ప్రశ్నలకు హిందీలోనే సమాధానం చెప్పింది. ఆమె ప్రతిభకే కాదు.. ధైర్యానికీ ప్రశంసలు దక్కాయి. బాలీవుడ్‌నటి సోనమ్ కపూర్ ఆమె డిజైన్లను మెచ్చుకోవడమే కాదు తనకో డ్రెస్ చేసిమ్మని కోరింది. డిజైనర్ మసాబా గుప్తా, రణ్‌వీర్‌సింగ్ వంటి ఎందరో ఆమె సాయం కోరుతున్నవారే. అందుకే ఈమె ఎవరా అని వెదుకుతున్న వారూ పెరిగారు. అన్నట్టూ ఆమె సోషల్ మీడియాకీ అభిమానులు పోటెత్తారు. ఇన్‌స్టాలో 21 లక్షలు, యూట్యూబ్‌ని దాదాపు 15 లక్షలమంది అనుసరి స్తున్నారు. ఇప్పటికీ ఇదంతా కలలాగే ఉంది. మా తమ్ముడు, అమ్మ అండగా లేకపోతే నేనిక్కడి వరకూ వచ్చేదాన్ని కాదు. ఒకప్పుడు అస్థిపంజరం అన్నవారే ఇప్పుడు దేశానికి గర్వ కారణం అంటున్నారు. అది మాత్రం మార్చిపోలేను. ఇక నుంచి సొంత డిజైన్లతో సంస్థను ఏర్పాటు చేయాలన్నది నా ముందున్న లక్ష్యం అంటోంది 23 ఏళ్ల నాన్సీ. ఆల్‌ద బెస్ట్ చెబుదామా మరి? ▫



# పనీర్ మంచిదేనా..



**చాలామందికి చాలా ఇష్టమైంది పనీర్. దీంతో చేసినకూరలు, స్నాక్స్.. ఏవైనా మహత్తరంగా ఉంటాయి. పనీర్ రుచే కాదు, బలం కూడా. అయితే మార్కెట్లో దొరుకుతున్న పనీర్ మంచిదో కాదో తప్పకుండా తెలుసుకోవాలి. ఎలాగంటారా? అందుకు ఐదు మార్గాలున్నాయి.**

- అసలు పనీర్‌ను చూడగానే అర్థమైపోతుంది. అది మంచిదో కాదో. తాజా పనీర్ తెల్లగా లేదా క్రీమ్ రంగులో ఉంటుంది. ముదురు పసుపు రంగులో ఉన్నా లేదా మొత్తం ఒకే రంగులో కాకుండా..కొంత ఒక రంగులో, మరికొంత ఇంకో రంగులో ఉన్నా.. అది స్వచ్ఛమైంది కాదని గ్రహించాలి.
- ఓ చిన్న ముక్కను నలిపి చూస్తే కొద్ది మెత్తగా తగులుతుంది. నాణ్యమైంది మరీ మెత్తగా లేదా మరీ గట్టిగా ఉండదు.
- . వాసన చూస్తే తెలిసీ తెలియనట్టుగా కొద్దిగా పాల మిఠాయి వాసన వస్తుంది. అలా కాకుండా గాఢమైన లేదా పుల్లటి వాసన వచ్చిందంటే స్వచ్ఛంగా లేదన్నమాట.
- పనీర్ ముక్కను నీళ్ల గ్లాసులో వేస్తే.. మంచిదైతే మునిగిపోయి, అడుగున చెక్కుచెదరకుండా ఉంటుంది. కల్తీది కరిగిపోతుంది లేదా విరిగిపోతుంది.
- పనీర్‌ను నూనె లేకుండా పెనం మీద వేడి చేయండి. మంచిదైతే ఆకారం మారదు. కొద్దిగా తేమ బయటికొస్తుంది. అదే కల్తీ పనీర్ అయితే కరిగిపోతుంది లేదా అందులోంచి చాలా నీరు వస్తుంది. ▫

# మొటిమలను తగ్గించే కలబంద !



చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు. మోముపై ఏర్పడిన మొటిమలు, మచనచల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పడంలో సందేహం లేదు అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి.

మూడు టేబుల్‌స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. ▫

# గ్లాసుకో ఆకృతి !






చల్లచల్లని పానీయాలు తాగే వారు వాటిని సాదాసీదా గ్లాసుల్లో తాగేస్తామా ఏంటి? చూడ్డానికి ఇలా వన్నెచిన్నెలున్న గ్లాసులని ప్రయత్నించండి ముచ్చటగా ఉంటాయి. పార్టీలకు డైనింగ్ టేబుళ్లకి కొత్తదనం మోసుకొస్తాయి.




## చెలి చిట్కా

▫ ఖాళీ చేసిన నెయ్యి లేదా నూనె ప్యాకెట్‌లో పప్పులు నిలువ చేసిన ఎంతో కాలం నిలువవుంటాయి. ▫ ఎండు కొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్ల చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి. ▫

# అసలైన భక్తి



ధర్మనిష్ఠ, దానధర్మాలు, అతిథి సత్కారాలకు పెట్టింది పేరుగా జీవించేవాడో భక్తుడు. ఓ రోజు రాత్రి కుటుంబసభ్యులు, పనివారు కూడా నిద్రపోయాక తలుపు చప్పుడైంది. అతడెళ్లి తలుపు తీస్తే ఓ వృద్ధుడు- అన్నం తిని వారమైంది అన్నాడు దీనంగా. హృదయం ద్రవించి, అయ్యా! భగవంతుడి తరఫున నా ఆతిథ్యం స్వీకరించి, అనుగ్రహించు అన్నాడు. వృద్ధుడు భిక్ష ఆరగించి 'అన్నం పెట్టిన మీకు కృతజ్ఞతలు. కానీ భగవంతుడి ప్రస్తావన ఎందుకు మధ్యలో? ఆయనపై నాకు నమ్మకం లేదు అన్నాడు. అది విని భక్తుడు నిశ్చేష్టుడయ్యాడు. పరమాత్మ ఉనికిని ప్రశ్నిస్తాడేంటని బాధపడ్డాడు. వృద్ధుడు అంతటితో ఆగకుండా కనిపించని ఆ దేవుణ్ణి నమ్మడం వృథా! అంటూ ఎద్దేవా చేశాడు. దాంతో భక్తుడు ఆగ్రహించి.. అతడి ముందున్న పళ్లెం లాక్కుని బయటకు గెంటేశాడు. ఆ రాత్రి కళలో దైవం కనిపించి ఆకలి తీరకుండానే ఆ వృద్ధుణ్ణి గెంటేశావేం నాయనా?అన్నాడు. అది విన్న పరమాత్మ 'నాయనా! ఏళ్ల తరబడి అతను నా ఉనికిని సందేహిస్తూ, నిందిస్తున్నా.. భరిస్తూనే ఉన్నాను. అతడి అవసరాలు తీరుస్తూనే ఉన్నాను. నాస్తికుల్నీ ఆదరించే స్వామి అవ్యాజ ప్రేమ ఆ భక్తుణ్ణి ముగ్ధుణ్ణి చేసింది. ▫

ఆధ్యాత్మికం

# వాఫింగ్ మెషీన్ ఉపయోగంలో జాగ్రత్తలు..

**వాషింగ్ మెషీన్‌ని ఎందుకు ఉపయోగిస్తారు? అదేం ప్రశ్న..బట్టలుతకడానికి అంటారా? అది నిజమే కానీ వాటితో పాటు మరికొన్ని వస్తువుల్ని సైతం ఇందులో శుభ్రం చేయచ్చంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటి? వాటిని మెషీన్‌లో వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకుందాం..**



- పిల్లలు ఆడుకునే సాఫ్ట్ టాయ్స్, క్లాత్ లేదా ఫర్ మెటీరియల్‌తో తయారుచేసిన బొమ్మలు త్వరగా మురికి పడతాయి వాటిని కూడా మెష్ బ్యాగ్‌లో వేసి 'క్విక్ వాష్' ఆప్షన్ ఎంచుకుంటే చిటికెలో కొత్త వాటిలా మారపోతాయి.
- . కిచెన్‌లో తరచూ ఉపయోగించే స్పాంజ్‌లు, సిలికాన్ ట్రివెట్స్ (వేడి గిన్నెల అడుగున వేసే మ్యాట్), వేడి గిన్నెలు దింపడానికి ఉపయాఎగించే సిలికాన్ మిట్స్/అవెన్ మిట్స్ సిలికాన్ గ్లౌజులు.. వంటివీ వాషింగ్ మెషీన్‌లో వేసి శుభ్రం చేసుకోవచ్చు. అయితే వీటి కోసం మరీ వేడి నీళ్లుకాకుండా గోరువెచ్చటి నీళ్ల వచ్చేలా ముందు మెషీన్‌లో ఆప్షన్‌ను సెట్ చేసుకోవాల్సి ఉంటుంది.
- . ప్రస్తుతం సౌందర్య పోషణలో భాగంగా ఆప్షన్‌ను సెట్ చేసుకోవాల్సి ఉంటుంది.
- ప్రస్తుతం సౌందర్య పోషణలో భాగంగా లూఫా స్పాంజ్‌లను ఉపయోగించడం కామనైపోయింది. ఈ క్రమంలో చర్మంపై ఉన్న మురికి, మృతకణాలు ఇందులోకి చేరతాయి. కాబట్టి వీటినీ తరచూ శుభ్రం చేయాల్సిందే. ఈ క్రమంలో వీటిని మెష్ బ్యాగ్‌లో ఉంచి మెషీన్‌లో వేయచ్చు.
- . హెయిర్ టైస్, హెడ్ బ్యాండ్స్, రబ్బర్ బ్యాండ్స్.. వంటి హెయిర్ యాక్సెసరీస్ త్వరగా జిడ్డుగా మారి పోతాయి. అయితే వీటిని కూడా మెష్ బ్యాగ్‌లో వేసి వాషర్‌లో వేసేయచ్చు.
- . ప్రస్తుతం ఏ దుస్తులు వేసుకున్నా బెల్టు పెట్టుకోవడం ఫ్యాషనైపోయింది. కాబట్టి వీటిని ఉతకానుకున్నప్పుడు మెష్ బ్యాగ్‌లో వేసి వాషింగ్ మెషీన్‌లో వేసేయచ్చు. తద్వారా వాటికి ఉండే మెటల్ మార్డ్‌వేర్ పాడవకుండా జాగ్రత్తపడచ్చు. ▫

# ఫేస్ మసాజ్ మంచిదే !

ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగిపోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టినట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి. స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవ్‌లో తుడుచుకోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది.

బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది. స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు. దీనివల్ల చర్మం ఎర్రగా కందిపోతుంది. మరిన్ని చర్మ సమస్యలు వస్తాయి. మొత్తానికి ముఖ చర్మం బట్టి స్క్రబర్స్ ఎంపిక చేసుకోవాలి. ముఖ చర్మం మీద మసాజ్‌లా మెలగా రుద్దాలి. దీని వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. ముఖం కాంతివంతంగా మెరుస్తుంది. ▫

12-6p6exHMNWJQE.qxd:12-6p6exHMNWJQE.qxd 01/01/01 8:37 AM Page 1



# ఆధార్ కెవైసి ధ్రువీకరణ ఉంటే

## చెక్ అవసరం లేదు: ఇపిఎఫ్ఓ

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈపీఎఫ్ క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) మార్గం సుగమమైంది. క్లెయిమ్‌తో పాటు చెక్, బ్యాంక్ పాస్‌పుస్తకం కాపీ ఇవ్వలేదంటూ క్లెయిమ్ తిరస్కరించకుండా చందాదారులకు వెసులుబాటు కల్పించింది. అయితే చందాదారుడి బ్యాంకు ఖాతా వివరాల కేవైసీ ఆమోదించినవారికే ఈ సదుపాయం లభిస్తుందని ఈపీఎఫ్‌లో తెలిపింది. చందాదారుడి ఖాతా వివరాలను బ్యాంకు, ఎన్‌పీసీఐ ఆధార్ కేవైసీ ద్వారా ధ్రువీకరణ పూర్తయిన క్లెయిమ్‌లకు చెక్, బ్యాంకు పాసుపుస్తకం జతచేయాల్సిన అవసరం లేదని వెల్లడించింది. ఆధార్ కేవైసీ పూర్తయిన చందాదారుల క్లెయిమ్‌లపై 'బ్యాంకు కేవైసీ ఆన్‌లైన్లో ధ్రువీకరణ పూర్తయింది. చెక్, పాస్ పుస్తకం జతచేయాల్సిన అవసరం లేదు' అంటూ క్లెయిమ్ దరఖాస్తులో నోట్ ఉంటుందని ఈపీఎఫ్‌లో తెలిపింది. ఈ సమాచారం ఆధారంగా ఉద్యోగులు క్లెయిమ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది.

# విత్తన దుకాణాల్లో తనిఖీలు!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 11, ప్రభాతవార్త :** గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని పలు విత్తన దుకాణాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. స్టాక్‌కు, రికార్డులకు వ్యత్యాసం ఉండటంతో 534 ప్రత్తి విత్తన ప్యాకెట్లకు స్టాప్ సేల్ నోటీస్ ఇచ్చారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు గొల్లప్రోలు తాటిపర్తి గ్రామాలలోని విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు రిజిస్టర్లలో నమోదు చేసిన స్టాకుకు, షాప్‌లో ఉన్న సరుకుకు వ్యత్యాసం ఉండటంతో 4లక్షల 89వేల 108 రూపాయల విలువైన ప్రత్తి విత్తన ప్యాకెట్లకు సంబంధించి స్టాప్ సేల్ నిలిపివేస్తూ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ తనిఖీల్లో పెద్దాపురంలోని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బివిఎస్ హరి, జిబి కరుణాకర్, ఎం. వెంకటలక్ష్మి, మండల వ్యవసాయ శాఖ అధికారి కెవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి మళ్లీ 'చంద్రహాసం'

## ముఖ్యమంత్రి పీఠంపై నాలుగోసారి చంద్రబాబు



**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయం ఓ సాగరమయితే.. అటుపోటులు సహజమే, అదిరించింది కదా అని అంబుదిని చూసి దడుసుకుంటే చిరు అలలసవ్వడికుడా భయాన్ని కలిగిస్తుంది. రాజకీయాలు వైకుంఠ పాళీలాంటి. ఎప్పుడు నిచ్చెన మెట్లు ఎక్కుతామో, ఎప్పుడు పాము కాట్లకు గురవుతామో తెలియదు. అంతా అయోమయమే, అగమ్య గోచరమే. నేటినుంచి చూసి రేపటిని ఊహించ లేము, వర్తమానం అనుకూలమ నుకుంటే భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది. రాజకీయాల్లో ఏటికి ఎదురీదటం అంత సుళువయిన విషయం కాదు. అందులోను ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎటునుంచి ఎటు అడుగులువేస్తున్నామో తెలియని అనుహ్య పరిస్థితులు తరచు తారసపడు తుంటాయి. వాటికన్నింటికి అతీతంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు అంతర్జాతీయస్థాయి గుర్తింపును తీసుకుని వచ్చిన దార్శినీకుడు నారా చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీ ఆయువు, ఆధారం చంద్రబాబే. ఆయన నిక్కచ్చితనం, నిర్భీతి, ప్రతికూలతలో అనుకూల తలను అన్వేషించి అందిపుచ్చుకోవటం బహుశా ప్రపంచ రాజకీయ చరిత్రలో చంద్రబాబుతోనే సాధ్యమయ్యింది. చంద్రబాబు రాజకీయ ప్రస్థానం అతిచిన్న వయస్సులోనే ఆరంభమయ్యింది. ఆయన నమ్మిన సిద్ధాంతాలను విడిచిపెట్టని వ్యక్తి. ఒక మార్గాన్ని ఎన్నుకుంటే ఆ దిశలో ఎన్ని అడ్డంకులు ఎదురయినా తట్టుకుని గమ్యాన్ని సాధించటం ఆయనకు మాత్రమే సాధ్యం. 1978లో ఆయన కాంగ్రెస్‌శాసన సభ్యునిగా, అంజయ్య మంత్రి వర్గంలో మంత్రిగా, చలనచిత్ర అభివృద్ధిసంస్థ చైర్మన్‌గా బహుముఖ ప్రజ్ఞను కనపరిచారు. ఆయనలో రాజనీతజ్ఞత కన్నా ఎంత అణిచివేస్తే అంత ఎత్తుకు ఎదగాలనే లక్షణం అప్పటి మెగా స్టార్ నందమూరి తారక రామారావుకు ఆకట్టుకుంది.. అంతే ఆయనకు అల్లుడిగా చంద్రబాబు అయ్యారు. ఆ తరువాత ఎన్టీఆర్ 60ఏళ్ళకు నటవిరమణచేసి రాజకీయాల్లోకి వస్తానన్నా, ఎన్టీఆర్ తన మిత్రుడు భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయి, ఓ కొత్తపార్టీ పెట్టే ముందు రిహార్శులు చేస్తున్నారన్న చంద్రబాబు పెద్దగా స్పందించలేదు. అప్పటికి ఆయన కాంగ్రెస్ వాది. ఇందిరా విధానాలను మెచ్చిన వాడేగాని నిలిచివున్నారు. అయితే రాజకీయాల్లో నూతన సంస్కరణల దిశగా సాగాలనే అభిప్రాయం అప్పటి నుంచి ఆయనవ్యక్తంచేస్తునే వచ్చారు. రాజకీయాల్లో విశ్వసనీయత. చతురత ప్రధానమన్న అభిప్రాయం ఆయనది. అందుకే ఆయన 1982 మార్చిలో తన మామ తెలుగుదేశం పార్టీని ఏర్పాటుచేసినా, అటుగా అడుగులు వేయలేదు. అలాగని ఆయనపై ఎదురుదాడి చేయలేదు. కాంగ్రెస్ విధానాలకు విసిగి జనం తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టినప్పుడు మాత్రమే ఆయన ఆలోచనల్లో పడ్డారు. ఆయనలో రాజనీతజ్ఞత. అన్నింటికి మించి నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా స్థిరంగా, ఆత్మస్థయిర్యంతో సమ్యసలను తట్టుకునే తత్వం గ్రహించిన రామారావు. పట్టుబట్టి ఆయననుపార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం ఇచ్చారు. అనేక సందర్భాల్లో చంద్రబాబు రాజనీతితో వేసిన అడుగులే ఎన్టీఆర్‌కు శ్రీరామరక్షగా పరిణ మించాయి. ఎన్టీఆర్ ఆగస్టు సంక్షోభం నుంచి సునాయాసంగా బయటపడి, తిరిగి ముఖ్యమంత్రి కావటంలో కీలక భూమికను చంద్రబాబు అనుసరించారు. 1989లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలయినప్పుడు పార్టీకి జవసత్వాలను కల్పించటంలో చంద్రబాబు నిర్వహించిన పాత్ర అనిర్వచనీయం. ఎవ్వరు అంగీకరించినా, అంగీకరించకున్నా నాటి ప్రతిపక్షనేతగా ఎన్టీఆర్ శాసనసభలోకి అడుగుపెట్టటానికి అంగీకరించని తరుణంలో చంద్రబాబు కదిపిన పావులు.. కాంగ్రెస్ పట్ల జనవ్యతిరేకతను కదిలించే స్థితిలో సాగాయి. ఎక్కడిక్కడ పార్టీని బలహీనపడకుండా ఆయన తన చతురతను ప్రదర్శించారు. అనంతర పరిణామాల్లో చంద్రబాబు పార్టీ అధినేత తన మామ ద్వితీయ కళత్రయంగా వీరగంధం లక్ష్మీపార్వతిని తెరమీదకు తీసుకుని వచ్చినప్పుడు ఉలిక్కి పడలేదు. ఆయనఎన్టీఆర్ పరిపాలన విధానానికి మచ్చ తెచ్చే పరిస్థితికి చిన్నత్త ఎదురయిన సందర్భంలో రాజకీయపరిధిలోనే ఆమె ప్రభావాన్ని తగ్గించి, ఎన్టీఆర్ స్థానే ముఖ్యమంత్రి అయ్యారు. ఈ పరిణామాన్ని ఆయన ప్రజామోదంగానే జరిపించారు. విపక్షాలు వెన్నుపోటు అన్న ప్రజలు చంద్రన్న మెచ్చారు. ఇది బహుశా ఆధునీక ప్రజాస్వామిక రాజకీయాల్లో ఎవ్వరి వలన కాదు. ముఖ్యమంత్రిగా 1995 నుంచి 1999వరకు, అక్కడి నుంచి 2004 వరకు ఆయన అనుసరించిన విధానాలు ఒక్కసారిగా అంతర్జాతీయ రాజకీయచరిత్రకు రాష్ట్రాన్ని ముఖచిత్రంగా నిలిపాయి. ముఖ్యమంత్రిగా ఆయన ఓ రాష్ట్రాన్ని ఎంతగా అభివృద్ధి చేయాలో అంతగా అభివృద్ధి చేసారు. ఆయన పరిపాలనా విధానాలు, సంస్కరణలు పట్ల అనేకమంది విభేదించవచ్చు కాని మొక్కవోని ఆయన ధైర్యసాహసాలను ఎవ్వరు అభినందించకుండా ఉండలేరు. ఆయన తన కలల సాకారంగా హైదారాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దారు. అయితే ఆయన అనుసరించిన సిద్ధాంతాలు, విధానాలు, కార్యదక్షత మీద చెక్కుచెదరని నమ్మకం చూపిన జపం వరుసగా 2004-2009, 2009-14లో ఆయనను ప్రతిపక్షనేతగానే పరిమితం చేసారు. ఈ కాలంలోనే చంద్రబాబు గుండెధైర్యం, అధికారం లేకున్నా ఆయననాయకత్వ సమర్థత వెల్లడయ్యింది. రాష్ట్ర విభజనకు ఆయన అంగీకరిస్తునే కొన్ని నూతన అంశాలను తెరమీదకు తీసుకుని వచ్చారు. వాటిని నిర్భయంగా ప్రజలకు వివరించారు. రాజధాని లేకుండా అడ్డగోలుగా విభజింపబడిన రాష్ట్రానికి చంద్రబాబే దిక్కనే అభిప్రాయం కలిగించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా తెలంగాణాలేని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించారు. ఓ అంతర్జాతీయ రాజధానిగా అమరావతి (విజయవాడ)ను నిర్మించటానికి ఆయన ధైర్యంగా అడుగులు వేసారు. అమరావతి రాజధాని ఏ దిశలో ఉంటుందనే ఆకాంక్షను కలిగించారు. పాలనలో కొత్తపుంతలు వేసారు. అయితే 2019లో ఆయన ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చింది. 2019 నుంచి 2024 వరకు ఆయన రాజకీయంగా ఎన్నో ఇబ్బందులు, పార్టీ శ్రేణులు బలపడకుండా ప్రత్యర్ధి పక్షాల అడ్డంకులను ఎదుర్కొన్నారు. అమరావతి రాజధానితో పాటు మరో రెండు రాజధానులను ఏర్పాటు చేస్తామని జగన్ ప్రభుత్వం ప్రకటించింది. సంక్షేమ పథకాలతో ప్రజల మధ్యకు వెళ్ళింది, ఈ క్రమంలో చంద్రబాబుపై అనేక ఆరోపణలు, అభియోగాలు, శాసనసభలో అవమానాలకు గురిచేసింది. చివరికి సభలో ఆయన కుటుంబసభ్యులను అవమాన పర్చింది. అంతటి రాజకీయమేరునగదీరుడు కంట తడిపెట్టాల్సి వచ్చింది. తాను పాలు పోసిన వాళ్ళే విషం కక్కితే భరించారు. చివరికి ఇక తాను శాసనసభకు రానని ప్రతిజ్ఞ చేసారు.

# అమెరికా నాసా ఎన్ఎస్ఎస్ఐఎస్‌డిసి కాన్ఫరెన్స్-2024లో శ్రీచైతన్య స్కూల్ విజయకేతనం

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో అమెరికా నాసా వారి అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ నిర్వహించిన ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కి ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 30 దేశాలకు చెందిన అనేక మందలమంది విద్యార్థులు హాజరవగా వారిలో 167 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే



ఉన్నారని శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. ప్రపంచంలో ఏ ఇతర విద్యాసంస్థ నుంచి ఇంత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఈ కాన్ఫరెన్స్‌కి ఎంపిక కాలేదు. ఇటీవల అమెరికా నాసా వారి అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ నిర్వహించిన స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో ఒక్క భారతదేశం నుంచే 28000 మంది విద్యార్థులు పాల్గొనగా ఒక్క శ్రీచైతన్య మాత్రమే అంతర్జాతీయ స్థాయిలో 639 మంది విద్యార్థుల భాగస్వామ్యంతో 62 విన్నింగ్ ప్రాజెక్టులు గెలుచుకొని వరుసగా 11వ సారి వరల్డ్ నంబర్1గా వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ 62 విన్నింగ్ ప్రాజెక్టులలో వరల్డ్ ఫస్ట్ ప్రైజ్ 7 ప్రాజెక్టులు, సెకండ్ ప్రైజ్ 11 ప్రాజెక్టులు, థర్డ్ ప్రైజ్ 15 ప్రాజెక్టులు మరియు 29 ప్రాజెక్టులు హానరబుల్ మెన్షన్స్ సాధించాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ మరియు విద్యార్థుల అభినందన సభలో సుష్మ మాట్లాడారు.

శ్రీచైతన్య స్కూల్ నుంచి తెలుగు రాష్ట్రాలకు చెందిన 35 మంది విద్యార్థులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. తెలంగాణ ఒడిశా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి శ్రీచైతన్య స్కూల్ నుంచి తప్ప ఏ ఇతర పాఠశాల, సంస్థ ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌లో ఒక్క విద్యార్థి కూడా పాల్గొనలేదు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్టిస్టిక్ మెరిట్ కేటగిరీలో 500 డాలర్ల బహుమతి అందుకున్న ప్రపంచంలోని ఏకైక విద్యార్థి శ్రీచైతన్య విద్యార్థే. ఈ కాన్ఫరెన్స్‌లో లిటరరీ మెరిట్ కేటగిరీలో 500 డాలర్ల బహుమతి అందుకున్న ప్రపంచంలోని ఏకైక సంస్థ శ్రీచైతన్యనే.. శ్రీచైతన్య స్కూల్ గ్రూప్ మాత్రమే 13 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా అమెరికా వారి నాసా-ఎన్ఎస్ఎస్-ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కి హాజరవుతూ ఒక సరికొత్త రికార్డును సృష్టించింది. భారతదేశంలో లేదా ప్రపంచంలోనిమరే ఇతర విద్యాసంస్థ ఈ ఘనత సాధించలేదు. కాన్ఫరెన్స్ జరిగిన రోజులలో మా స్కూల్ విద్యార్థులు ప్రసిద్ధ నాసా వ్యోమగాములు, జోస్ ఎం హెర్నాండెజ్, బ్రెన్ వెర్‌స్టేజ్, కాన్సెప్చువల్ డిజైనర్, స్పాసెహాబస్ డాట్‌కామ్‌లను కలుసుకున్నారు. మరియు వారితో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. శ్రీచైతన్య బృందం గ్రిఫిత్స్, అబ్జర్వేటరీ, కాలిఫోర్నియా సైన్స్ సెంటర్ మరియు యాపిల్ పార్క్, శాన్ ఫ్రాన్సికోలోని సిలికాన్ వ్యాలీలోని ఐబీఎం మ్యూజియంను సందర్శించి స్టెమ్ వర్క్‌షాప్‌కు హాజరై, అనేక ఇంజనీరింగ్ నైపుణ్యాలు మరియు అధునాతన సాంకేతిక పోకడల గురించి సమాచారాన్ని తెలుసుకున్నారు. పర్యటనలో విద్యార్థుల బృందం అమెరికా గురించి అపారమైన జ్ఞానాన్ని మరియు ఆ దేశం యొక్క సాంకేతిక, సామాజిక మరియు ఆర్థిక పురోగతి గురించి తెలుసుకున్నారు. తమ కోసం ఇంత మంది ఎడ్యుకేషనల్ టూర్‌ను ఏర్పాటు చేసినందుకు శ్రీచైతన్య యాజమాన్యానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమెరికాలోని లాస్ ఎంజెల్స్, సీఏలో జరిగిన ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కి హాజరైన విజేతలైన విద్యార్థులందరినీ వారి తల్లిదండ్రులు బోధన మరియు బోధనేతర సిబ్బందిని డైరెక్టర్ సీమ అభినందించారు.

# పవన్ మద్దతు ఎప్పుడూ మర్చిపోను: చంద్రబాబు

**అమరావతి, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమ కేసులతో నన్ను జైల్లో పెట్టినపుడు పవన్‌కళ్యాణ్ ఇచ్చిన మద్దతును ఎపుడూ మర్చిపోనని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. నేను రాజమండ్రి జైల్లో ఉన్నపుడు నన్ను పరామర్శించారని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని గతంలో చెప్పినప్పటికీ జైల్లో నన్ను కలిసిన అనంతరం పొత్తు ప్రకటించారని చంద్రబాబు గుర్తుచేశారు. మూడు పార్టీలు కలిసి పోటీ చేసేందుకు చొరవ తీసుకున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ధర్మవరంలో పర్యటించిన అమిత్‌షా వైఎస్సార్సీ ప్రభుత్వ అవినీతిని ఎండగట్టటంతో పాటు ఎపికి ఏం అవసరమో చెప్పారని అన్నారు. దీంతో ప్రజల్లో ఒక ఆలోచన మొదలైందని, 'కూటమి' పై నమ్మకం పెరిగిందని అన్నారు. చిలకలూరిపేట, రాజమండ్రి, అనకాపల్లి, రాజంపేట సభలతోపాటు విజయవాడ రోడ్‌షోలో మోడీ పాల్గొన్నారని అన్నారు. ఈ సభలు, రోడ్‌షోలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వచ్చిందన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలు ఈ ఎన్నికల్లో కష్టపడ్డ విధానం ఎపుడూ చూడలేదన్నారు. ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పనిచేశారని చంద్రబాబు అన్నారు. మీ సహకారంతోనే 4వసారి సిఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నానని అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడదామని అన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో పట్టువదలని విక్రమార్కుడు పవనుడు

## - ఉపముఖ్యమంత్రిగా పవన్ నేడు ప్రమాణ స్వీకారం



**విజయవాడ, జూన్11, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో పట్టువదలిని విక్రమార్కునిగా నిలిచిన ఘనడు పవన్ కల్యాణ్, రాజకీయాల్లో ఎదగడానికి ఆయనకు 15ఏళ్ళకు పై కాలమే పట్టింది. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన దాదాపు 10ఏళ్ళు ఎన్నికల రంగానికి పవన్ కల్యాణ్ దూరంగానే ఉన్నారు. 2008లో పవన్ కల్యాణ్ అన్న ఈ తరం మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పెట్టారు. ఆ పార్టీలో యువరాజ్యం విభాగానికి పవన్ అధ్యక్షుడు, 2009 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. అయినప్పటికి సంచలనంగా నిలిచారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిపై ఘాటైన విమర్శలు చేసి వార్తల్లో కీలకంగా నిలిచారు. ప్రజారాజ్యపార్టీ ఆ ఎన్నికల్లో 18 సీట్లు సాధించింది. అయితే అనంతర కాలంలో ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనమైంది. చిరంజీవి కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. కారణాలు ఐమైనా పవన్ కల్యాణ్ రాజకీయాలకు దూరంగా కొంత కాలం మౌనంగా ఉన్నారు. తన చిరంజీవికి ముఖ్యమంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీకి పిలిపించి. చివరికి జైరాంరమేష్ అడ్డుపడటంతో వెనక్కి తిప్పి పంపింది. అది కాక సమైఖ్యాంధ్రను విడదీసిందనే ఆవేశంతో పవన్ కల్యాణ్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. 2014లో జనసేన రాజకీయ పార్టీని స్థాపించి, వార్తల్లో నిలిచిన ఆయన ఏపీలో టీడీపీ, బిజెపి కూటమికి మద్దతుగా నిలిచాడు. 2014 నుంచి 2019 నడుమ ఆయన రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగానే వ్యవహరించారు. ఒక పక్క సినిమాల్లో నటిస్తునే తన జనసేన సమాజ్ పార్టీ, సీపీఐ. సీపీఎం పార్టీలతో కలిసి ఆయన పోటీ చేసారు. దాదా పు 160 సీట్లు కు ఆ ఎన్నిక ల్లో ఆయన ఆ ధ్వర్యంలో కూ టమి పోటీ చేసినా, ఒక్క రాజోలు ఆ యన పార్టీ గెలి చింది. ఆయన గాజు వాక, భీమవరంలో పోటీ చేసి ఓడిపోయారు. అధికార పార్టీ నుంచి ఆయన అనంతర కాలంలో అనేక అభియోగాలు, ఆరోపణలు, వెక్కిరింతలు ఎదుర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్ పార్టీని ఓడించి తీరతామని బీష్మ ప్రతిజ్ఞ చేసారు పార్టీని అధఃపాతాళానికి తొక్కివేస్తామని ప్రకటించారు.. ఇందుకోసం ఆయన ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా టీడీపీతో కలిసి పోటీ చేస్తామని నిర్ణయించారు. బీజేపీతోను జట్టుకట్టారు. పరస్పర విరుద్ధ భావాలున్న టీడీపీ, బిజెపిల మధ్య సఖ్యతను కుదిరించారు. సర్దుబాటులో 75సీట్లు ఆశించినా, బిజెపితో పొత్తు నిలవాలంటే కొన్ని త్యాగాలు తప్పవని భావించారు.

# 'స్టేట్‌ఫస్ట్' నినాదంతో ముందుకు వెళదాం: చంద్రబాబు

**అమరావతి, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం దాడులు చేసి బాధితులపైనే కేసులు పెట్టిందని, ఏ ఒక్కరి ఆత్మగౌరవానికి మన ప్రభుత్వంలో భంగం కలగలేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. మంగళవారం 'కూటమి' శాసనసభా పక్ష నేతల సమావేశంలో నాయకుడిగా ఎన్నికైన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంలో రాష్ట్రానికి సముచిత గౌరవం దక్కిందన్నారు. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మకు మంత్రి పదవులు వచ్చాయన్నారు. సాధారణ వ్యక్తులకు కూడా బిజెపి ఎంపి టిక్కెట్లు ఇచ్చిందన్నారు. టిడిపి-జనసేన కూడా అదే పంథాలో ఉఆన్నాయని తెలిపారు. పదేళ్ల మోడీ పాలన దేశ ప్రతిష్టను పెంచిందని చెప్పారు. ప్రపంచంలోనే భారతీయులకు గుర్తింపు వచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. గతంలో 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 5వ స్థానానికి వచ్చిందన్నారు. ఎన్డీయే 3.0 ప్రభుత్వంలో 3వ ఆర్థిక అతిపెద్ద దేశంగా భారత్ అవతరించబోతుందని అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ మోడీ కల.. మనందరి కల 'వికసిత్ ఎపి' అనే లక్ష్యంతో ముందుకు వెళదామని అన్నారు. పేదరికం లేని దేశం, రాష్ట్రంగా మారాలన్నారు.

# తిరుమల సమాచారం

## ఏడుకొండల్లో భక్తి సాగరంలో అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల, జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** లోక కల్యాణం కోసం కలియుగవైకుంఠం తిరుమల లోని నాదనీరాజనం వేదికపై మంగళవారం ఉదయం అయోధ్యకాండ అఖండపారాయణం భక్తుల్లో భక్తిభావం పెంపొందించింది. ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు అయోధ్యకాండలోని 40వ సర్గ నుంచి 44వ సర్గ వరకు ఉన్న మొత్తం 159 శ్లోకాలను వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. యోగవాశిష్ఠంలోని ,ధన్వంతరి మహామంత్రంలోని 25శ్లోకాలు పారాయణం చేపట్టారు. మనపూర్వీకులు మనకు అందించిన దివ్యశక్తి మంత్రోచ్ఛరణ అని ,కొన్ని వందల సంవత్సరాలుగా మానవులు రామాయణం విన్న, పారాయణం చేయడం వల్ల బాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు పురాణాల ద్వారా నిరూపితమైందన్నారు.

## నేటి రాత్రి తిరుమలకు చంద్రబాబు

### - కుటుంబంతో కలసి రేపు ఉదయం వెంకన్న దర్శనం



**తిరుమల, జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేపట్టనున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు బుధవారం రాత్రికి తిరుమలకు వస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ముఖ్యమంత్రి హోదాలో నాల్గవసారి ఇష్టదైవమ్ దర్శనానికి రానుండటంతో తిరుమల తిరుపతి దేవస్థానమ్, తిరుపతి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. బుధవారం రాత్రి 7.45గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రోడ్డుమార్గంలో 9గంటలకు తిరుమలలోని గాయత్రినిలయం అతిధిగృహం చేరుకుంటారు. చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి, నారా దేవాన్ష్, బాలకృష్ణ, వసుంధర కుటుంబసభ్యులు నేటిరాత్రికి తిరుమలలోనే బసచేస్తారు. గురువారం (రేపు)ఉదయం అతిదిగృహం నుండి 7.30గంటలకు వెంకన్న ఆలయంలోనికి వస్తారు. మహాద్వారం నుండి ఆలయ అధికారులతో కలసి చంద్రబాబు కుటుంబం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకొంటారు. తిరిగి అతిదిగృహం చేరుకుని అల్పాహారం స్వీకరించిన తరువాత ఉదయం 9గంటలకు తిరుమలనుండి బయలు దేరి ఉండవల్లికి వెళతారు. ముఖ్య మంత్రిగా నేడు నాల్గవసారి ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమలకు వస్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి పనిచేయాలి

### - శ్రీవారిని దర్శించుకున్న మాజీమంత్రి డొక్కామాణిక్యవరప్రసాద్



**తిరుమల, జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లలో మద్యం భారీ కుంభకోణం జరిగిందని, దీనిపై సిబిఐ విచారణ చేపట్టాలని మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో మద్యం కుంభకోణంలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి సిసోడియా అక్రమాలకంటే ఏపిలో భారీ కుంభకోణం జరిగిందన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టాలన్నారు.

రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరుతున్న కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష మేరకు పాలన సాగించాలని, ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని కోరారు. మంగళవారం ఉదయం ఆయన అను చరులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు సిద్ధం, చంద్రబాబు రెండో సంతకం దానిపైనే..

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలను భయకంపితులను చేసిన ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022) రద్దు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. యాజమాన్య హక్కు వివాదాన్న పరిష్కరించేందుకు నీతీఆయోగ్ నమూనా టైటిలింగ్ చట్టం ద్వారా మూడు అంచెల వ్యవస్థను సిఫార్సు చేసింది. ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టం ద్వారా ఈ వ్యవహారాన్ని రెండు అంచెలకే పరిమితం చేశారు. న్యాయశాస్త్ర పరిజ్ఞానం లేని అధికారల చేతుల్లో భూ యాజమాన్య హక్కులను నిర్ణయించే అధికారాన్ని వైకాపా ప్రభుత్వం కట్టబెట్టడం చర్చనీయాంశమైంది. భూ హక్కులను అధికారులు నిర్ణయించలేరని, న్యాయస్థానాలు మాత్రమే ఈ విషయాన్ని పరిష్కరించగలవని సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టులు ఇచ్చిన తీర్పులను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా నెలల తరబడి కోర్టు విధులను బహిష్కరించినా ప్రభుత్వం స్పందించలేదు. బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు రెండో సంతకాన్ని భూ హక్కు చట్టం రద్దు దస్త్రంపైనే పెట్టనున్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు రెవెన్యూశాఖ నుంచి ప్రభుత్వానికి అందాయి. దీనిని న్యాయశాఖ వద్దకు పంపబోతున్నారు. ముఖ్యమంత్రి పదవీ బాధ్యతల అనంతరం చంద్రబాబు ఈ దస్త్రంపై సంతకం చేసిన తర్వాత చట్టం రద్దుకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలుపుతుంది. ఆ తర్వాత జరిగే రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో టైటిలింగ్ చట్టం ఉపసంహరణ బిల్లు ప్రవేశపెడతారు. గత ప్రభుత్వం రూపొందించిన టైటిలింగ్ చట్టంలో పేర్కొన్న నిబంధనలు ప్రజల స్థిరాస్తుల భద్రతను ప్రశ్నార్థకం చేశాయి. సొంత స్థిరాస్తులపై చట్టబద్ధ హక్కులను నిర్ణయించే అధికారాన్ని అధికారులకు అప్పగించి, యాజమాన్య హక్కుల కల్పన బాధ్యతల నుంచి సివిల్ కోర్టులను వైకాపా ప్రభుత్వం తప్పించడం దుమారాన్ని రేపింది. వైకాపా ప్రభుత్వం 2023 అక్టోబర్ 31 నుంచి ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ జీవో జారీచేయడం భూ యాజమానులకు ఆందోళన కలిగించింది. అలాగే.. చట్టంలోనే సెక్షన్ - 28కి అనుగుణంగా ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేస్తూ దానికి ఛైర్‌పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ గతేడాది ప్రభుత్వం జీవో జారీచేసింది.

# దుర్గమ్మ సేవలో ప్రముఖులు

**ఇంద్రకీలాద్రి, జూన్ 11, ప్రభాత'వార్త'** దుర్గమ్మను మంగళవారం తమిళనాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పనీర్ సెల్వం దర్శించుకున్నారు. అలాగే ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

12-5pg10.qxd:12-5pg10.qxd 01/01/01 10:00 AM Page 1



# ఎలిమినేషన్ అంచున పాక్



## క్లిష్ట పరిస్థితుల్లో దాయాది జట్టు

## టి 20లో తలకిందులైన అంచనాలు

## సూపర్ 8 రేసులో భారత్, అమెరికా

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, 9వ షెడ్యూల్ టోర్నీలో దాయాది పాకిస్థాన్ జట్టు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. అంచనాలను తల్లకిందులు చేస్తూ సూపర్ 8 రేసులో వెనుకబడి పోయింది. దీంతో దాదాపు ఎలిమినేషన్ అంచు వరకూ చేరుకుంది. ఈ వరల్డ్ కప్ టోర్నీలో మొత్తం 20 టీములు నాలుగు గ్రూపులుగా తలపడుతున్నాయి. ఆయా గ్రూపుల్లో టాప్ టూ పొజిషన్‌లో నిలిచిన జట్లు సూపర్ 8లోకి అడుగుపెడతాయి. టోర్నీ ప్రారంభంలో గ్రూప్ ఎ లో హేమాహేమీలైన భారత్, పాకిస్థాన్‌లు సూపర్ 8లోకి చేరతాయని అంచనాలు వేశారు. అయితే ఇప్పుడా అంచనాలన్నీ తల్లకిందులయ్యాయి. ఇండియాతో ఇటీవల జరిగిన మ్యాచ్‌లో పాక్ ఓడడంతో సూపర్ 8 అవశాం క్లిష్టం చేసుకుంది. ఇదే సమయంలో క్రికెట్‌పై పట్టు లేని అమెరికా వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి భారత్‌తో పాటు, సూపర్ 8 రేసులోకి చేరుకుంది. అనుకోని పరిస్థితుల్లో మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ పాక్ గెలిచినా ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇక గ్రూప్ ఎ లో సూపర్ 8కు అవకాశాలను చూస్తే పాకిస్థాన్ ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలు అందుకుంటేనే పాక్‌కు సూపర్ 8కు అవకాశాలు ఉంటాయి. ఈ నెల 11న కెనడా, 16న ఐర్లాండ్‌తో పాక్ ఆడుతోంది. ఈ రెంటిలోనూ గెలిస్తే పాక్ ఖాతాలో 4 పాయింట్లు చేరి సూపర్ 8కి చేరుకునే వీలుంది. ఏ ఒక్కటి ఓడినా ఎలిమినేట్ అవుతుంది. కాగా ఇండియా వరుసగా ఐర్లాండ్, పాకిస్థాన్‌పై రెండు మ్యాచ్‌లోనూ నెగ్గింది. ఇప్పటికే భారత్ 4 పాయింట్లతో మెరుగైన రన్ రేట్ 1.455తో గ్రూప్ ఎ లో టాప్ పొజిషన్‌లో ఉంది. సూపర్ 8కి చేరాంటే భారత్‌కు ఒక్క విజయం చాలు. ఈ నెల 12న అమెరికా, 15న కెనడాతో తలపడనుంది. వీటిలో ఏ ఒక్కటి నెగ్గనా సరిపోతుంది. రెంటిలోనూ నెగ్గితే గ్రూప్ ఎ లో టాప్ పొజిషన్‌లో ఉంటుంది. కాగా ఇప్పటి వరకూ అమెరికా రెండు విజయాలు అందుకుంది. బలమైన పాకిస్థాన్‌ను ఓడించి సంచలనం సృష్టించింది. ప్రస్తుతం 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత్‌తో 12న, 14న ఐర్లాండ్‌తో ఆడనుంది. కానీ మరో సారి సంచలనం చేస్తే సూపర్ 8కి చేరుతుంది. అలాగే తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన ఐర్లాండ్‌కు సూపర్ 8కి చేరుకునే అవకాశాలు తక్కువ. ఐర్లాండ్‌కు ఉన్న ఈ కొద్ది అవకాశం కూడా మూడు జట్ల మీద ఆధారపడి ఉన్నాయి. అమెరికా, కెనడా, పాకిస్థాన్‌ను దాటి ఐర్లాండ్ సూపర్ 8లోకి వచ్చే ఛాన్స్ అరుదనే చెప్పవచ్చు. ఈ నెల 14న అమెరికా, 16న పాకిస్థాన్‌తో ఐర్లాండ్ తలపడనుంది. ఈ మ్యాచ్‌ల్లో ఒక్కటి ఓడినా టోర్నీ నుండి బయటకు వెళ్లాల్సిందే. ఇక మొదటి మ్యాచ్‌లో అమెరికాతో ఓడిన కెనడా, రెండో మ్యాచ్ ఐర్లాండ్‌పై అద్భుత విజయం అందుకుంది. పాయింట్ల పట్టికలో ఒక విజయం, 2 పాయింట్లతో కెనడా మూడవ స్థానంలో ఉంది. ఈ నెల 11న పాకిస్థాన్, 15న భారత్‌తో పోటీ పడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో కెనడా మళ్లీ సంచలనం చేస్తే తప్ప విజయం దక్కే అవకాశం లేదు. కెనడా ఒక్క మ్యాచ్ గెలిచినా సూపర్ 8 రేసు మరింత ఆసక్తికరంగా మారుతుంది.

ఆట



## భారత్ టెన్నిస్ స్టార్‌కు కెరీర్ బెస్ట్ ర్యాంకు

**ఢిల్లీ:** కెరీర్ బెస్టు ర్యాంకును భారత్ టెన్నిస్ యువ సంచలనం సుమిత్ నాగల్ సాధించాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) తాజాగా ప్రకటించిన ర్యాంకులలో సుమిత్ 18 స్థానాలు ఎగబాకి 713 ఏటీపీ పాయింట్లతో 77వ ర్యాంకుకు చరాడు. జర్మనీ వేదికగా ముగి సిన హీల్‌బ్రోన్ నెకర్‌కప్ ఛాలెంజర్ ఈవెంట్‌లో టైటిల్ నెగ్గడంతో సుమిత్ ర్యాంకు మెరుగు పడింది. దీంతో అతడు రాబోయే పారిస్ ఒలింపిక్స్‌లో సింగిల్స్ విభాగంలో భారత్ తరపున పాల్గొనేందుకు కోటాను దక్కించుకున్నట్లయింది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ నెగ్గిన ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్ నొవాక్ జొకోవిచ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానం దక్కించుకున్నాడు. 1973 నుండి ఏటీపీ ర్యాంకులు మొదలుకాగా, ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ రికార్డులకెక్కాడు. భారత్‌కు చెందిన అల్కారజ్ 2వ ర్యాంక్‌కు ఎగబాకగా, తర్వాతి స్థానాల్లో జోకో, జ్వెరెఫ్ ఉన్నాయి. మహిళల సింగిల్స్‌లో ఇగా స్వియాటెక్ నంబవర్ వన్ ర్యాంకులో కొనసాగుతోంది.

## భారత్ అథ్లెట్ గుల్వీర్ సింగ్ సరికొత్త జాతీయ రికార్డు




**ఢిల్లీ:** భారత్ యువ అథ్లెట్ గుల్వీర్ సింగ్ సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. గత ఏడాది హాంగ్జో ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత్ అథ్లెట్ గుల్వీర్ సింగ్ 5000 మీటర్ల రేసులో మరోసారి రికార్డు నెలకొల్పాడు. అమెరికా వేదికగా జరుగుతున్న పోర్ట్‌లండ్ ట్రాక్ ఫెస్టివల్‌లో ఈ ఉత్తరప్రదేశ్ యువకుడు గుల్వీర్ సింగ్ 13 నిముషాల 18.32 సెకన్లలో పరుగును పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచాడు. ఇదే సమయంలో దీంతో పాటు, నేషనల్ రికార్డునూ బ్రేక్ చేశాడు. గతంలో ఈ ఘనత అవిశాశ్ సాబ్లె 13 నిముషాల 19.30 సెకన్ల పేరిట ఉండేది. పోర్ట్‌లండ్ ఈవెంట్‌లో అమెరికా అథ్లెట్ డైలన్ జాకబ్స్ 13 నిముషాల 18.8 సెకన్లతో అగ్రస్తానం దక్కించుకోగా, బారత్‌కు చెందిన కార్తీక్ కుమార్ 17వ స్థానంలో నిలిచాడు.

# భారత్ గడ్డపై హాకీ వరల్డ్ కప్



**ఢిల్లీ:** భారత్ గడ్డపై త్వరలో హాకీ విశ్వ సమరం జరగనుంది. ప్రతిష్టాత్మాక ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పురుషుల జూనియర్ వరల్డ్ కప్ టోర్నీకి ఇండియా ఆతిథ్యమివ్వనుంది. ఈ మెగా టోర్నీ నిర్వహణకు సంబంధించిన హక్కులను భారత్‌కు అప్పగిస్తూ అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో 2025 డిసెంబరులో ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ పురుషుల జూనియర్ వరల్డ్ కప్ టోర్నీ షురూ కానుంది. ఈ సారి రికార్డు స్థాయిలో టైటిల్ కోసం ఏకంగా 24 జట్లు పోటీ పడుతున్నాయి. గత ఏడాది మలేషియా 2024 హాకీ వరల్డ్ కప్ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చింది. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఈ టోర్నీలో జర్మనీ విజేతగా నిలిచింది. గతంలో మూడు సార్లు ఇండియాలో ఈ టోర్నీ జరిగింది. 2013, 2016, 2021లో భారత్ ఈ పోటీలకు ఆతిథ్యం ఇచ్చింది. కాగా దీనిపై మంగళవారం భారత్ హాకీ ఫెడరేషన్ అధ్యక్షుడు దిలీప్ టర్కీ స్పందిస్తూ వచ్చే ఏడాది జరిగే హాకీ వరల్డ్ కప్ టోర్నీ భారత్‌లో నిర్వహించేందుకు అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ నిర్ణయించిదని తెలిపారు. ప్రపంచ హాకీలో భారత్ పురోగతికి ఈ ప్రతిష్టాత్మక టోర్నీ కొలమానం కానుందన్నాడు. అంతేకాకుండా హాకీ అభివృద్ధి కోసం ఫెడరేషన్ పడుతున్న తాపత్రయం భావి తరాలకు తెలియనుందని చెప్పారు.

## ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షూటర్ సురభికి రజతం



**ఢిల్లీ:** సురేంద్ర సింగ్ స్మారక జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షూటర్ సురభి భరద్వాజ్ రజత పతకంతో మెరిసింది. భోపాల్ వేదికగా జరిగిన జాతీయ షూటింగ్ పోటీల్లో మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో సురభి 621.8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. అయితే రాజస్థాన్ షూటర్ మణిని కౌశిక్ 621.9 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని దక్కించుకోగా, కేవలం ఒకే ఒక్క పాయింట్ తేడాతో సురభి పసిడి పతకాన్ని చేజార్చుకుంది. మరోవైపు మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్‌లో సురభి 425.9 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి నిరాశ పరిచింది. ఈ విభాగంలో ప్రియ 461.4 పాయింట్లు, మాణిని 448.6 పాయింట్లతో పతకాలను కైవసం చేసుకున్నారు.

# సెన్సెక్స్ డౌన్..నిఫ్టీ అప్!

### లాభపడిన మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలు

**ముంబై జూన్ 11:** దేశీయ స్టాక్‌మార్కెట్లు వారంలో రెండోరోజు మందగమనంతో ముగిసాయి. నిఫ్టీ 23,300 స్థాయికి దిగువన ముగిసింది. మీడియా ఆయిల్ గ్యాస్ రియాల్టీ స్టాక్స్‌కు లాభాలు కలిగితే ఎఫ్ఎంసిజి, ఫార్మా, ప్రైవేటు బ్యాంకు షేర్లు క్షీణించాయి. స్టాక్ గణాంకాలనుచూస్తే ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 33.49 పాయింట్లు క్షీణించి 76,456.59 పాయింట్ల వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచి 5.65 పాయింట్లు పెరిగి 23,264.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 0.74శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.95శాతం పెరిగాయి. రెండు సూచీలు కూడా రెండువారాల గరిష్టాన్ని నమోదు చేసాయి. మార్కెట్‌పరంగా బిఎస్ఇలో 2475 షేర్లు పెరిగాయి. 1388 షేర్లు క్షీణించగా మరో 106 కంపెనీల షేర్లు స్థిరంగా కనిపించాయి. ఈవారంలో విడుదలయిన ఐపిఒ నీట్రావెన్యూస్ టెక్నాలజీకి భారీ స్పందన వచ్చింది. 7.16 రెట్లు కొనుగోళ్లుజరిగినట్లు స్టాక్ గణాంకాలు చెపుతున్నాయి. ముందురోజు ప్రారంభించిన బిడ్డింగ్ బుధవారం ముగుస్తోంది. ఐపిఒ ఇష్యూ ధరను 88 నుంచి 93 రూపాయలుగా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు 161 ఈక్విటీషేర్లు ఆపై గుణిజాల్లో కొనుగోలు చేసుకోవచ్చు. నిఫ్టీలో మీడియా సూచి 1.83శాతం పెరిగింది. నజారా టెక్నాలజీస్ 5.17శాతం, సన్‌టివి నెట్‌వర్క్ 3.55శాతం, హాత్‌వే కేబుల్ డేటా కామ్ 3.39శాతం, పివిఆర్ ఐనాక్స్ 2.64శాతం, టిప్స్ ఇండస్ట్రీస్ 2.14శాతం, డిష్‌టివి ఇండియా 2.01శాతం, టివి18 0.61 శాతం, నెట్‌వర్క్ 18 మీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ 0.28శాతం, జీ ఎంటర్‌ప్రైజెస్ 0.23శాతం సరేగామా ఇండియా 0.01శాతం చొప్పున పెరిగాయి. కీలకమైన స్టాక్స్ ఎస్‌బై 0.34శాతం పెరిగింది. మహీంద్ర కంపెనీ 0.82శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 0.11శాతం, రైల్ వికాస్ నిగమ్ 4.28శాతం చొప్పున పెరిగాయి. రైల్‌టెల్ కార్పొరేషన్ 8.89 శాతం పెరిగింది. 11.23 కోట్ల మేర వర్క్ ఆర్డర్ వచ్చిందని ప్రకటించడంతో షేర్లు పెరిగాయి. ట్రాన్స్ ఫార్మర్స్, రెక్టిఫయర్స్ ఐదు శాతం ఎగువన ముగిసాయి.



సుజ్లాన్ ఎనర్జీ 1.79శాతం, పిటిసి ఇండస్ట్రీస్ 3.83శాతం, ఎన్ఎల్‌సి ఇండియా 1.50శాతం చొప్పున ముగిసింది. 9.95శాతం ఎన్బీసిసి పెరిగింది. యూరోపియన్ మార్కెట్లు క్షీణిస్తే ఆసియామార్కెట్లు దిగువస్థాయిలోనే ముగిసాయి. ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలపై ఇన్వెస్టర్లు వేచిచూసేధోరణి అనుసరించారు. ఫెడ్ తన వడ్డీ రేట్ల నిర్ణయాలను 12వ తేదీ విడుదలచేయనున్నది. వాల్‌స్ట్రీట్ కొద్దిగా లాభాల్లోనే ముగిసింది. ఎస్అండ్‌పి 500 నాస్‌డాక్ రికార్డు స్థాయిలోముగిసాయి. డౌజోన్స్ సానుకూలంగా 0.2 శాతం పెరిగింది. ఎస్అండ్‌పి 500 0.3శాతం పెరిగాయి.

# అనిల్ అంబానీ షేర్ల ర్యాలీ..

**ముంబై, జూన్ 11:** దివాలా తీసిన బిలియనీర్, అంబానీ సోదరుడు అనిల్‌కు మంచిరోజులు రావడంతో ఆయన కంపెనీలు కూడా ఇన్వెస్టర్లలో కొత్త ఆశలు చిగురింపచేస్తున్నాయి. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా అనిల్ అంబానీకి చెందిన అనేక కంపెనీలు తుఫాన్ రాబడులను అందిస్తున్నాయి. రిలయన్స్ పవర్ షేర్లు మంగళవారం దాదాపు 7శాతం పెరిగి రూ.28 స్థాయికి చేరాయి. దీనికి ముందు కాలంలో పవర్ కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.1 నుంచి రూ.28 కి పెరిగాయి. రిలయన్స్ పవర్ షేర్లు యేడాది గరిష్టస్థాయి రూ.34.35గా ఉండగా, యేడాది కనిష్ట స్థాయి ధర రూ.13.80గా ఉంది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లు భారీ పతనం తర్వాత గత 4యేళ్లలో మల్టీబ్యాగర్ రిటర్న్‌నసై ఇచ్చింది. రిలయన్స్ షేర్లు మార్చి 27, 2020న రూ.1.13 వద్ద ఉండగా, జూన్ 11, 2024న కంపెనీ షేర్లు రూ.28కి చేరుకున్నాయి. రిలయన్స్ పవర్ షేర్లు కేవలం 4 సంవత్సరాల వ్యవధిలో పెట్టుబడిదారులకు 2300శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. ఎవరైనా ఇన్వెస్టర్ మార్చి 27, 2020న రిలయన్స్ పవర్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం దానివిలువ రూ.24.77 లక్షలుగా ఉండేది. జూన్ 12, 2023న రిలయన్స్ పవర్ షేర్లు రూ.15.85 వద్ద ఉన్నాయి. జూన్ 11, 2024న కంపెనీ షేర్లు రూ.28కి చేరుకున్నాయి. అలాగే గత నెలల్లో రిలయన్స్ పవర్ షేర్లు దాదాపు 40శాతం పెరిగాయి. మార్చి 13, 2024న కంపెనీ షేర్లు రూ. 20.38 వద్ద ఉన్నాయి. జూన్ 11, 2024న షేర్లు రూ.28 కి చేరుకున్నాయి. సోమవారం నాటు కంపెనీ షేర్లు రూ.26.07 వద్ద ముగిసాయి. రిలయన్స్ పవర్ షేర్లు గత కొన్ని సంవత్సరాల్లో 2300శాతం కంటే ఎక్కువ రాబడిని ఇన్వెస్టర్లకు అందించింది. ఈ




# ఓపెన్‌ఏఐతో ఆపిల్ టైఅప్

**వాషింగ్టన్, జూన్ 11:** ప్రపంచ నం.1 కంపెనీ ఆపిల్ తన ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి చాట్‌బాట్‌ను వినియోగించేందుకు ఓపెన్‌ఏఐతో ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించింది. సోమవారం కాలిఫోర్నియాలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన వరల్డ్‌వైడ్ డెవలపర్ కాన్ఫరెన్స్ 2024లో ఈ మేరకు తమ భాగస్వామ్యాన్ని వెల్లడించింది. ఈ యేడాది చివరి వరకు ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి అందుబాటులోకి వస్తుందని తెలిపింది. ఎలాంటి లాగిన్ వివరాలు అవసరం లేకుండానే ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవచ్చని పేర్కొంది. మైక్రోసాఫ్ట్ పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసిన ఓపెన్‌ఏఐతో ఆపిల్ ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించిన కాసేపటికే ఆపిల్ షేర్లు పుంజుకున్నాయి. కానీ ఈ కాన్ఫరెన్స్‌లో మరిన్ని జనరేటివ్ ఏఐలకు సంబంధించిన ప్రకటనలు వస్తాయని ఆశించిన దీర్ఘకాల పెట్టుబడిదారులకు నిరాశకలిగించింది. దాంతో సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి ఆపిల్ షేర్లు రెండు శాతం నష్టపోయాయి. డెవలపర్ కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆపిల్ విజన్ ప్రో మిక్స్‌డ్-రియాలిటీ హెడ్‌సెట్, ఐఒఎస్18




ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఆవిష్కరించింది. రియాలిటీ హెడ్‌సెట్, ఐఒఎస్ 18 ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఆవిష్కరించింది. రియాలిటీ హెడ్‌సెట్ విజన్ ప్రోను చైనా, జపాన్‌తో సహా మో ఎనిమిది దేశాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. 'సిరి'లోనూ కొన్ని మార్పులు తీసుకొచ్చినట్లు ఆపిల్ పేర్కొంది. అన్ని ఆపిల్ సూట్ యాప్స్‌లో 'ఆపిల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)'ను తీసుకురానున్నట్లు తెలిపింది.

# బెల్‌కాన్ కాగ్నిజెంట్ పరం!

**వాషింగ్టన్, జూన్ 11:** ప్రముఖ ఐటి కంపెనీ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ కార్పొరేషన్ సిన్సినాటి, ఒహియోకు చెందిన ఇంజినీరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సర్వీస్ ప్రొవైడర్ 'బెల్‌కాన్'ను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. కాగ్నిజెంట్ కంపెనీ ఇప్పుడు బెల్‌కాన్‌ను 1.3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు తెలిసింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం సుమారు రూ.10,800 కోట్లు. కాగ్నిజెంట్ ఈ కంపెనీని కొనుగోలు చేసిన తర్వాత తన పరిధిని మరింత విస్తరించనుంది. ఇక బెల్‌కాన్ విషయానికి వస్తే, ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా సుమారు 60 కంటే ఎక్కువ దేశాల్లో తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఇందులో ఏకంగా 10వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. జనరల్ మోటార్స్, రోల్స్ రాయిస్, బోయింగ్, అమెరికా నేవీ, నాసా వంటి సంస్థలకు ఈ కంపెనీ సేవలు అందిస్తోంది. కంపెనీ విక్రయానికి సంబంధించిన అధికారిక ప్రకటనను బెల్‌కాన్ అధికారికంగా ప్రకటించలేదు.



# వాణిజ్యం

# 50% పెరిగిన ఉల్లి ధర..

**ముంబై, జూన్ 11:** దేశంలో ఎన్నికల ముగిశాయి. కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి గంటలు కూడా గడవకముందే సామాన్యులకు ఉల్లి కన్నీరు పెట్టిస్తోంది. ఇప్పటికే పప్పు ఉప్పుల ధరలతో సతమతమవుతున్న వారు కూరగాయలు, ఉల్లి వంటి నిత్యావసరాలను కూడా కొనలేని పరిస్థితులు కొనసాగుతున్నాయి. తాజాగా ఉల్లి ధరలు పెరగడంతో హోటళ్లలో తినడం కూడా ఖరీదుగా మారిపోతోంది. వాస్తవానికి మహారాష్ట్రంలోని లాసల్‌గావ్ మార్కెట్‌లో ఉల్లి టోకు ధర సగటున 30శాతం నుంచి 50శాతం వరకు పెరగడం తో దేశంలో భారీగా ధరల పెరుగుదల కొనసాగుతోంది. గిరాకీ, సరఫరా మధ్య అంతరం పెరగడమే ధరల పెరుగుదలకు కారణమని భావిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో అవసరానికి అనుగుణంగా ఉల్లి సరఫరా కావడం లేదు. ఇటీవలి రోజుల్లో ఉల్లి ధరలు 30 నుంచి 50శాతం పెరిగాయి. లాసల్‌గావ్ మండిలో సగటు ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.2130గా పలికింది. జూన్ 15 నాటికి ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.2,250 వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మండీలకు ఉల్లి రాక తగ్గడంతో ధరలపై ప్రభావం పడింది. ఒకవైపు ఖరీఫ్ సాగుతో రైతులు బిజీ బిజీగా ఉండగా, మరోవైపు ఉల్లి ఎగుమతిపై నిషేధం ఎత్తివేత కోసం కూడా ఎదురుచూస్తున్నారు. దీంతో గత 4 రోజులుగా ధరలపై ప్రభావంపడింది. ఎన్నికలు ముగిసిన తర్వాత ముంబైలో టమాటా, ఉల్లిపాయలు, బంగాళదుంపల ధరలు పెరగడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన వేడి, అకాల వర్షాల కారణంగా ఈ పంటకు భారీ నష్టం వాటిల్లడం పెరుగుదలకు దారితీసింది.



# సూపర్ సోలార్ ఐపిఒ..

**ముంబై, జూన్ 11:** మోడీ ప్రభుత్వందేశంలో సోలార్ విద్యుత్, గృహాలకు సోలార్ విద్యుత్ అందించడంపై దృష్టిసారించడంతో ఈ రంగంలోని కంపెనీలపై ప్రజల దృష్టి మళ్లుతోంది. సోలార్ కంపెనీ జిపి ఎకో సొల్యూషన్స్ ఇండియా జూన్ 14 నుంచి జూన్ 19 వరకు ఈ ఇష్యూలో జూన్ 13న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడుతుంది. తాజా ఐపిఒలో ఒక్కో షేరుకు ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.90 నుంచి రూ.94గా నిర్ణయించింది. ఒక్కో షేరు ఫేస్ వాల్యూ రూ.10గా కంపెనీ నిర్ణయించింది. నోయిడాకు చెందిన ఈ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్టుబడిదారుల కోసం కంపెనీ లాట్ పరిమాణాన్ని 1,200 ఈక్విటీ షేర్లుగా నిర్ణయించింది. కార్పొరేట్ కేపిటల్‌వెంచర్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉంది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవలినెలల్లో క్రియేటివ్‌గ్రాఫిక్స్, ట్రస్ట్ ఫిన్‌టెక్, ఆల్పెక్స్ సోలార్, అస్కోనెట్ టెక్నాలజీస్, రాకింగ్‌డీల్స్, ఎక్స్‌సెంట్ మైక్రోసెల్, ఒరియానా పవర్, ద్రోణాచార్య, క్రేయాన్ అడ్వర్టైజింగ్‌లతో సహా విజయవంతమైన ఎస్ఎంఇ ఐపిఒలను పూర్తి చేసింది. నోయిడాకు చెందిన ఈ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్టుబడిదారుల కోసం కంపెనీలాట్ పరిమాణాన్ని 1,200 ఈక్విటీ షేర్లుగా నిర్ణయించింది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉంది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవలి నెలల్లో క్రియేటివ్ గ్రాఫిక్స్, ట్రస్ట్ ఫిన్‌టెక్, ఆల్పెక్స్ సోలార్, అస్కోనెట్ టెక్నాలజీస్, రాకింగ్ డీల్స్, ఎక్స్‌సెంట్ మైక్రో సెల్, ఒరియానా పవర్, ద్రోణాచార్య, క్రేయాన్ అడ్వర్టైజింగ్‌లతో సహా ఎస్ఎంఇ ఐపిఒలను పూర్తిచేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14



మంగళవారం రాత్రి ఉండవల్లిలో కేంద్ర మంత్రి అమిత్‌కు స్వాగతం పలికిన టిడిపి అధ్యక్షుడు, పక్కటన అమిత్‌షా, నడ్డాలతో చంద్రబాబు, లోకేష్ కుటుంబ సభ్యులు

## కేంద్ర కమ్యూనికేషన్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులను కలిసిన పెమ్మసాని

గుంటూరు క్రైమ్,జూన్ 11,ప్రభాతవార్త : బాబు ప్రమాణ స్వీకారం తర్వాత కేంద్ర సహాయ మంత్రిగా పెమ్మసాని బాధ్యతల స్వీకరణ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం కేంద్ర సహాయ మంత్రిగా పూర్తిస్థాయిలో బాధ్యతలు తీసుకుంటా అని గ్రామీణ



అభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ,గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి,కమ్యూనికేషన్ స్ కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య ఎం.సింధియాను ఢిల్లీలో డాక్టర్ పెమ్మసాని విడివిడిగా మంగళవారం కలిశారు.తమను కలిసేందుకు వచ్చిన పెమ్మసాని ని ఇరువురు కేంద్ర మంత్రులు ఆత్మీకంగా ఆహ్వానించారు.కేంద్ర మంత్రులకు పుష్పగుచ్ఛం ఇచ్చిన తర్వాత పెమ్మసాని దుశ్శాలువాతో చిరు సత్కారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ ఇరువురు నాయకులను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ సమస్యలపై త్వరలోనే పూర్తి వివరాలు అందజేస్తానని అలాగే గ్రామీణాభివద్ధితో పాటు కమ్యూనికేషన్స్,గుంటూరు పార్లమెంట్ పురోగతి దిశగా పనిచేస్తానని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బుధవారం జరగబోయే చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం తాను పూర్తిస్థాయిలో కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రులకు పెమ్మసాని వివరించారు.ఈ కార్యక్రమంలో పెమ్మసానితో పాటు ఆయన సతీమణి డాక్టర్ పెమ్మసాని శ్రీరత్న కూడా ఉన్నారు.

## సీఎం చంద్రబాబుకు అవగాహన ఓటర్ల చైతన్యసభ సభ్యులు అభినందన

గుంటూరు కల్చరల్,జూన్ 10,ప్రభాతవార్త : ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ప్రజల ఆకాంక్ష నెరవేరిందని ఆయన ప్రమాణ స్వీకారం సందర్భంగా అవగాహన ఓటర్ల చైతన్యసభ బృంద సభ్యులు అభినందనలు తెలిపారు.ప్రమాణ స్వీకారం చేయనున్న కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ ఓటర్ల చైతన్యసభ బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ పాలకుడిగా ఉంతో అనుభవం ఉన్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందనటంలో సందేహం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమరావతి నిర్మాణం,పోలవరం ప్రాజెక్టు పూర్తికావడం సాధ్యం చేయడం జరుగుతుందన్నారు.విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సాధించినది నిస్సందేహంగా ఘన విజయమని రాజకీయ పండితుల అంచనాలకు మించిపోయి 164సీట్లు గెలుచుకోవడం అసాధారణమైన విషయమన్నారు.కార్యక్రమంలో విశ్లేషకులు,సింగరయ్య,మల్లేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.







## చెత్తపన్ను, ట్రూ అప్ చార్జీలు తీసేయాలి

గుంటూరు కల్చరల్,జూన్ 10,ప్రభాతవార్త : గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం ఇళ్ళనుండి సేకరించే చెత్తకు పన్ను వేసిందని,ట్రూఅప్ చార్జీల పేరిట విద్యుత్ భారాలు మోపిందని ఈ విధానాల పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమై తమ కోపాన్ని ఓట్ల రూపంలో తెలియజేశారన్నారు. అధికారంలోనికి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వెంటనే ఈరెండు భారాల నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.ఎప్పుడో ఐదేళ్ళ క్రితం వినియోగించిన విద్యుత్‌కు బకాయి ఉందంటూ విద్యుత్ వినియోగదారుడు ఉపయోగించిన దానికంటే రెండు, మూడు రెట్లు అదనంగా వసూలు చేశారని,ఇందనం సర్‌చార్జీ, సర్దుబాటు,డిస్కమ్ చార్జీలంటూ ముద్దుపేరు పెట్టి మరీ వసూలు చేశారని అవగాహన సంస్థ ఆరోపించింది.పేద,మధ్యతరగతి వాసులు సమయం వచ్చినప్పుడు తమ ఆగ్రహం వెలిబుచ్చుతామని వేచి యుండి కసితో ఓటేసి ప్రభుత్వాన్ని మార్చుకున్నారని ఈ ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు.

## మెట్ట పంటలు కళ కళ

కొల్లిపర,ప్రభాతవార్త: నిన్న మొన్నటి వరకు వేసవి వడగాల్పులకు మెట్ట పంటలు తన రూపం కోల్పోయాయి.గత వారంరోజుల నుంచి వర్షపు జల్లులు పడుతూ ఉండటంతో మెట్టపైర్లు అయిన కంద,అరటి మొక్కలు ఊపిరి అందుకుని కళకళలాడుతున్నాయి.దీంతో రైతులు ఆనందం వ్యక్తం పరుస్తున్నారు.మండలంలో ఈ సంవత్సరం కంద,అరటి పంటలు ఎక్కువగా సాగుచేసేందుకు



మొగ్గుచూపారు.గత ఏడాది అరటి పంటకు మంచి ధరలు రాకపోయినప్పటికీ మిగతా పంటలకన్నా కొంతలో కొంత అరటిసాగు మేలని రైతులు ఎక్కువగా ఈ పంటపై దృష్టిసారించారు.అదే విధంగా కొందరికి కంద పంట కూడా మంచి దిగుబడులు,ధరలు దక్కాయి.దీంతో రైతులు ఈ పంటలపై



దృష్టిసారించారు.మండలంలో ఎక్కువగా హనుమాన్‌పాలెం,దావులూరుపాలెం, కొల్లిపర,బొమ్మువానిపాలెం, తూములూరు,కొల్లిపర,పిడపర్తిపాలెం,మున్నంగి,వల్లభాపురం వంటి గ్రామాలలో ఈ పంటలు సాగుబడిలో ఉన్నాయి.

**కూరగాయ పంటల సాగుకు శ్రీకారం చుట్టిన రైతులు:**

మండలంలోని అన్నవరం,దావులూరుపాలెం గ్రామాలలో రైతులు వాతావరణం అనుకూలంగా ఉండటంతో కూరగాయలసాగుకు శ్రీకారం చుట్టారు.నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి విత్తనాలు నాటేందుకు సిద్ధం అయ్యారు.అన్నవరం పంటపొలాలలో అయితే బెండ,కాకర,బీరలు,పొట్లకాయల విత్తనాలు నాటుతున్నారు.వంగతోటలు సాగుకు ముందుగా పోసిన నారుమడిలో నుంచి నారుపీకి దావులూరుపాలెం,అన్నవరం,పిడపర్తిపాలెం,మున్నంగి,వల్లభాపురం పంట పొలాల్లో నాటుతున్నారు.

## డాక్టర్ మనోహరంను సత్కరించిన గణేష్‌యూత్

తెనాలి, జూన్ 11 (ప్రభాతవార్త) : తెనాలి నియోజకవర్గంలో కూటమి విజయానికి అనూహ్యంగా పనిచేసిన కార్యకర్తలు, అభిమానులు తమ ఆనందాన్ని చాటుకుంటూ మంగళవారం స్ధానిక కొత్తపేటలోని ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ నివాసంలో డాక్టర్ మనోహరంను దుశ్శాలువతో, గజమాలతో ఘనంగా సత్కరించారు. అంగలకుదురు గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి ఈ



సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తెనాలి నియోజకవర్గంలో ప్రజలు గత అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు కసిగా ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించారని ఈ వినూత్న విజయం వెనుక పార్టీ శ్రేణులతో పాటుగా డాక్టర్ మనోహరం ప్రతి గ్రామంలో పర్యటించి రానున్న రోజుల్లో మెరుగైన పాలనకు కూటమి ప్రకటించిన సంక్షేమ పధకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో తమందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగలకురు ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, పంచుమర్తి భాస్కరరావు, శంకర్‌నాయక్, మహేష్‌నాయక్, బిట్రా యుగంధర్, బత్తుల శ్రీనివాసరావు, ఎలీషా, కుంచాల అంకరావు, హనుమంతరావు, అనీల్, వెంకట్రావు, వెంకటేష్, చిన్ని, శ్రీను గణేష్‌యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రివర్స్ పిఆర్సీ పొందిన ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్లకు ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాలి

గుంటూరు విద్య,జూన్ 10,ప్రభాతవార్త : 2020లో రివర్స్ పిఆర్సీ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఏపి జిఈఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరారు.ఏపిజీఈఏ గుంటూరు జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ 2020పిఆర్సీ లో ఉద్యోగులకు




ప్రభుత్వం మోసపూరిత హామీ వలన ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లు అందరూ ఆర్థికంగా నష్టపోయారని,తిరిగి ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి కాబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగ లోకానికి ఒక ఇంక్రిమెంట్ ఉద్యోగులకు ఇచ్చి మనోభావాలను గుర్తించాలని కోరారు.గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ లోకాన్ని ఉద్యోగ సంఘాల నాయకులను ఇబ్బంది పెట్టి,మోసపూరిత హామీలు ఇవ్వడం వలన ఈరోజు చంద్రబాబు మరల కావాలని ఉద్యోగులు కోరుకున్నారని ఆయన తెలిపారు.కనుక కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగులకు మంచి పీఆర్సి,ఐఆర్,డిఏ మరియు పెండింగ్ బకాయిలను విడుదల చేసి ఉద్యోగులను ప్రాధాన్యత వర్గంగా గుర్తించాలని కోరారు.సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చాంద్‌భాషా జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదరి ్శ కరీముల్లా షాఖాదరి నగర శాఖ ఆర్గనైజింగ్ కార్యదరి ్శ పెద్దరత్తయ్య,నగర కోశాధికారి మువ్వా శ్రీనివాసరావు,జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం తిలకించడానికి ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు

గుంటూరు నగరపాలక సంస్థ,జూన్ 10,ప్రభాతవార్త : రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రజలు తిలకించేందుకు గుంటూరు నగరంలో 14ప్రాంతాల్లో ఎల్ఈడి స్క్రీన్‌లు ఏర్పాటు చేశామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.రాష్ట్రముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కేసరపల్లి వద్ద ఉదయం 11.27గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారని,ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నగర ప్రజలు తిలకించడానికి వీలుగా గుంటూరు నగరంలోని ప్రధాన కూడళ్ళు బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ సర్కిల్,బారాహి మాం పంజా సెంటర్,పొన్నురురోడ్డులోని తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద,మాయాబజార్ సెంటర్, పాతగుంటూరు ఆంజనేయస్వామి గుడివద్ద,హిమనీ సెంటర్,ఏటుకూరు రోడ్డు లోని శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయం వద్ద,నాజ్‌సెంటర్,డొంకరోడ్డులోని ఓంకారం గుడివద్ద, ఎన్టీఆర్ స్టేడియం,శ్రీనివాసరావుపేటలోని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద,గుజ్జనగుండ్ల సెంటర్,అమరావతి రోడ్డు,మిర్చి యార్డువద్ద ఎల్ఈడి స్క్రీన్‌లు ఏర్పాటుచేశామని తెలిపారు.అలాగే నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం,గాంధీ పార్కులను విద్యుద్దీపాలతో అలంకరణ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## ఈ ఏపిసెట్ ఫలితాల్లో ఆర్క్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య,జూన్ 10,ప్రభాతవార్త : ఈ ఏపి సెట్ ఫలితాల్లో ఆర్క్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటు ఇంజనీరింగ్ ఫలితాల్లోను అటు ఫార్మసీ,అగ్రికల్చర్ ఫలితాల్లోను విశేషమైన ప్రతిభను కనబరిచి అత్యుత్తమ ర్యాంకులను కైవశం చేసుకున్నారని కళాశాల డైరెక్టర్లు అనిల్‌కుమార్,వాసుబాబు,డీన్ శ్రీనివాస్‌లు తెలిపారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన



విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు.ఇంజనీరింగ్ విభాగంలో వెయ్యిలోపు ర్యాంకుల సాధించిన విద్యార్థులు ఇద్దరు ఉన్నారని 500లోపు ర్యాంకుల సాధించిన విద్యార్థులు 14మంది ఉన్నారని,10వేల లోపు ర్యాంకుల సాధించిన విద్యార్థులు 32మంది ఉన్నారని తెలిపారు.15వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 65మంది ఉన్నారని,20వేల లోపుర్యాంకులు సాధించిన విద్యార్థులు 90మంది ఉన్నారని పేర్కొన్నారు.బైపిసీ విభాగంలోని ఫార్మసీ అగ్రికల్చర్‌లో అత్యుత్తమ ర్యాంకు 22అని తెలిపారు.500లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు నల్గురు ఉన్నారని వెయ్యిలోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 8మంది ఉన్నారని 5వేల లోపు ర్యాంకుల సాధించిన విద్యార్థులు 35మంది ఉన్నారని,10వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 80మంది ఉన్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.






2ND BUN GNT BZ1.qxd:12-6Pg3exHMNWJQE.qxd 01/01/01 10:11 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




అమరావతి fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 133 పేజీలు: 16 వెల: 6.50



12-6pg7exHMNWJQE.qxd:12-6pg7exHMNWJQE.qxd 01/01/01 10:28 AM Page 1



# నీట్‌లో మెరిసిన రైతు బిడ్డ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ముఖేష్ చౌదరి



**బాలాయపల్లి, జూన్ 11, ప్రభాతవార్త** మండలంలోని వెంగమాంబపురం గ్రామంలో ఓ సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన వడ్లపూడి మురళి నాయుడు, బేబీ సరళ దంపతుల రెండవ కుమారుడు వడ్లపూడి ముఖేష్ చౌదరి నీట్ 2024 ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. 720/720 మార్కులు సాధించడంతో విద్యార్థి ముకేష్ చౌదరిని శ్రీ చైతన్య విజయవాడలో డైరెక్టర్ సుష్మ, టెక్నో స్కూల్స్ డైరెక్టర్ సీమలు, సిబ్బంది అభినందించారు. జాతీయ స్థాయి నీట్ 2024లో రాయలసీమకి వన్నె తెచ్చిన బాలాయపల్లి మండలం వెంగమాంబపురం నీట్ విద్యార్థి ముఖేష్ చౌదరి, వారి తల్లిదండ్రులను శ్రీ చైతన్య డైరెక్టర్లు సుష్మ, సీమలు, సిబ్బంది అభినందించారు. నగదు ప్రోత్సహకాలు అందజేశారు. తల్లిదండ్రులు ముఖేష్ చౌదరి శ్రీ చైతన్య గోశాలలోని శ్రీ వైభవి క్యాంపస్ నుండి నీట్ కోచింగ్ తీసుకుని అగస్థానంలో మెరిసి జాతీయ స్థాయిలో నిలిచారన్నారు. ర్యాంకర్ ముఖేష్ మాట్లా డుతూ న్యూరాలజీ డాక్టర్గా స్థిరపడి పేదలకు సేవలందించలన్నదే తన లక్ష్యమని అన్నారు. ఢిల్లీలో ఎయిమ్స్‌లో కోర్సు పూర్తి చేస్తానని ముఖేష్ తెలిపారు. తెలంగాణ ఎంసెట్‌లో సైతం రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు కారణమని విద్యార్థి తెలిపారు. గ్రామంలో ఆనందం వెల్లి విరిసింది.

## సిఎంగా చంద్రబాబు పదవీ స్వీకార ప్రమాణం నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ దీపాలవెలుగులు

**అమరావతి, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం ఉదయం 11.27 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలమేరకు పండుగ వాతావరణం ప్రతిబింభించేలా గుంటూరుజిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాను విద్యుత్ దీపాలతో అలకరించారు.. జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, నగర పాలక సంస్థ కార్యాలయం, గాంధీపార్కుతోపాటు వివిధ శాఖల కార్యాలయాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటుతో వెలుగులు కాంతులీనుతున్నాయి. అదేవిధంగా కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని ఐటి పార్కు సమీపంలో జరిగే సిఎం ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలందరూ చూసేందుకు వీలుగా జిల్లాలోని ముఖ్యకూడళ్లు, మునిసిపల్‌కార్పొరేషన్,

పురపాలక సంఘాల్లోని ముఖ్యకూడళ్లు, కళా ్యణ మండపాల్లో ఏర్పాటు చేశారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలు వీక్షించేందుకు ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేశారు.

## జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి అమెరికా వాసుల అలంకారాలు ముత్యాలు పొదిగిన చీర,కవచం,కిరిటాలు



**శ్రీకాళహస్తి జూన్ 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారికి మంగళవారం అమెరికా వాసులు అందించినఅలంకరణ వస్తువులతో అలంకరించారు. పంచ భూత లింగాల్లో వాయు లింగేశ్వ రుడు స్వయంభువుగా వెలసిన శ్రీ కా ళ హ స్తీ శ్వ రా ల య ం లో నిర్వహిస్తున్న పలు పథకాలకు భక్తుల నుంచి భూరి విరాళాలు అందుతున్నాయి. ఈనేపథ్యంలో విదేశాల్లో స్థిరపడ్డ భక్తుల నుంచి విశేష సంఖ్యలో విరాళాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో బూస్టర్ అమెరికాలో స్థిరపడ్డ ఐకా రవి, గాయిత్రి దంపతులు అమ్మవారికి మొక్కు తీర్చుకొనుటకు ఐదు నెలల క్రితం ముత్యాలు పొదిగిన చీర, కిరీటం, కరవచం, వడ్డాణం, హస్తం, పాదాలు తయారు చేయించి అందించారు. దానిని సీనియర్ వేదపండితులు చంద్రశేఖర్ స్వామి దంపతుల ద్వారా ఆలయానికి అందించారు. ఐదునెలల క్రితం ఆలయానికి అందించిన విరాళాన్ని తాము వచ్చినపుడు అలంకరించాలని కోరారు. ఈ మేరకు మంగళవారం వారు రాగా అలంకరింపజేసారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తికి చెందిన దంపతులు అమెరికాలో స్థిరపడ్డారని వారిని అభ్యర్థింగా వారు విలువైన కానుకను అందించారన్నారు. వాటిని మంగళవారం అలంకరించామన్నారు. అమెరికా వాసుల కానుకలను అమ్మవారిని ముస్తాబు చేయగా చూడటానికి వేయికళ్ళు అయినా చాలవన్నట్లు మారింది. అమ్మవారికి కోట్ల విలువైన వజ్రకిరిటాలు, చీర, హస్తాలు ఉన్నాయి. శుక్ర, మంగళవారాల్లో వాటితో ముస్తాబు చేస్తున్నారు. దాంతో ప్రత్యేకత సంతరించుకుంటుంది. మ ంగళవారం నాటి కార్యక్రమాల్లో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, కాణిపాకం మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ మోహన్‌రెడ్డి, ఎఇఒ సతీష్‌మాలిక్, దేవస్థానం అభిషేక గురుకుల్స్ సాధని రాజేష్ గురుకుల్, స్థాని సురేష్ గురుకుల్, దాతల కుటుంబసభ్యులు శ్రీకాంత్, శ్రీధర్, రవి, దేవ స్థానంకు చెందిన సుదర్శనం రెడ్డి, కామేశ్వర రావు కంఠా ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

## సిద్దిపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు వర్సెస్ కమిషనర్ కొనసాగుతున్న కోల్డ్‌వార్

### సెలవుపై వెళ్లిన కమిషనర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిల మధ్య కోల్డ్ వార్ నడుస్తుందని తెలుస్తుంది. సోమవారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో వేదికపై చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణిలు కూర్చున్నారు. తీర ఏమైందో ఎమో కానీ వేదికపై కూర్చున్న మున్సిపల్ కమిషనర్ ప్రొటోకాల్ ప్రకారం వేదికపై కూర్చోవద్దని కిందికి దిగి అధికారులతో పాటు కూర్చోవాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు పట్టుబట్టినట్లు తెలుస్తుంది. వేదికపై దిగి రాకుంటే అవసరమైతే సమావేశాన్ని బహిష్కరిస్తాని ఒక దశలో కౌన్సిలర్లు హెచ్చరించడంతో చేసేదేమిలేక మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి వేదికపై నుంచి దిగి అధికారుల ముందు కుర్చీ వేసుకొని కూర్చున్నారు. సర్వసభ్య సమావేశం నిర్వహించే సమయంలో వేదికపై చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు కమిషనర్ సైతం కూర్చుంటారని బిఆర్ఎస్ కౌన్సిలర్లు కొత్త సంప్రదాయానికి తెరలేపు తున్నారని ఇది సరికాదని కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్లు మండిపడుతున్నారు. మహిళ కమిషనర్ అనే బిఆర్ఎస్ కౌన్సిలర్లు చిన్న చూపు చూస్తూ సమావేశ మందిరంలో వేదికపై నుంచి కిందికి రప్పించారని ఆరోపిస్తున్నారు. మహిళ కమిషనర్‌ను అవమాన పర్చడం బిఆర్ఎస్ కౌన్సిలర్లక తగదని కాంగ్రెస్, బిజెపి కౌన్సిలర్లు మరి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించగా తాము మున్సిపల్ మహిళ కమిషనర్‌ను అవమానించలేదని బిఆర్ఎస్ కౌన్సిలర్లు సైతం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. ఇది ఇలా ఉండగా బిఆర్ఎస్ కౌన్సిలర్లు మాత్రం టౌన్‌ప్లానింగ్‌లో జరుగుతున్న అవినీతి, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యంపై తదితర సమస్యలపై ప్రశ్నిస్తే కమిషనర్ సమాధానం చెప్పడం లేదని అంటున్నారు. అలాగే వార్డుల్లో నెలకొన్న ప్రజల సమస్యలు విన్నవిస్తే పట్టించుకోవడం లేదని ఎధైనా పనిపై ఫోన్ చేస్తే ఫోన్ లేపడం లేదని వాపోతున్నారు. కాగా నిబంధనల ప్రకారం నడుచుకుంటే కొందరు కౌన్సిలర్లకు నచ్చడం లేదని మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో అధికారుల ముందే తనను కావాలనే అవమాన పర్చేలా వ్యవహారించన్న అవేదనతో కమిషనర్ సెలవుపై వెళ్లినట్లు తెలుస్తుంది. ఏది ఎమైనా బిఆర్ఎస్ కౌన్సిలర్లు, కమిషనర్ మధ్య నెలకొన్న కోల్డ్ వార్ ఎంత వరకు కొనసాగుతుందో వేచి చూద్దాం మరి.

### మల్టీజోన్-2లో 11 మంది సిఐల బదలీ

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియడంతో పోలీసు శాఖలో బదలీలు మొదలయ్యాయి. మల్టీ జోన్-2లో 11 మంది ఇన్‌స్పెక్టర్లను బదలీ చేస్తూ ఐజి రంగనాథ్ మంగళవాకం ఆదేశాలు జారీచేశారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఇన్‌స్పెక్టర్లకు ఈ బదలీలలో మార్పులు చేశారు. బదలీ అయ్యింది 11 మందే అయినా కొందరికి ప్రాధాన్యత కలిగినచోట, మరికొందరికి లూప్‌లైన్‌లో పోస్టింగ్ ఇచ్చారు. ఇంకొందరిని ఆయా జిల్లాల కమిషనరేట్లతోపాటు జిల్లాలకు బదలీ చేశారు.



విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు

## దాడులకు తెగబడుతూ అరాచకాలకు పాల్పడుతున్న వైఎస్సార్సీ : టిడిపి

### - దాడులు చేస్తూ నిందలు మోపుతున్న పరాజితులు

**జగ్గయ్యపేట, జూన్ 11, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై దాడులకు తెగబడుతూ అరాచకాలకు పాల్పడుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ టిడిపి వారే దాడులు చేస్తున్నారని ఆరోపించటం హాస్యాస్పదంగా ఉన్నదని మాజీ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఇలాంటి నిందలు మోపటం సిగ్గుచేటని టిడిపి నాయకులు వడ్లమూడి రాంబాబు, కట్టా వెంకటనరసింహారావు, జిల్లేపల్లి సుధీర్‌బాబు అన్నారు. దాడులు చేస్తూ నిందలు మోపుతున్న పరాజితుల మాటలను ఎవ్వరూ నమ్మాల్సిన పనిలేదని, ఉదయభాను చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని టిడిపి నాయకులు అనా న్నరు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట అసెంబ్లీ విజేత శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో దాడులకు పాల్పడుతున్నది ఎవరనేది ప్రజలను అడిగితే తెలిసిపోతుందన్నారు. వత్సవాయి మండలం డబ్బాకుపల్లి గ్రామంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పోలింగ్ బూతులోకి చొచ్చుకొనివచ్చి టిడిపి వారిపై దాడిచేసి రక్తం కళ్ళచూశారన్నారు. టిడిపి దిమ్మెలకు రంగులు పులిమి వైఎస్ఆర్‌సిపి నాయకుని పేరు రాసి తమ పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీశారని, దాడులకు పాల్పడుతూ రౌడీమూకలను ప్రోత్సహిస్తున్న వారికి తగిన బుద్ధిచెపుతామని హెచ్చరించారు. బండిపాలెంలో టిడిపి కార్యకర్తపై, గౌరవరం పెట్రోల్‌బంక్ యజమానిపై దాడిచేసింది ఎవరి ప్రశ్నించారు. ఓడిపోయి వారం కూడా కాకముందే ప్రతిదాడులు చేస్తామంటూ ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రకటనలు చేయటం సామినేని ఉదయభానుకు తగదని హితవు పలికారు. పెనుగంచిప్రోలు మండలంలో ఎన్ని దాడులు జరిగాయో గ్రామాలకు వెళ్ళి విచారిస్తే తెలిసిపోతుందన్నారు. అనిగండ్లపాడు గ్రామ సర్పంచ్ భర్త బ్రహ్మం కర్రలతో టిడిపి కార్యకర్తలపై చేసిన దాడికి సంబంధించిన వీడియో చూపించారన్నారు.

## ముందుకు నడిపించండి: తప్పుచేస్తే ఫీడ్‌బ్యాక్ ఇవ్వండి

### - నాకోసం నిలబడ్డ కార్యకర్తలు, నాయకులను జీవితాంతం గుర్తుంచుకుంటా: చంద్రబాబు

**అమరావతి, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా... మీరు ఓట్లు వేశారు..మమ్మల్ని గెలిపించారు.. ఓటు వేశాక మీ బాధ్యత తీరిపోయిదని అనుకోకుండా నిత్యం మమ్మల్ని ఆశీర్వదించి ముందుకు నడపాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.. మొన్నటి ఎన్నికల్లో ప్రతి పోలింగ్ స్టేషన్ జనంతో నిండి ఉండి రాత్రి 2 వరకు క్యూలో ఉండి ఓట్లు వేశారని అన్నారు.. నన్ను నడిపించండి... తప్పు చేస్తే ఫీడ్‌బ్యాక్ ఇవ్వండి అని అన్నారు. కలిసి ముందుకు సాగి రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందామని అన్నారు. ప్రపంచంలో 2047 నాటికి మనదేశం మొదటిస్థానంలో ఉంటుందన్నారు. తెలుగు జాతి ప్రపంచంలో నెంబర్1గా ఉండాలనేది నా కల అని చంద్రబాబు అన్నారు. సంపాదనలో తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని, నిర్దిష్టమైన సమయంలోనే ఎపిని నెంబర్1గా చేసుకుందామని అన్నారు. నన్ను జైల్లో పెట్టినపుడు బయటకు రావటానికి 53 రోజులు పట్టిందని, అక్కడ ఏం చేస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు. నాకోసం నిలబడ్డ కార్యకర్తలు, నాయకులను జీవితాంతం గుర్తుపెట్టుకుంటానని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏపి ఎప్ సెట్-2024 ఫలితాల్లో ఇంజనీరింగ్, అగ్రి, ఫార్మాలో శ్రీచైతన్య విద్యార్థుల విజయభేరి




ఇంజనీరింగ్‌లో స్టేట్ టాప్ 100లోపు 55 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్తః మంగళవారం విడుదలైన ఆంధ్రప్రదేశ్ ఎప్ సెట్-2024 ఫలితాల్లో ఇంజనీరింగ్‌లోనూ, మెడికల్‌లోనూ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి ఎప్పటిలాగే రికార్డ్స్ క్రియేట్ చేసింది శ్రీచైతన్య. అగ్రి, ఫార్మాలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తోపాటు టాప్10లోపు 9 ర్యాంకులు, ఇంజనీరింగ్ స్టేట్4వ ర్యాంక్, 7వ ర్యాంక్, 8వ ర్యాంక్‌తోపాటు టాప్10లోపు 3 ర్యాంకులు శ్రీచైతన్యయే సాధించి ఎప్‌సెట్‌లో ఎప్పటికీ శ్రీచైతన్యదే ఆధిపత్యం అని మరోసారి నిరూపించింది. అగ్రి, ఫార్మాలో ఎల్లు శ్రీశాంత్ రెడ్డి ఫస్ట్ ర్యాంక్, పూల దివ్య తేజ 2వ ర్యాంక్, వడ్డపూడి ముకేష్ చౌదరి 3వ ర్యాంక్, పేర సాత్విక్ 4వ ర్యాంక్, అలూర్ ప్రణీత 5వ ర్యాంక్, గట్టు భానుతేజ సాయి 6వ ర్యాంక్, పి నిహారికా రెడ్డి 7వ ర్యాంక్, శంబంగి అనోఅభిరాం 8వ ర్యాంక్, శరగడం పావని 9వ ర్యాంక్‌ను.. ఇంజనీరింగ్‌లో స్టేట్ 4వ ర్యాంక్ పలగిరి సతీష్ రెడ్డి, 7వ ర్యాంక్‌ను గొల్ల లేఖహర్ష, 8వ ర్యాంక్‌ను పుట్టి కుశాల్ కుమార్‌లు అత్యుత్తమ ర్యాంకులను సాధించింది శ్రీచైతన్య విద్యార్థులే ఉండటం విశేషం. అగ్రి, ఫార్మాలో టాప్10లోపు 9 ర్యాంకులు, 100లోపు 50 ర్యాంకులు, ఇంజనీరింగ్‌లో టాప్10లోపు 3 ర్యాంకులు, 100 లోపు 55 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులు సాధించి అటు ఇంజనీరింగ్‌లోనూ, ఇటు అగ్రి, మెడికల్‌లోనైనా శ్రీచైతన్యకి పోటీ లేదని నిరూపించారు. టాప్ ర్యాంకులు సాధించిన వారిలో అత్యధిక విద్యార్థులు శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు కావడం విశేషం. గత 39 ఏళ్లుగా ఇంజనీరింగ్‌లోనైనా, మెడికల్‌లోనైనా అత్యధిక టాప్ ర్యాంకులు, మార్కులు సాధించిన ఘనత ఒక్క శ్రీచైతన్యదే. ఈ అత్యుత్తమ ఫలితాల వెనుక శ్రీచైతన్య సృష్టించిన అనితర సాధ్యమైన ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్నల్ టెస్ట్ పేపర్లు, స్టూడెంట్ టీచర్ వన్ టు వన్ అడాప్షన్ సిస్టమ్‌తో తాము అందిస్తున్న రాజీలేని శిక్షణేనని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. పోటీ పరీక్ష ఏదైనా, విధానాలు ఎలా మారినా నంబర్-1గా నిలిచేది తమ విద్యార్థులేనని 2023 ఏడాదిలో మా విద్యార్థులు సాధించిన హ్యాట్రిక్ విజయాలు మరువకముందే ఇటీవల విడుదలైన ఐఐటీ-జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్-2024, నీట్-2024లో నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకునానరని .. తమ విజయ పరంపర ఇదే విధంగా కొనసాగిస్తారుని ధీమా వ్యక్తం చేశారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులను, అధ్యాపకబృందాన్ని ఈ సందర్భంగా సుష్మ అభినందించారు.

## మంత్రి వర్గంలో పయ్యావుల, సత్యకుమార్‌కు ఛాన్స్?, ఆశల పల్లకిలో పలువురు ఎమ్మెల్యేలు

**అనంతపురం, జూన్ 11 ప్రభాతవార్త బ్యూరో** :రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో బాబు కేబినెట్‌లో ఉమ్మడి అనంతపురం జిలా ్ల నుంచి ఎవరు ఉంటారన్నది అంతు బట్టడం లేదు. మంత్రుల పేర్లు బయటకు రాకుండా పార్టీ ముఖ్యులు గుట్టుగా ఉంచారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఆరేడు మంది పేర్లు బలంగా వినిపిస్తున్నప్పటికీ విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు టిడిపి సీనియర్ నేత ఎంఎల్ఏ పయ్యావుల కేశవ్ (ఉరవకొండ) బిజెపి జాతీయ కార్యదర్శి, ఎంఎల్ఏ సత్యకుమార్ ( ధర్మవరం)లను మంత్రి వర్గంలోకి తీసుకునే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సమాచారం. ఎంఎల్ఏ పయ్యావుల కేశవ్, ఎంఎల్ఏ సత్యకుమార్ కుటుంబ సభ్యులు కూడా విజయవాడకు చేరుకున్నట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరి ఎంఎల్ఏలకు పార్టీ ముఖ్యుడు సమాచారం ఇచ్చి వుంటారని టిడిపి వర్గాల భోగట్టా. దాదాపు వీరిద్దరే మంత్రివర్గంలోకి తీసుకునేందుకు అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పార్టీ వర్గాల భోగట్ట. ఉరవకొండ ఎంఎల్ఏ పయ్యావుల కేశవ్ ఎంబిఏ చదివారు. దివంగత నేత నందమూరి తారక రామారావు పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చారు. 1994 నుంచి 2024 వరకు ఉరవకొండ నుంచి టిడిపి తరపున ఎ ంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేశారు. 1994, 2004, 2009, 2019, 2024లో టిడిపి తరపున ఎంఎల్ఏగా గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ అభ్యర్థి వై.శివరామిరెడ్డి చేతిలో, 2014లో వైసీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి చేతిలో పయ్యావుల కేశవ్ ఓడిపోయారు. 2015లో స్థానిక సంస్థల కోటాలో పయ్యావుల కేశవ్ ఎంఎల్సీగా ఎన్నికై శాసన మండలిలో చీఫ్ విప్‌గా పని చేశారు. వైసీపీ హయాంలో పిఏసి చైర్మన్‌గా కేశవ్ పనిచేశారు. ఉరవకొండ చరిత్రలో అత్యధిక సార్లు ఎంఎల్ఏగా గెలుపొద్దిన వ్యక్తిగా కేశవ్‌కు రికార్డు ఉంది. పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉంటూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను మొన్నటి వరకూ ఉన్న వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కీలకంగా పనిచేసిన పయ్యావుల కేశవ్‌ను తాజా తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రివర్గంలో పయ్యావుల కేశవ్‌కు చోటు కల్పించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే అధికారికంగా కే శవ్ పేరును ప్రకటించాల్సి వుంది. ఇదే విధంగా ధర్మవరం నియోజకవర్గం నుంచి బిజెపి ఎంఎల్ఏగా ఎన్నికైన సత్యకుమార్‌ను కూడాచంద్రబాబు కేబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బిజెపి జాతీయ కార్యదర్శిగా ఉంటూ పలు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉంటూ బిజెపి బలోపేతానికి ఎంతో కృషి చేశారని పార్టీకి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మంత్రివర్గంలోకి సత్యకుమార్‌ను తీసుకునే ఛాన్స్ మెండుగా ఉన్నాయి. బిజెపి సీనియర్ నేత దేశ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు బిజెపి రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసిన రోజుల్లో వెంకయ్య నాయుడుకు వ్యక్తి గత సహాయకుడిగా సత్యకుమార్ పనిచేశారు. వెంకయ్య నాయుడు బిజెపి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఓఎస్‌డి స్పెషలాఫీసర్‌గా పనిచేశారు. ఒక ప్రైవేటు వ్యక్తిని కేంద్ర మంత్రికి ఓఎస్‌డిగా నియమించడం అప్పట్లో విశేషంగా చెప్పుకున్నారు. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతి అయ్యేవరకూ ఆయన వద్ద కీలకంగా సత్యకుమార్ విధులు నిరర్వహించి ఆ తరువాత బిజెపి ముఖ్యనేత అమిత్‌షా ఆశీస్సులతో బిజెపి జాతీయ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ వచ్చారు. వెంకయ్య నాయుడు మరదలు కుమార్తెనే సత్యకుమార్ వివాహం చేసుకున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ధర్మవరం టికెట్ చేజిక్కించుకోవడం, ఎంఎల్ఏగా గెలవడం సంచలనంగా చెప్పవచ్చు. చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడే కూటమి ప్రభుత్వంలో బిజెపి పార్టీ తరపున ఇద్దరికి ఛాన్స్ ఉండే అవకాశముందని అందులో సత్యకుమార్‌ను కూడా కేబినెనల్‌లోకి తీసుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

## రవాణా శాఖలో రెవెన్యూ పెంపునకు చర్యలు తీసుకోండి

### స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలు నిర్వహించాలి
### రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి
### రవాణా శాఖపై ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** రవాణా శాఖలో చట్టానికి లోబడి రెవెన్యూ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచిం చారు. త్రైమాసిక టాక్స్ వసూలుకు సంబంధించి తక్కువగా నమోదు చేసిన వివిధ జిల్లాల అధికారులు తమ పనితీరు మెరుగుపర్చుకోవాలని పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ సచి వాలయంలో రవాణా శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారులు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు, ఆర్టీవోలు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖకు ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడుతూ రవాణా శాఖలో వంద శాతం పన్ను వసూలు చేసిన జిల్లా అధికారులను అభినందించారు. సమావేశానికి రాని అధికారులకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ భవనాల్లో నడుస్తున్న రవాణా శాఖ కార్యాలయాలకు కావాల్సిన సొంత భవనాల కోసం ల్యాండ్ సర్చ్ చేయాలనీ, సీఎం రేవంత్‌తో చర్చించి సొంత భవనాల సమస్యను పరిష్కరించుకుందామని వెల్లడించారు. అధికారులు రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలనీ, అయితే, విచక్షణా రహితంగా వేధింపుల వల్ల కాకుండా చట్ట ప్రకారమే వ్యవహరించాలని స్పష్టం చేశారు. జిల్లాల్లో విధిగా వాహనాలు తనిఖీ చేయాలనీ, ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లు పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు భద్రతపై రవాణా శాఖ అన్ని స్కూల్లు, కాలేజీల్లో రోడ్డు సేఫ్టీ అవగాహన కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు ఉంటేనే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలని సూచించారు. ప్రతీ స్కూల్ బస్సును తనిఖీ చేయాలనీ, కచ్చితంగా ఫిట్నెస్ ఉంటేనే రోడ్డు ఎక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్డు భద్రతపై రవాణా శాఖ అధికారులు జిల్లాలలో కలెక్టర్ ప్రాభవిక వ్యక్తులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలనీ, వారం రోజుల పాటు స్కూల్‌లు, కాలేజీల్లో ఈ కార్యక్రమాలు అమలు చేయాలని తెలిపారు. ప్రతీ విద్యార్థికి భద్రతపై కనీస అవగాహన ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థికీ రోడ్డు భద్రతపై కనీస అవగాహన ఉండేలా చూసుకోవాలన్నారు. స్కూల్ బస్సుకి సంబంధించి డ్రైవర్, క్లీనర్, బస్సు సమయాలు తెలిపే విధంగా ప్రతీ పాఠశాల యాజమాన్యం స్కూల్ బస్ యాప్‌లో అప్డేట్ చేస్తే పూర్తి సమాచారం తల్లిదండ్రులకు ప్రమాదాలు నివారించేందుకు ఆస్కారం ఉంటుందని పలువురు అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పాటు గతంలో కారు డోర్లకు బ్లాక్ ఫిలిం గ్లాస్ ఉన్న వాటిపై విధిగా తనిఖీలు నిర్వహిం చాలన్నారు. చెక్ పోస్టులను ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత బలపరిస్తే అవినీతికి ఆస్కారం లేకుండా ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. సీజ్ అయిన వాహనాలకు సంబంధించి పాలసీలో ఉన్న విధంగా వ్యవహరించాలనీ, వాహనాలను బద్రపరిచే ప్రదేశాలపై జిల్లా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్, రిజిస్ట్రేషన్ విషయంలో అవినీతికి ఆస్కారం లేకుండా డీసెంట్రలైజ్ చేస్తే ఎలా ఉంటుందనే అంశంపై అధ్యయనం చేయాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర బోయి, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రసాద్, జేటీసీలు ప్రవీణ్, రమేశ్, మమత పాల్గొన్నారు.



మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### మంత్రి పొన్నంను కలిసిన ఎంపి చామల, ఎమ్మెల్యే శ్రీగణేశ్

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సచివాలయంలో భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరినీ మంత్రి పొన్నం అభినందించారు.

12-6pg3 BZ-GNT FINAL.qxd:12-6pg4.qxd 01/01/01 7:13 AM Page 1





వార్త

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది. యుద్ధానికి అది తనవంతు సాయం చేసిందా లేదా అనేది చూడాలి.

-విండ్సర్

# సూత్రధారులే మూలం

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజమనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార రాజకీయ బలం ఉన్నవారుతప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారాన్ని నియంత్రించడంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలు ఉన్నాయి. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. ఇటీవల కాలంలో చెన్నై, ముంబాయి, బెంగళూరు, తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో తరచుగా మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. వాటి విలువ యేడాదికి వెయ్యి కోట్లకుపైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మధ్య ఒకసారి కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాల అంచనా. మొన్న బెంగళూరులో ఒక రేవ్‌పార్టీలో పాల్గొన్నవారిలో అధికశాతం మాదకద్రవ్యాలు సేవించిన వారేనని దర్యాప్తులో బయటపడింది. దాదాపు వందమందికిపైగా అక్కడ రేవ్ పార్టీలు చేసుకుంటున్నా పోలీసులు కానీ, నిఘా విభాగం కానీ పసిగట్టలేకపోయాయి. అర్థరాత్రి మత్తు మైకంలో వారు సృష్టించిన శబ్దాల హోరుతో ఆ ప్రాంతమంతా తల్లడిల్లింది. దీంతో ఆ ప్రాంతంలో కాలనీవాసులు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు వచ్చి అక్కడ పరిస్థితి చూసి విస్తుపోయి పైఅధికారులకు సమాచారం ఇచ్చారు. దాదాపు మహిళలతో కలిపి వందమందికిపైగా పాల్గొన్నవారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి పరీక్షలు చేయిస్తే మత్తుసేవించినట్లు బయటపడింది. అందులో ఒక సినీ నటికూడా ఉండడంతో ఆమెనుకూడా అదుపులోకి తీసుకున్నారు. విమానాశ్రయాల్లోపట్టుబడుతున్నది కానీ, ఇలా రేవ్‌పార్టీలతో బయటకు వస్తున్నది కానీ అధికారుల తనిఖీల్లో పట్టుబడుతున్నాయే తప్ప ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవి కావు. ఇంత జరుగుతున్నా కొన్నిసార్లు పట్టుబడి జైళ్లకు వెళ్లినా ఈ రవాణా మాత్రం ఆగడం లేదు. మొన్న ఆ మధ్య ఇద్దరు మహిళలు సూట్‌కేస్‌లో రహస్యంగా వైర్‌బండిళ్ల మాటున తరలించే ప్రయత్నం చేశారు. ఆహారముసుగులో మత్తు పదార్థాలు పంపిణీ చేస్తున్న బాగోతం అసొంలో వెలుగు చూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హర్యానా, తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ముంబాయి మహానగరం కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించకతప్పడం లేదు. ఇక గంజాయిసాగు అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగు చేస్తున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసంచేస్తున్నా మళ్లీ యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, రైతుకూలీలు ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అత్యంత విలువైన మాదకద్రవ్యాల వ్యాపారంలో కూడా పట్టుబడుతున్నది పాత్రధారులే. వారు వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. మాదకద్రవ్యాలు అఫ్ఘానిస్థాన్ నుండి ఆఫ్రికా మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా భారత్‌లోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. కొన్ని మాదకద్రవ్యాల ముఠాలు ఈశాన్య భారతంలో వివిధ తీవ్రవాద బృందాలకు నిధులు అందిస్తున్నాయి. ఇది దేశ భద్రతకు అత్యంత ప్రమాదకరంగా మారింది.మొత్తంమీద సరఫరా ముఠాల కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పోలీసులు తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కూడా ఈ మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలంగాణాలో మత్తుపదార్థాల వినియోగం కానీ, రవాణాను కానీ ఉక్కుపాదంతో అణచివేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నారు. ఆచరణలో ఆ పరిస్థితులు కన్పించడం లేదు. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకిందనీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది.ఈ జాడ్యం ఇలా విస్తరించడం మానవజాతికే అత్యంత ప్రమాదకరం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాల్సిన తరుణమిది. అన్నింటికంటే ముఖ్యంగా దర్యాప్తులో జరుగుతున్న జాప్యం, సాక్ష్యాల సేకరణలో లోపం తదితర కారణాలతో అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. దీంతో చట్టమన్నా, సంబంధిత అధికారులన్నా భయభక్తులు లేకుండాపోతున్నాయి. చట్టానికి మరింత పదును పెట్టాల్సిన సమయమిది. పట్టుబడుతున్న పాత్రధారులు కాకుండా సూత్రధారులను కూడా వెలికితీయాలి. అప్పటివరకు ఇవి ఆగే పరిస్థితులు కన్పించడం లేదు. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా యువతపై తీవ్ర ప్రభావం చూపి నేర ప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు.



సోక్రటీస్

ఏదైనా పనిలో లీనమైనప్పుడు, ప్రపంచంలోని ఏ విషయమూ నీలో చొరబడకూడదు.



చార్లెస్ కింగ్స్‌లే

## ప్రజావాక్కు



### చెరువు భూముల రీసర్వే జరగాలి!

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గతఅయిదు సంవత్సరాలుగా చెరువులు,కుంటలు ప్రభుత్వ పెద్దలసహకారంతో ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. కొన్ని చోట్ల వారి సహకారంతో కూడా ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. మరికొన్ని చోట్ల ఇళ్లస్థలాలకు కూడా కేటాయింపులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. చెరువులు ఆక్రమణలకు గురైతే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా నీటివనరులు లేకుండాపోయే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు అడుగంటి తీవ్ర నీటికొరత ఎదుర్కోవలసిన దుస్థితి దాపురిస్తుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో చెరువు భూముల సమగ్ర సర్వేచేయించి ఆక్రమణలను తొలగించాలి. అంతేకాకుండా చెరువులకు వర్షపు నీరు పారే వాగులు, వంకలను కూడా ఆక్రమణల నుంచి కాపాడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

గత ప్రభుత్వం ద్వారా 6100 బోధనా స్థానాల కోసం జారీ చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ 2024లో చాలాలోపాలు ఉన్నాయి. తక్కువ పోస్టులతో టీచర్స్ నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండానూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల బోధన,శిక్షణా కాలంలో కేవలం నామమాత్రపు భృతిని మాత్రమే పొందవలసిన గత ప్రభుత్వ ఉత్తర్వుల వలన అనేక మంది నిరుద్యోగుల ఆశయాలకు అన్యాయం చేయడం జరిగింది. అనేక ఉపాధ్యాయుల ఉద్యమాలు, పోరాటాల ద్వారా సాధించుకున్నహక్కు ఈ అప్రెంటీస్ విధానాన్ని రద్దుచేయడం. ప్రస్తుతం ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం ఈషరతులను పునఃసమీక్షించి, అప్రెంటిస్ నిబంధనలను రద్దు చేయాలి.

-బడగల సురేష్, శ్రీకాకుళంజిల్లా

### ఉగ్రదాడి పిరికిపంద చర్య

జమ్మూకాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో యాత్రికుల బస్సుపై జరిగిన ఉగ్రదాడిఘటన పిరికి పందచర్య.బస్సు ప్రమాద వార్త ప్రతీ ఒక్కరిని తీవ్రంగాకలచివేసింది. ఈ క్రూరమైన చర్య మానవత్వానికి వ్యతిరేకంగా చేసిననేరం. ఉగ్రవాదులను పూర్తిగా మట్టుబెట్టాలి. ప్రతీ ఒక్కరూ ఈ ఘటనను ఖండించాలి. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో తొలగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రైవేట్ పెత్తనం

పాఠశాలలు తలుపులు తెరిచాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ని సౌకర్యాలు మెరుగుపరిచినా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకే పంపిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉనప్పటికీ ప్రధాన కారణం ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్ ఉంటుంది, ప్రైవేట్ పాఠశాలలో కోచింగ్ ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు లీజర్ ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వాలు మారినప్పుడు ప్రభుత్వ విధానాలు, అత్యంత విధేయత కలిగిన ఉన్నతస్థాయి అధికారుల అత్యాశ,ఉత్తీర్ణత చూపించాలనే నిబంధన, ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థిని విద్యార్థులను రానివ్వకుండా చేస్తున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు ఎక్కువ వర్క్ ఉండేలా ఉపాధ్యాయులకు తక్కువ వరకు ఉండేలాంటి విధానాలు అవసరం. అప్రెంటీస్ విధానం వల్ల డిఎస్సీ 1996 సీనియర్ టీచర్లకు చాలాఅన్యాయం జరిగింది.దాదాపుగా 95 డిఎస్సీ వాళ్లకు మినహా ఎవరికీ పెద్దగా ప్రయోజనం కలగలేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### అగ్నిమాపక కేంద్రాల కొరత

ప్రాణం పోయాల్సిన ఆస్పత్రులు, వినోదాన్ని అందించాల్సిన ప్లేజోన్లు చిన్నారుల ప్రాణాలను బలిగొనడం అత్యంత విషాదకరం. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో తొమ్మిది మంది చిన్నారులతో సహా 28 మంది బూడిద కుప్పగా మారడం, డిఎన్‌ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం బాధాకరం. అదే రోజు ఢిల్లీలోని వివేక్ విహార్‌లోని బాలల ఆస్పత్రిలో ఏడుగురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. 2018 నాటి ఫిక్కి అధ్యయనం ప్రకారం మనదేశంలోని పట్టణప్రాంతాల్లో అవసరమైన అగ్నిమాపక కేంద్రాలకంటే 40 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించాలి

చాలా పార్టీలు ఎన్నికలలో అధికారమే లక్ష్యంగా హామీలు ఇస్తుంటాయి. పైసలు అన్ని పప్పు బెల్లాలుగా పంచుతామని హామీలు గుప్పిస్తాయి. అది తమిళనాడులో మొదలు ఆంధ్రా, తెలంగాణ వరకు విస్తరించిన విషయమే. అయితే అలా కాకుండా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, కెసిఆర్ కిట్ లాంటి పథకాలు అమ్మఒడి లాంటి పథకాలు నిరంతరాయంగా చిరంతరాయంగా ఉండి తీర్చాల్సిన పథకాలు. ఉదాహరణకు కల్యాణలక్ష్మి పథకం వల్ల పేదింటి ఆడబిడ్డ తండ్రికి వేన్నీళ్లలో చన్నీళ్లుగా ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలర e-mail: editpage@vaartha.com

# బాలకార్మిక వ్యవస్థను అంతం చేయడమెలా?

*మారిన కాలానికి అను గుణంగా విద్య నేర్చుకోకపోవడం వలన పనిచేసే రంగంలో నాణ్యతను కోల్పోయి అక్కడినుండి నెట్టబడి నిరుద్యోగులుగా తయారవుతారు. తరువాత వీరికి ఉపాధి దొరకక దొంగలుగా, స్మగ్లర్లుగా, గుండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా తయారయ్యే అవకాశాలుంటాయి. అసంఘటిత రంగంలో పనిచేసే కారణాన్న హక్కులు, కనీస వసతులు మృగ్యమవుతాయి. తేలిగ్గా మోసానికి గురవుతారు. వారికి కష్టానికి తగిన వేతనం లభించదు.శ్రమదోపిడీకి గురవుతారు. సామాజిక భద్రతాచర్యలు వర్తించవు. వేతనాలు అతి తక్కువ. పని పరిస్థితులు భయంకరంగా ఉంటాయి. పేదరికాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, కుటుంబంలో వయోజనులు జీవనోపాధి పొందితే పిల్లలు పనిచేయాల్సిన అవసరం ఉండదు. పని చేసే బాలకార్మికులను గుర్తించి విద్యనందించాలి. చట్టాలను ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీదచర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేక పాఠశాలలు తెరవాలి.*

**డి.జయరామ్**

రష్యా, ఉక్రెయిన్, పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధాల వలన ఆయా దేశాల్లో ఎన్నో పాఠశాలలు మూతపడ్డాయి. ఎంతో మంది స్థానభ్రంశం చెందారు. అధిక సంఖ్యలో పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయారు. వీరందరూ బతుకు తెరువుకు తప్పకుండా ఏదో ఒక పని చేయవలసిందే. వీళ్లందరూ రేపటి బాలకార్మికులే. యుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యం 8.7ని ప్రపంచదేశాలు 2025 సంవత్సరం నాటికి బాలకార్మికుల నిర్మూలన చేయాలని లక్ష్యించింది. కాని ఇవే పరిస్థితులు కొనసాగితే ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అసాధ్యం. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ 2002 సంవత్సరంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జూన్ 12గా నిర్ణయించింది. ఈ సంవత్సరం మన కట్టుబాట్లపై పనిచేద్దాం, బాలకార్మికులను అంతం చేద్దాం' అనే ఇతి వృత్తాన్ని తీసుకున్నారు. ఈరోజు బాలకార్మికులపై అవగాహన పెంచడానికి మార్పుకోసం ఉద్యమానికి, బాలకార్మికులు లేని భవిష్యత్తుకు సహకరించడానికి నిర్ణయాలు తీసుకుంటారు. కొన్ని దేశాలలో ఐదు నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారిని, ఇంకొన్ని దేశాలలో ఐదు నుండి 18సంవత్సరాల మధ్యలో ఉన్న వారిని బాలలుగా పరిగణిస్తారు. బాల్యాన్ని నాశనం చేసే రీతిలో బాలల శారీరక, మానసిక అభివృద్ధికి ఆటంకమై కనీస అక్షరాస్యతను వినోదాన్ని కూడా పొందని వారిని బాలకార్మికులని అంటారు. బాలకార్మిక వ్యవస్థ ఒక భారత దేశానికే పరిమితం కాలేదు.అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బాలకార్మికులు ఉన్నారు.అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం వ్యాప్తంగా 16 కోట్ల బాలకార్మికులున్నారు. వీరిలో 6.3 కోట్లు బాలికలు, 9.7 కోట్లు బాలురు. వీరిలో 7.9 కోట్లు ప్రమాదకరమైన పరిశ్రమలలో పనిచేస్తున్నారు. ప్రపంచంలో వీరు ప్రతీ పది మందిలో తొమ్మిది మంది ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాలలో ఉన్నారు. అత్యధికంగా సబ్‌సహారాన్ ఆఫ్రికా ప్రాంతంలో 8.66కోట్లు నమోదయ్యారు. వీరిలో 70 శాతం వ్యవసాయరంగంలో 20 శాతం సేవారంగంలో, 10శాతం ఇతర పరిశ్రమలలో పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాలకార్మికుల ప్రాబల్యం పట్టణ ప్రాంతాల్లో కంటే మూడు రెట్లు ఎక్కువ. నాడు, నేడు ఎప్పుడైనా ప్రధాన కారణం పేదరికమే. ఈ సమస్య 16, 17వ శతాబ్దాల నాటికే ఉందని చరిత్ర చెబుతుంది. పేద దేశాలలో పేద ప్రజలు వారి పిల్లలను ఆర్థిక అవసరాల కోసం వేరొకరికి అమ్మేసేసారు. కొనుగోలుదారులు పనులు చేయించుకునేవారు.ఇలాంటి బానిసలందరూ బాలకార్మికులే. పారిశ్రామిక విప్లవం తరువాత ఫ్యాక్టరీలలో పెద్దల కంటే తక్కువవేతనానికే పిల్లలు పనులలో కుదరడం వలన వీరి సంఖ్య పెరిగింది. తరువాత కాలంలో అన్నిరంగాల్లో బాలకార్మికులు పెరుగుతూ వచ్చారు. కోవిడ్ అనంతరం పెరిగిన ఆర్థిక అవసరాలు,పాఠశాలలు మూసివేతలు,ఇంటిపెద్దఉపాధి కోల్పోవడం, వ్యాపారంలో నష్టాలు, తల్లిదండ్రులమరణాలు, యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు బాలకార్మిక సంఖ్య వృద్ధికి దోహదపడ్డాయి. 2023సంవత్సరం చివరినాటికి వీరి శాతం పెరుగుతుందని ఐయల్‌ఓ తెలిపింది. నేడు ఎక్కువగా వ్యవసాయరంగం, గృహసంబంధ పనులు, బాణాసంచా, వస్త్ర, బొమ్మలు, గొడుగులు తయారీలోను, గనులు మైనింగ్ లాంటి రంగాలలో అధికంగా ఉన్నారు. ఇంకా వ్యవసాయ,



పాడి, మత్స్య, అటవీ, రిటైల్ రంగాలలో,రెస్టారెంట్, వస్తువులు లోడింగ్, చెత్తఏరుకోవడం, బూట్లు పాలిష్ చేయడం, పారిశ్రామిక యంత్రాల ఆపరేటింగ్‌లో, ఉప్పు,అద్దాలతయారీ పరిశ్రమలలోనూ ఉన్నారు. చైల్డ్‌ట్రాఫికింగ్ వలన అమ్మాయిలు వైశ్యవృత్తులలోకి, అబ్బాయిలను బిచ్చగాళ్లుగా మారుతున్నారు. కొన్నికుటుంబాలలో సంపాదించే వ్యక్తులు తక్కువగానూ, వారి మీద ఆధారపడేవారు ఎక్కువ మంది ఉండడం, చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించడం, రోడ్ల మీద వదిలివేయబడిన పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, తల్లిదండ్రుల నిరక్షరాస్యత, తరచూ పిల్లలతో పనికోసం వలసలు వెళ్లడం, పాఠశాలలు దూరంగా ఉండడం, వ్యవసాయరంగంలో పెద్దలకు సాయంగా పిల్లలను తోడుగా ఉంచుకోవడం మొదలైన కారణాలవలన పిల్లలు బాలకార్మికులుగా తయారవుతున్నారు. పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ కొన్ని హక్కులు ప్రసాదించింది. వీటిని బాలలకు అందచేయడంలో ప్రపంచం విఫలమైంది. హక్కులలో కొన్ని చూసినట్లయితే లింగ, జాతి, మతం, కులం, హోదాలతో సంబంధం లేకుండా అందరికీ విద్యను అందచేయాలి. పిల్లలకు వారికి నచ్చిన రంగంలో చదువుకోవచ్చు. ఇంకా జీవించే హక్కు, ఆర్థిక సామాజిక, పర్యావరణ, అభివృద్ధి హక్కులున్నాయి. కాని ఇవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఇక మన దేశంలో రాజ్యాంగం బాలలకు కొన్ని హక్కులు కల్పించింది. ఆర్టికల్ 14లో సమానత్వం హక్కు, ఆర్టికల్ 15లో వివక్షతను వ్యతిరేకంగా ఉండే హక్కు, ఆర్టికల్ 21లో వ్యక్తిగత జీవించే హక్కు, ఆర్టికల్ 21(ఎ)లో ఆరుసంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ నిర్బంధ ఉచిత విద్యను పొందేహక్కు,ఆర్టికల్ 23లో శ్రమదోపిడీ నుండి రక్షించబడే హక్కు. ఆర్టికల్ 24లో 14 సంవత్సరాల వయసులోపు గల చిన్నపిల్లల చేత పరిశ్రమలలోనూ, గనులలోనూ, ఇతర ప్రమాదభరిత ఉత్పత్తి ప్రక్రియలలోను పనిచేయించరాదని, ఆర్టికల్ 45లో పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం వంటి హక్కులున్నాయి. అలాగే బాలకార్మిక వ్యతిరేక చట్టం 1986లో మనదేశం రూపొందించింది.మనదేశం చాలావరకూ బాలకార్మికులను తగ్గించింది. బాలకార్మికులు ఎక్కువగా ఉండడం వలన ఆయా దేశాల్లో వీరు విద్యకు నోచుకోకపోవడం వలన పేదరికంలోనికి నెట్టబడతారు. సరైన పోషకాహారం లేకపోవడం వలన శారీరకంగానూ, మానసికంగానూ, మేధోపరంగానూ అభివృద్ధి చెందలేరు. ఇవి అనేక వ్యాధులను కలిగిస్తాయి. మారిన కాలానికి అనుగుణంగా విద్య నేర్చుకోకపోవడం వలన పనిచేసే రంగంలో నాణ్యతను కోల్పోయి అక్కడినుండి నెట్టబడి నిరుద్యోగులుగా తయారవుతారు. తరువాత వీరికి ఉపాధి దొరకక దొంగలుగా, స్మగ్లర్లుగా, గుండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా తయారయ్యే అవకాశాలుంటాయి. అసంఘటిత రంగంలో పనిచేసే కారణాన్న హక్కులు, కనీస వసతులు మృగ్యమవుతాయి. తేలిగ్గా మోసానికి గురవుతారు. వారికి కష్టానికి తగిన వేతనం లభించదు.శ్రమదోపిడీకి గురవుతారు. సామాజిక భద్రతాచర్యలు వర్తించవు.వేతనాలు అతి తక్కువ. పని పరిస్థితులు భయంకరంగా ఉంటాయి.పేదరికాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, కుటుంబంలో వయోజనులు జీవనోపాధి పొందితే పిల్లలు పనిచేయాల్సిన అవసరం ఉండదు. పని చేసే బాలకార్మికులను గుర్తించి విద్యనందించాలి. చట్టాలను ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీదచర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేకపాఠశాలలు తెరవాలి.సరైన పోషకాహారం అందేటట్లు చూడాలి.మానసిక వైద్యులచే కౌన్సిలింగ్ ఇప్పించాలి. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ పనిని చేయలేవు. స్వచ్ఛంద సంస్థలు సమాజంలో ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. ఈ అనాగరిక బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలి. ●

# ఢిల్లీలో సామాజికం, గల్లీలో భూస్వామికం!

**బారి అశోక్ యాదవ్**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ప్రచార హస్త్రాలుగా కాంగ్రెస్‌పార్టీ తీసుకున్న రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయం, కులగణన అనేఅంశాలు ఆ పార్టీకి జీవగంజిపోశాయి. దశాబ్దాలుగా ఆదరణకు నోచుకోని వెనుకబడిన కులాల అభ్యున్నతే కాంగ్రెస్‌ని తిరిగి నిలుపగలదని, చారిత్రకంగా వెనుకబడిన కులాలను వారు విస్మరించిన విధానాన్ని సమీక్షించుకోవడంలో తప్పులేదు. వివిధ రాష్ట్రాల్లో అఖిలేష్ యాదవ్, సిద్ధా రామయ్య, స్టాలిన్ లాంటి నాయకుల సహకారాలతోనే వారు ఈ రోజు గౌరవించదగ్గ సీట్లు గెలిచారన్నది వాస్తవం. ఉత్తరప్రదేశ్‌లో మండల్ ఉద్యమ వారసుడు అఖిలేష్ యాదవ్ ధాటికి రాజకీయ ఉద్దండులు ఎవరు తాలలేకపోయారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌లో ఇటువంటి పరిస్థితులు పరిణమిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భిన్న వైఖరిని కనబరుస్తుంది.సామాజిక తెలంగాణ, ప్రజాపాలన పేరుతో ఏర్పడిన ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని కేవలం ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి పరిమితం చేసుకొని వారివారి కుటుంబాలలో సమాన వాటాలు పంచుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మెజారిటీ వర్గపు ప్రజల ప్రాతినిధ్యం లేని ప్రజాప్రభుత్వం నడపడం తెలంగాణ కాంగ్రెస్‌కే సాధ్యమవుతుంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరుతో అగ్రకులాలకే పట్టంకట్టిన పార్టీలు ఎంపి నామినేటెడ్ పదవుల్లో పూర్తిగా విస్మరించి బిసిలను కేవలం ఓట్లేసే యంత్రాలుగానే చూస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూషించిన నాయకులను,అధికారులనే తిరిగి నియమించుకుంటూ ఆరునెలలోనే ప్రజామన్నలను కోల్పోయిందిప్రభుత్వం. ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా భారీ ప్రజాకర్షణ హామీలిచ్చిన కాంగ్రెస్ వాటి అమలులో సతమతమవుతుంది. ఉద్యమకారులకు ప్రభుత్వం లోభాగస్వామ్యం చేస్తామన్న ప్రభు త్వం వారిని గుర్తించడంలోనే విఫలమైంది. ప్రభుత్వ ఏర్పాటులో విద్యార్థి నిరుద్యోగుల పాత్ర ఎనలేనిది. ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రెండులక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న నాయకులు ఇప్పటికీ




కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేకపోవడంవారిప్రభుత్వ ప్రతిష్టకు నిదర్శనం. విద్యావ్యవస్థను పునరుద్ధరిస్తామన్న ప్రభుత్వ నూతన విద్యాసంవత్సరం మొదలవుతున్నా ఇంత వరకు పాఠశాల, ఉన్నత విద్యను పట్టించుకున్న పాపానపోలేదు. రుతుపవనాల ఆగమనంతో గ్రామాలలో వ్యవసాయ పనులుమొదలు పెట్టి సన్న,చిన్నకారు రైతులు పెట్టుబడి సాయానికి ఎదురు చూస్తున్నారు. రైతుభరోసా పేరున యేటా ఎకరానికి 15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ గెలిచాకవస్తున్న రెండో కారుపంటకుకూడా హామీలను అమలుచేసే ఆలోచనచేయట్లేదు. రాష్ట్రంలో 60శాతానికి పైగా ఓట్లు కలిగిన వెనుకబడిన కులాలను ఆకర్షించ దానికికర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య సమక్షంలో కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ని ప్రకటించారు. ఇన్ని రోజులు రాజకీయ అధికార విస్మరణకు గురైన బిసికులాలకు సామాజిక తెలంగాణ నిర్మాణంపేరుతో అధికారంలో భాగస్వాములను చేస్తామన్న హామీలతో ఆశలుచిగురించి కొత్తప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారుప్రజలు. కోరుకోని తెచ్చుకున్న నూతన ప్రభుత్వంలో ఆశించిన హామీలేని ఇంకా ఆచరణకు నోచుకోలేదు. ఎన్నికలముందు కులగణన చేస్తామన్న నాయకులు అధికారమొచ్చాక సాధ్యాసాధ్యా లను పరిశీలించకుండానే కేవలం బిసికులగణన చేస్తామని అసెంబ్లీలో తీర్మానంచేయడం ఆశ్చర్యకరం.అత్యంత వెనుకబడిన కులాలకు మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని బిసికార్పొరేషన్ నుండిపదిలక్షల రుణసౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. స్థానిక సంస్థలతోపాటు ప్రభుత్వసివిల్ కన్‌స్ట్రక్షన్‌లలో మేయింటెనెన్స్ కాంట్రాక్టులలో 42శాతంరిజర్వేషన్లు అమలుచేస్తామన్న ప్రభుత్వం వీటినిఅమలు చేయకుండానే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించి చేతులుదులుపుకునే ప్రయత్నంచేస్తుంది. ఇకనైనా బిసిలు జాగురుకతతో ఉండివారి వాటాకోసం పోరు చేయాలి. ●

# ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకం



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో ఏ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీరాలేదు. గత రెండులోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ స్వయంగాప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించినా ఈ లోక్‌సభ ఎన్నికలలో 240 లోక్‌సభ స్థానాలలో గెలిచి మెజార్టీకి 32 స్థానాల దూరంలో నిలబడిపోయింది. కాబట్టి ఒక దశాబ్దం తర్వాత మరొకసారి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అయింది. 2014, 2019లో కేంద్రంలో ఏర్పాటు అయిన ఎన్డీయే ప్రభుత్వానికి ప్రస్తుతం ఏర్పాటు అవుతున్న ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వానికి స్పష్టమైన తేడా కనిపిస్తుంది. బిజెపికి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీ లేకపోవడం వలన ఎన్డీయే మిత్రపక్షాల సహకారంతో మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కాబట్టి గత రెండు ఎన్డీయే ప్రభుత్వాలకి భిన్నంగా ఈ ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం కనిపిస్తుంది. ఈ లోక్‌సభ ఎన్నికలకు ముందు జాతీయ స్థాయిలో 28 పార్టీలతో ఏర్పాటైన ఇండియా కూటమి కూడా అనూహ్య విజయాలను సాధించి బలమైన పక్షంగా ఎదగడంతో భవిష్యత్తులో దేశ రాజకీయాలలో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. జాతీయ రాజకీయాలలో రెండు బలమైన కూటములు రాజకీయాలను రక్తి కట్టించబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మరొక 32 లోక్‌సభ స్థానాలు అవసరమవుతాయి. అయితే భారతీయ జనతాపార్టీతో ఉన్నఎన్డీయే భాగస్వామ్యపక్షాలు 52లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాయి. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్యపక్షాలు కీలకం కాబోతున్నాయి. మొత్తం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలిచిన 52 లోక్‌సభ స్థానాలలో తెలుగుదేశం పార్టీ గెలిచిన 16 లోక్‌సభ స్థానాలు, జెడియు గెలిచిన 12 లోక్‌సభ స్థానాలు, శివసేన గెలిచిన 7లోక్‌సభ స్థానాలు, లోక్‌జనశక్తి పార్టీ గెలిచిన 5 లోక్‌సభ స్థానాలు కీలకపాత్ర పోషించబోతున్నాయి. ఈ నాలుగు పార్టీలు గెలిచిన 40లోక్‌సభ స్థానాలే ప్రభుత్వ ఏర్పాటులో కీలక భాగస్వామ్యం. ఈ నాలుగు పార్టీల మద్దతు లేకుండా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు దాదాపులేవు. ఎన్డీయే గెలిచిన 292 లోక్‌సభ స్థానాల నుండి ఈనాలుగు పార్టీల మద్దతును మినహాయిస్తే ఎన్డీయే బలం 252 లోక్‌సభ స్థానాలకే పరిమితం అవుతుంది.కాబట్టి కేంద్రంలో బిజెపి తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్ ఏక్‌నాథ్ షిండే చిరాగ్ పాశ్వాన్‌ల మద్దతు కీలకంగా మారింది. 38పార్టీల ఎన్డీయే కూటమిలో బిజెపి తరువాత చెప్పుకోదగిన లోక్‌సభ స్థానాలు గెలిచింది కూడా ఈ నాలుగు పార్టీలే. ఈ నాలుగు పార్టీలు తమ 40 లోక్‌సభ స్థానాల బలంతో ఇండియా కూటమికి మద్దతు



ఇచ్చినా ఇండియా కూటమి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కాబట్టి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో ఈ నాలుగు పార్టీలే కీలకం. అలాగే ఈ నాలుగుపార్టీల అధినేతలు దేశ రాజకీయాలలో భవిష్యత్తులో చక్రం తిప్పబోతున్నారు. కాబట్టే కేంద్రమంత్రివర్గ ఏర్పాటులో ఈ నాలుగు పార్టీలకు అవకాశం కల్పించి ఆరుమంత్రి పదవులు కేటాయించారు. దేశంలో ఉన్న ఆరు జాతీయ పార్టీలు 346 లోక్‌సభ స్థానాలలో గెలుపొందితే ప్రాంతీయ పార్టీలు 196 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి ఈ లోక్‌సభ ఎన్నికలలో తమ బలాన్ని పెంచుకున్నాయి. ఎన్డీయే కూటమిలోని ప్రాంతీయ పార్టీలు 52లోక్‌సభ స్థానాలలో విజయంసాధిస్తే ఇండియా కూటమిలో కూడా ప్రాంతీయ పార్టీలదే హవా. ఇండియా కూటమిలోని ప్రాంతీయ పార్టీలు దరిదాపు 128 లోక్‌సభ స్థానాలలో జయకేతనం ఎగరవేసినాయి. ఏ కూటమిలో లేని మరొక ఏడు పార్టీలు 10 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించినాయి. సమాజ్‌వాది లాంటి ప్రాంతీయ పార్టీ 37 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి బిజెపి, కాంగ్రెస్‌పార్టీల తరువాత లోక్‌సభలో మూడవ అతిపెద్ద పార్టీగా అవతరించింది.అలాగే తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం కూడా లోక్‌సభలో తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకొని సత్తాచాటాయి. ప్రాంతీయ పార్టీల సహకారం లేకుండా ఏ కూటమి కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థితిలో లేకపోవడం ప్రాంతీయ పార్టీలబలాన్ని చాటిచెబుతుంది. మోడీ ప్రధానిగా మూడోసారి ఏర్పడుతున్న ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వ సుస్థిరతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మనుగడ చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్, ఏక్‌నాథ్ షిండే,చిరాగ్ పాశ్వాన్‌లపై ఆధారపడిఉంది. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం నిలబడే అవకాశం మళ్లీ గెలిచే అవకాశాలు కనిపించడంలేదు.పల్టీరామ్‌గా పేరుగాంచిన నితీష్‌కుమార్ ఎంతకాలం మోడీప్రభుత్వానికి మద్దతిస్తారో అనే విషయంలో స్పష్టత లేదు. గతంలో మోడీ ప్రభుత్వం రామ్‌విలాస్ పాశ్వాన్ మరణించిన తర్వాత అతని సోదరుడు పశుపతి పాశ్వాన్‌నీ కేంద్రమంత్రివర్గంలోకి తీసుకొని చిరాగ్ పాశ్వాన్‌నీ ఘోరంగా అవమానించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా లాంటి కీలక హామీ విభజన చట్టంలో ఉన్నహామీలు నెరవేర్చకపోతే చంద్రబాబు నాయుడు మద్దతు కొనసాగడంపైకూడా అనుమానాలు ఉన్న నేపథ్యంలో గతంలో చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్ కాంగ్రెస్‌తోకూడా కలిసిపనిచేసిన నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వమనుగడ ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు. కేంద్రమంత్రివర్గ ఏర్పాటు తరువాత ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఒక్క మంత్రి పదవి, అది సహాయ మంత్రి పదవి కేటాయించడంతో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రఫుల్లపటేల్ అసంతృప్తి వ్యక్తం చేశారు.భాగస్వామ్య పార్టీలకు సముచితమైన స్థానం కల్పించడం కోరుతున్న మంత్రిత్వశాఖలు కేటాయించడం కూడా మోడీకి అంతసులభం కాదు. రాబోయే ఐదుసంవత్సరాలలో భాగస్వామ్య పార్టీలను సంతృప్తిపరచడం వారి డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించడం వారిలో అసంతృప్తి వ్యక్తం కాకుండా చూసుకోవడం ప్రతిపక్షాల నుండి ఎదురయ్యే రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడం మోడీకి కత్తి మీద సాము లాంటిదే. రాజకీయాలు ఎలా ఉన్నా లోక్‌సభలోని రెండు బలమైన పక్షాలు దేశం కోసం దేశ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాయని ఆశిద్దాం. ●

12-6pg5 BZ-GNTFINAL.qxd:12-6pg4.qxd 01/01/01 7:19 AM Page 1





MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 8:30 AM Page 1



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## సిఎం ప్రమాణస్వీకార ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాత్కర్ మంగళవారం పరిశీలించారు. ఈ నెల 12న



బుధవారం విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్ట్ వద్ద సియం ప్రమాణ స్వీకారం చేయనున్ననేపథ్యంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు వసతి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. చిలకలూరి పేటమున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీనివాసం ఫంక్షన్ హాల్, గ్రాండ్ వెంకటేష్, ఎస్ఎంఎస్ షాదీ ఖానా, చౌదయ్య హెల్త్ క్లబ్ తదితర ప్రదేశాలనుపరిశీలించారు. అక్కడి వసతి సౌకర్యాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఆయన సూచనలు చేసారు. సుదూర ప్రాంతాల నుండిచ్చే వారికి వసతితో పాటు బ్రేక్ ఫాస్ట్ అందచేసేల చర్యలు చేపట్టాలన్నారు. అలాగే మరుగుదొడ్ల సమస్య రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాత్కర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా స్దాయి అధికారులు ఉన్నారు.

## అమ్మవారికి పూజలు నిర్వహించిన టిడిపి మహిళా నాయకులు



యడ్లపాడు, జూన్ 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ పార్వతీ దేవి అమ్మవారి దేవాలయంలో తెలుగు దేశం పార్టీ మహిళా విభాగం నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ మరియు స్దానిక మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అఖండ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, గ్రామ, నియోజక వర్గ పార్టీ మహిళలు కె భవాని, పోపూరి లక్ష్మీ, షేక్ జరినాబేగం, రమాదేవి, వి సుమలత తదితరులు భారీగా తరలివచ్చారు.

## మలేరియా అనేది దోమల ద్వారా సంక్రమించే వ్యాధి : అడిషినల్ డైరెక్టర్ వీర్రాజు



యడ్లపాడు, జూన్ 11, ప్రభాతవార్త : మలేరియా అనేది దోమల ద్వారా సంక్రమించే ఓ తీవ్రమైన వ్యాధి అని, కొన్ని సార్లు ప్రాణాలకే ముప్పు తెచ్చే ఈ వ్యాధిని గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని జిల్లా అడిషనల్ డైరెక్టర్ జి వీర్రాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని బోయపాలెం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో కలసి మలేరియా వ్యతిరేక మాసోత్సవం ర్యాలీలో పాల్గొన్నారు. జూన్ ఒకటి నుండి 30వరకు ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సమతుల్యత సాధనకు మలేరియా వ్యతిరేక పోరాటాన్ని వేగవంత చేద్దాం అని అన్నారు. అనంతరం సిబ్బందికి తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియజేసారు. ప్రస్తుతం తీసుకుంటున్న వివరాలను సిబ్బందిని అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో యడ్లపాడు, బోయపాలెం పరిధిలోని వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

యడ్లపాడు, జూన్ 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని కొండవీడు కొండల వద్ద వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పూనుకున్న సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్దానిక ఎస్సై జి శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపిన వివరాల



ప్రకారం మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన వారు గుర్తించి సమాచారం ఇవ్వటంతో సంఘటనా స్దలంకు చేరుకొని వివరాలు సేకరించటం జరిగిందని, ప్రత్తిపాడు మండల పాత మల్లాయి పాలెం గ్రామానికి చెందిన వజ్రాల సుబ్బారెడ్డి(37) అనే వ్యక్తి పొలాలు కౌలుకుతీసుకొని మేడికొండూరు గ్రామంలో కుటుంబంతో ఉంటున్నాడని, అయితే సోమవారం స్వంత గ్రామానికి వచ్చి బందువులను కలిసి తిరిగి మంగళవారం ఉదయం తిరుగు ప్రయాణంలో బోయపాలెం గ్రామం వద్దకు వచ్చి పురుగు మందు సేవించటం జరిగిందన్నారు. ఇతనికి భార్య వరలక్ష్మీ ఇరువురు సంతానం ఉన్నారని, భార్య ఇచ్చిన ఫిర్యాదులో గత కొంత కాలంగా అప్పుల బాధతో సతమతమవుతున్నాడని అందులో భాగంగా కుటుంబ భారం తట్టుకోలేక ఆత్మహత్యకు పూనుకోవటం జరిగిందన్నారు. అయితే మృతుడిని చూసేందుకు వచ్చిన గ్రామస్దులు ఇటీవల జరిగిన ఎన్నికలలో బెట్టింగ్ కూడా కారణమని అంటున్నారు. ఏది ఏమైనా పూర్తివిషయాలు పోలీసుల విచారణలో తేలవల్సి ఉంది.

## ఘనంగా కోదండరామస్వామి ఆలయ వార్షికోత్సవం



వినుకొండ, జూన్ 11, ప్రభాతవార్త: మండలంలోని గోనుగుంట్లవారి పాలెం గ్రామంలో శ్రీ కోదండరామస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.

## పాఠశాలలు పున:ప్రారంభానికి మిగిలింది ఒక్కరోజే! పుస్తకాలు అందజేత, యూనిఫాం రాలేదు

రెంటచింతల, జూన్ 11 ప్రభాతవార్తః విద్యార్థులకు వేసవి సెలవులు ఒక్క రోజుతో ముగియనున్నాయి. పాఠశాలలు పున: ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో 2024-2025 నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ఉచిత పాఠ్య పుస్తకాలు ఈ యేడాది సకాలంలో ఎంత మేర సమకూరుస్తారనే విషయంపై సందిగ్ధత నెలకొంది. వాస్తవంగా పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు మొదటి రోజునే పాఠ్య పుస్తకాలు అందజేయాల్సి ఉంది. అయితే ఈ యేడాది 13వ తేదీన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తెరుచుకోనున్నాయి. మండలంలోని 38 పాఠశాలలకు దాదాపు 42 వేల పాఠ్య పుస్తకాలు సరఫరా కావాల్సి ఉంది. అయితే 15226 పాఠ్యపుస్తకాలు మాత్రమే సరఫరా అయ్యాయి. స్టూడెంట్ కిట్స్ 3626 వచ్చాయి. విద్యాశాఖ ఆధ్వర్యాన ఇప్పటికే బడిబాట నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మారినా ఉన్నతాధికారులు విద్యార్థుల బాగోగులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. బడులు తెరిచే లోపే అన్ని వసతులు కల్పిస్తామని ప్రచారం చేస్తున్నారు. యూనిఫాం, పుస్తకాలపై మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో గందరగోళం నెలకొంది.

## ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన కారంపూడి ఎన్డీఏ కూటమి సభ్యులు



కారంపూడి, జూన్ 11 ప్రభాతవార్త: నరసరావుపేట పార్లమెంటు సభ్యులుగా అధిక మెజార్టీతో గెలుపొందిన లావు కృష్ణదేవరాయలు, మాచర్ల శాసన సభ్యులుగా అధిక మెజార్టీతో గెలుపొందిన జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కారంపూడి ఎన్డీఏ కూటమి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొంగర లక్ష్మీనారాయణ, కర్ణ సైదారావు, వడ్లమూడి హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులు భవిరిశెట్టి రామారావు, వందనపు రామాంజి, బీజేపీ రాష్ట్ర ఓబీసీ సెల్ కన్వీనరు శెట్టి హనుమంతరావు, బీజేపీ కారంపూడి మండల ప్రధాన కార్యదర్శి కజ్జం పెద్ద ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## బ్రహ్మారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మొక్కులు తీర్చుకున్న టీడీపీ శ్రేణులు

మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ టీడీపీ నేత ఉప్పుతోళ్ల చెన్నకేశవులు మొక్కుకున్నారు. బ్రహ్మానందరెడ్డి మాచర్ల



నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మంగళవారం మండాది వెళ్లే రహదారిలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. తెలుగుదేశం హయాంలోనే సామాన్యులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉండి వచ్చే ఫలాలు అందిస్తామన్నారు. ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో బండ్ల శ్రీను తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## సిఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకార ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు

నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు చేసే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం ఇందుకు సంబంధించి



స్దానిక టౌన్‌హాల్లో చేస్తున్న కార్యక్రమాలను వారు మునిసిపల్ కమీషనర్ సి రవిచంద్రారెడ్డితో కలిసి పరిశీలించారు. టౌన్‌హాల్లోభారీ ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కష్టాలుఅనుభవించిన ప్రజలు రేపటి నుండి మంచి పాలన చూస్తారని పేర్కొన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కాబోతున్నారని తెలిపారు. వైకాపా పాలనలో మోసపోయిన ప్రతి పార్టీ కార్యకర్త, సాధారణ పౌరులు ఇక నుండి ప్రజల కోసం నడిచే ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని చూస్తారని పేర్కొన్నారు. సియం ప్రమాణ స్వీకారనికి రాలేకపోతున్న ప్రతి ఒక్కరూ పట్టణంలోని టౌన్‌హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాలనువీక్షించే ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు పార్టీ నాయకులు కపలవాయి విజయకుమార్, మాబు, బడే, పురపాలకసంఘ అధికారులు ఉన్నారు.

## ఎస్ఎస్టీ స్టేట్ జనరల్ సెక్రటరీగా సుధారాణి



నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణానికి చెందిన బొల్లా సుమన సుధారాణి ఎస్సీ ఎస్టి హక్కులపరిరక్షణ మండలి స్టేట్ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి మంగళవారం వారికి నియామక పత్రం అధ్యక్షులుబుల్లా రాజారావు విడుదల చేసారు. విజయవాడలో జరిగిన ఏపి ఎస్సిఎస్టి హక్కుల పరిరక్షణ మండలి సమావేశంలో నియామక పత్రాలను సుధారాణి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సిఎస్టిలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చేసంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తామని తెలిపారు.

### కె-రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన

నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నామని పాఠశాల డైరెక్టర్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు.



మంగళవారం పాఠశాలలో వారు మాట్లాడారు. విశాలమైన ఆవరణలో పాఠశాల నిర్వహణ జరుగుతుందన్నారు. పూర్తి స్దాయిలో మొదటి సంవత్సరం నుండి సిబిఎస్ సిలబస్‌తో తరగతులు జరుగుతున్నట్లు తెలిపారు. మాజీ రాష్ట్రపతి వెంకయ్యానాయుడు అమృత హస్తలతో పాఠశాల ప్రారంభమైందన్నారు. చిన్నారుల భవిష్యత్ ఉన్నతంగా తీర్చిదిద్దే ప్రణాళికలు అమలు చేయటం జరుగుతుందన్నారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్స్, పూర్తి గ్రీన్ క్యాంపస్, హైటెక్ మోడరన్ ల్యాబ్స్, ఏసి బస్సులు, ఏసి క్లాస్‌రూమ్స్, ఏసి డైనింగ్ హాల్, ఏసి హాస్టల్‌తో విద్యార్థులకు విద్యా బోధన అందిస్తున్నట్లు డైరెక్టర్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. అదే విధంగా ఇప్పటికే ఆడ్మిషన్స్ జరుగుతున్నట్లు, పూర్తి స్దాయిలో తరగతుల నిర్వహణ ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాల విద్యా సేవలను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ నాతాని వెంకటేశ్వర్లు కోరారు.

## పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య

వెల్దుర్తి, జూన్ 11 ప్రభాతవార్తః మండల పరిధిలోని రచ్చమలపాడు గ్రామానికి చెందిన ఐటంరాజు



వెంకటేశ్వర్లు (45) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంకటేశ్వర్లు తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు అతని కోసం గాలిస్తుండగా మండాది గ్రామ సమీపంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వెనుక వెంకటేశ్వర్లు మృతిచెంది ఉండడాన్ని స్థానికులు గమనించారు. రెండేళ్లుగా వ్యవసాయంలో నష్టాలు రావడంతో రూ. 11 లక్షల మేరకు అప్పులైనట్లు తెలుస్తోంది. మృతుడు తనకు ఉన్న రెండు ఎకరాలకు తోడు మరో మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇతనికి భార్య అంజమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. వెంకటేశ్వర్లు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ దోమ తెరలను వాడాలి



మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్తః దోమల భారిన పడకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలను వాడాలని మండలంలోని కంభంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అరుణ్‌కుమార్ సూచించారు. మంగళవారం కంభంపాడులో వైద్య సిబ్బంది మలేరియా మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ దోమకాటుతో విషజ్వరాలు ప్రభలే అవకాశం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలను నివారించవచ్చని తెలిపారు. గృహ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు బీబీరావు, ఎస్‌కే బాషా, మురళీధర్, బాలయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నేతలు ప్రత్యేక పూజలు



మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్తః పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో గల ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కూటమి నేతలు ప్రత్యేక పూజలు జరిపారు. కూటమి అధికారంలోకి రావడంతోపాటు, కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. 101 కొబ్బరికాయలను కొట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావు, ఒర్సు క్రాంతికుమార్, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## 41 మందికి రిమాండ్

మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్తః మాచర్ల నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో జరిగిన ఘర్షణలకు సంబంధించి 41 మందిని అరెస్ట్ చేసి నెల్లూరు సబ్‌జైల్‌కు రిమాండ్‌కు పంపినట్లు మాచర్ల రూరల్ సీఐ సురేష్ తెలిపారు. వెల్దుర్తి మండలం కొత్తపుల్లారెడ్డిగూడెంలో జరిగిన ఘర్షణలకు సంబంధించి పలు సెక్షన్ల కింద 20 మందిపై, గొట్టిపాళ్ల ఘర్షణలో 9 మందిపై, మాచర్ల మండలం కంభంపాడు ఘర్షణలో 12 మందిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. వీరందరిని న్యాయాధికారి నెల్లూరు సబ్‌జైల్‌కు రిమాండ్‌కు ఆదేశించారని చెప్పారు.

## ఈదురు గాలులకు కూలిన వృక్షం



మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో సోమవారం వీచిన ఈదురు గాలులకు మున్సిపల్ కార్యాలయంకు వెళ్లే రహదారి వద్ద ఓ భారీ వృక్షం కూలిపోయింది. ఆ సమయంలో జనసంచారం లేకపోవడం పెను ప్రమాదం తప్పింది. ఎన్నో యేళ్ల నుంచి ఉన్న చెట్టు కూకటివేళ్లతో సహా పెకలించుకొని నేలకొరిగింది. చెట్టు కింద ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

## జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో చైతన్య లిటిల్స్ విద్యార్థినికి 23వ ర్యాంక్



చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త: జెఈఈ అడ్వాన్సడ్ 2024 ఫలితాలలో చైతన్య లిటిల్స్ విద్యార్థిని కిలారు శ్రేయ అత్యుత్తమ ప్రతిభ కనపరిచింది. వ్యవసాయ కుటుంబానికి చెందిన శ్రేయ ఆల్ఇండియా స్దాయిలో23వ ర్యాంకు సాధించింది. అదేవిధంగా చైతన్యలిటిల్స్ కు చెందిన యం రవిచంద్రసాయి అల్ఇండియా స్దాయిలో774వ ర్యాంకు సాధించారు. షేక్ షారూఫ్ 2500వ ర్యాంకు సాధించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్దులకు మంగళవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ ఈదర వెంకట గిరీష్‌బాబు విద్యార్దులను, వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ర్యాంకులు సాధించిన కే శ్రేయకు రూ 10వేలు, యం రవిచంద్రకు రూ10వేలు, షారూఫ్‌కు రూ5వేలు స్కాలర్‌షిప్‌గా అందించారు. ఈ సందర్భంగా విద్యార్దులు మాట్లాడుతూ చైతన్యలిటిల్స్ లో అందించిన ఒలంపియాడ్ కరిక్యులమ్ మంచి ఫౌండేషన్ ఇవ్వడంవల్ల ఇంత గొప్ప ర్యాంకులు సాధించగలిగామని తెలియచేశారు. ఈ సందర్భంగా డైరక్టర్ గిరీష్‌బాబు మాట్లాడుతూ విద్యార్దులను, వారి తల్లితండ్రులను అభినందించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తద్వారా సమాజఅభివృద్ధికి తోడ్పాటు నందించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డివి లక్ష్మీ, ఏఓ రామకృష్ణ, విద్యార్దుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చౌక్‌బాల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు



చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ చౌక్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో జరిగిన 14వ జూనియర్ చౌక్‌బాల్ బాలబాలికల పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారుకలు అసోసియేషన్ చైర్మన్ చేబ్రోలు మహేష్, కార్యదర్శి ఎస్ సుధాకరరావు, ఆర్గనైజింగ్‌కార్యదర్శి పి ప్రవీణ్‌లు పాల్గొని విద్యార్దులకు సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గసభ్యులు, వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరుగులు తీయనున్న రాష్ట్ర అభివృద్ధి: బాలాజీ

చిలకలూరిపేట, జూన్11, ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధి ఇకనుంచి శరవేగంగా పరుగులు పెట్టనున్నదని, కూటమి ప్రభుత్వం కొలువుతీరనున్న నేపద్యంలో ప్రమాణస్వీకారం చేస్తున్నముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు, జనసేన సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ శుభాకాంక్షలు తెలియచేశారు. మంగళవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమిపాలన కొనసాగనున్నదని వెల్లడించారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన ఉండబోతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడమే తమ లక్ష్యంగా కూటమిగా ఏర్పడిన పార్టీలు ప్రజాభిష్టంమేరకు పాలన కొనసాగనుంచనున్నాయని వెల్లడించారు.

## ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావును కలిసిన డాక్టర్ అరవిందబాబు



నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త : చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావును మంగళవారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్‌చదలవాడ అరవిందబాబు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా వారు సత్కారించారు. ఎన్నికలలో ఘన విజయం సాధించిన తర్వాత సంతోషం పంచుకునేందుకు ఈ కలియిక జరిగిందన్నారు. శాలువతో ఎమ్మెల్యే పుల్లారావును ఘనంగా సత్కారించారు. రాష్ట్రంలో ఐదేళ్ల అరాచకానికి తెర పడిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి ముందుకు వెళతామన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో సవాళ్లు ఎదుర్కోవటం జరిగిందన్నారు. అవమానాలు ఎదురైన వెనుతిరగలేదని గుర్తు చేసారు. తమ వెంట పోరాటంలో నిలిచిన ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు తాము రుణపడి ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కపలవాయి విజయకుమార్ తదితరులు ఉన్నారు.

**పట్టణంలోని నాలుగో వార్డులో టిడిపి నాయకుల ప్రార్థనలు :**

పట్టణంలోని నాలుగో వార్డులో టిడిపి నాయకులు జెండా చెట్టు వద్ద మాజీ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ షేక్ మీరావలి ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా నరసరావుపేటలో టిడిపి గెలుపు కోసం అందరూ ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గెలుపు ప్రజా విజయమన్నారు. వారి నాయకత్వంలో నరసరావుపేట మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చెందాలని షేక్ మీరావలి పేర్కొన్నారు.

## మంత్రి పదవి ఛాన్స్ దక్కేనా?!



వినుకొండ, జూన్11, ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన జీ.వీ ఆంజనేయులు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వెన్నుచూపని నేతగా తెలుగుదేశం పార్టీలో దమ్మున్న లీడర్‌గా గుర్తింపు పొందారు. ఉమ్మడి గుంటూరు, పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షునిగా పదేళ్ళు జీ.వీ అంకితభావంతో పని చేసి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచి జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా అదరక, బెదరక పోరాడి పార్టీ విజయానికి ఎంతగానో కష్టపడి పని చేసిన జీ.వీకి మంత్రి పదవి రావాలని పల్నాటి ప్రజలు కోరుకుంటున్నారు.

**వినుకొండ నుంచి మూడుసార్లు గెలిచిన ఏకైక నేత జీ.వీ.:** పల్నాడు జిల్లాలో కీలకంగా ఉన్న వినుకొండ నియోజకవర్గం 1962లో ఏర్పడింది. ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరిగాయి. ఇంతవరకు ఏ ఎమ్మెల్యేగా కూడా మూడుసార్లు ఇక్కడ నుంచి విజయం సాధించలేదు. జీ.వీ ఆంజనేయులు మాత్రమే మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం విశేషం. జగన్ ప్రభుత్వం జీ.వీపై 18 కేసులు పెట్టింది. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, బెదిరించినా జీ.వీ మాత్రం వెనక్కి తగ్గలేదు. తనపై పెట్టిన కేసులే కాక కార్యకర్తలపై పెట్టిన కేసులకు కూడా జీ.వీ ఖర్చులు భరించారు. క్యాడర్‌ను బలోపేతం చేశారు. కష్టపడ్డ నేతకు మంత్రి పదవి దక్కాలని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆశిస్తున్నారు.

**పార్టీ కోసం సర్వస్వం త్యాగం.....** నిజానికి ఆయన్ని వ్యాపారాలు కూడా చేసుకోనివ్వలేదు. అయినా సరే పార్టీ కోసం అడ్డంగా నిలబడిపోయాడు. ఎంతో ఆర్థిక నష్టం కలిగింది. అయినా సరే పార్టీకి తన అండదండలు అందించారు. పార్టీ కోసం ఆస్తులు అమ్మేసి మరీ పార్టీ కార్యక్రమాలకు ఖర్చు చేశారు. లోకేష్ యువగళం యాత్ర నియోజకవర్గ పరిధిలో వారం రోజులు పాటు కొనసాగింది. రాత్రి, పగలు తేడా లేకుండా యువగళం పాదయాత్ర విజయవంతం చేయడానికి జీ.వీ చేసిన ఖర్చు, కష్టం అంతా ఇంతా కాదు.

పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీలు గెలిపించుకు రావాలని చంద్రబాబు, లోకేష్‌బాబులు చెప్పిన మాటను అక్షర సత్యం చేసి నిలబెట్టారు. ఏడు అసెంబ్లీ స్థానాలు తెదేపాకు దక్కడంలో జీ.వీ పట్టుదలతో ఎంతో పని చేశారు. పెదకూరపాడు టికెట్టు దక్కని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను కూర్చోబెట్టి మాట్లాడారు. అసంతృప్తులను చల్లార్చారు. అంతేకాకుండా భాష్యం ప్రవీణ్ గెలుపుకు వెనకుండి జీ.వీ ఎంతో కృషి చేశారు. అలాగే కోడెల శివరాం, కన్నా లక్ష్మీనారాయణ మధ్య సయోధ్య కుదిర్చారు. నర్సరావుపేటలో అరవిందబాబు, మాచర్లలో బ్రహ్మారెడ్డి విజయానికి ఆర్థికంగా అండగా ఉన్నారు.

## జూలకంటి విజయంపై సౌదీలో సంబరాలు



మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్తః గల్ఫ్ దేశమైన సౌదీ అరేబియాలో పల్నాడు ప్రవాసులు సంబరాలు జరుపుకున్నారు. మాచర్ల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో 100 మంది ప్రవాస కుటుంబాలు సంబరాల్లో మునిగాయి. అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బ్రహ్మారెడ్డికి వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈనాడు గ్రూప్స్ చైర్మన్ చెరుకూరి రామోజీరావుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తికి చెందిన యెంపరాల శ్రీనివాసరెడ్డి, మాచర్లకు చెందిన షేక్ జానీ, రాజశేఖర్ చెన్నుపాటి, ఇస్మాయేల్, శిల్ప, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు అందని నగదు

రెంటచింతల, జూన్ 11 ప్రభాతవార్తః మండలంలోని చాలా మంది మహిళల ఖాతాల్లో చేయూత జమ కాకపోవడంతో ఇక చేజారినట్లేనని మహిళలు గుసగుసలాడుతున్నారు. ఈ యేడాది వైఎస్ఆర్ చేయూత పథకానికి సంబంధించి వైసీపీ ప్రభుత్వం నాలుగో విడత నగదును విడుదల చేసింది. కొద్ది మంది మహిళల ఖాతాల్లో మాత్రమే నగదు జమ కావడంతో ఇంకా తమ ఖాతాల్లో నగదు జమ కాని మహిళలు ఆందోళన చెందుతున్నారు. ఈ పథకం నిధులు పూర్తిగా జమ కాకుండా ఉంటే పర్వాలేదని, కొంత మంది మహిళలకు వారి ఖాతాల్లో డబ్బులు జమై మిగిలిన వారికి కాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

12-6Pg3exGGGGGGE.qxd:12-6Pg3exHMNWJQE.qxd 01/01/01 9:40 AM Page 1




epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అమరావతి : fb.com/vaartha

Published from Vijayawada, Ongole, Guntur, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 133 పేజీలు: 16 వెల: 6.50

## హత్యకేసులో ప్రముఖ నటుడు అరెస్టు

## 18న వారణాసికి ప్రధాని మోడీ



## ప్రమాణోత్సవానికి విశిష్ట అతిథిగా చిరంజీవి

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి అగ్ర కథానాయకుడు చిరంజీవి హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశిష్ట అతిథిగా హాజరుకావాలని కోరుతూ చిరంజీవి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈరోజు సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన విజయవాడ వెళ్లనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లనున్నట్లు తెలుస్తుంది. రామ్‌చరణ్ కూడా హాజరుకానున్నారు. మరో వైపు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం 11.27 నిమిషాలకు సీఎంగా బాబు ప్రమాణ >>2

## ఇఏపి సెట్ ఫలితాలు విడుదల

**ఇంజినీరింగ్: 75.51%**

**అగ్రికల్చర్: 84.81%** >>2

# ప్రజాతీర్పు అపూర్వం

## ఎన్డీయె శాసనసభాపక్షనేతగా చంద్రబాబు ఏకగ్రీవం

మన రాజధాని అమరావతే.. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తాం

కేంద్రం సహకారంతో పోలవరం పూర్తి చేస్తాం

ప్రధాని మోడీ, ఎన్డీయె నేతలు వస్తున్నారు

ఇది ఓ అద్భుత కలయిక అంటూ పవన్‌ను ప్రశంసించిన చంద్రబాబు



మంగళవారం విజయవాడలో జరిగిన ఎన్డీయె శాసనసభా పక్ష సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు. చిత్రంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్, రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు ఇవ్వని అపూర్వమైన తీర్పును ప్రజలు అందించారని,ఇది తానెన్నటికి మరువలేని విషయమని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు.ఇక రాష్ట్రంలో మూడు రాజధానుల ఆటలాడే పరిస్థితి లేదన్నారు.అమరావతే రాజధానిగా ఉంటుందన్నారు.విశాఖను ఆర్థిక, ఆధునిక రాజధానిగా చేసుకుందామన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,బిజెపి మహా కూటమి శాసనసభా పక్ష బేటీ విజయవాడ ఎ-వన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది.ఈ బేటీలో చంద్రబాబు కూటమి శాసనసభా పక్షనేతగా ఎన్నుకున్నారు. సీఎం అభ్యర్థిగా ఎన్నుకున్నారు.ఆయన పేరును జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రతిపాదించగా,మూడు పార్టీల ఎంఎల్‌ఏలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఆయన కూటమి శాసనసభా పక్షనేతగా చంద్రబాబు ఎన్నికైనట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు.ఈ ఏకగ్రీవ తీర్మానాన్ని కూటమి నేతలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పంపనున్నట్లు వెల్లడించారు.బుధవారం ఉదయం 11.27గంటలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 14 ఏళ్ళు సీఎంగాను,15 ఏళ్ళు ప్రతిపక్షనేతగా ఉన్నాను. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని ముందుకు వెళ్ళాం అన్నారు. ఏపీలో చాలా సమస్యలు ఉన్నాయి. రాష్ట్రం పూర్తిగా శిథిలమైందన్నారు. ఆర్థికంగా సంక్షోభంలో ఉందన్నారు.అన్ని వర్గాలు దెబ్బతిన్నాయి.రైతులు అప్పుల పాలయ్యారు.పదేళ్ళ తరువాత రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితి ఉందన్నారు.కక్షపూరిత రాజకీయాల లేకుండా నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్ళాలన్నారు.మూడు రాజధానులంటూ ఆటలాడే పరిస్థితి ఉండదన్నారు.ఓటర్లు ఇచ్చిన తీర్పు రాష్ట్ర చరిత్రలో నిలుస్తుంది.పదవి వచ్చిందని విర్రవీగితే ఇదే పరిస్థితి వస్తుందన్నారు.తప్పుచేసిన వారిని క్షమిస్తే అలవాటుగా మారుతుంది.వారికి చట్టపరంగా శిక్ష పడాల్సి ఉందన్నారు.విధ్వంస,కక్ష రాజకీయాలను ప్రక్షాళన చేయాలన్నారు. నా కుటుంబానికి తీరని అవమానం జరిగింది.గౌరవ సభకాదు, కౌరవ సభ అని చెప్పి బయటకు వచ్చాను. మళ్ళీ గెలిచి గౌరవంగా సభలో అడుగు పెడతా >>2

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉ.11.27 గం.

వేదిక: కేసరిపల్లి ఐటిపార్క్ గ్రౌండ్స్

ప్రత్యేక అతిథులు: ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, నడ్డా, చిరంజీవి, రజనీకాంత్

## భారీ భద్రతా ఏర్పాట్లు

**గన్నవరం, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ప్రమాణస్వీకారం చేస్తున్న చారిత్రక ఘట్టానికి సర్వంసిద్ధం అయ్యింది. గన్నవరం మండలం కేసరపల్లి ఐటి పార్కు సమీపంలో ప్రమాణస్వీకారోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దేశ ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా తదితర ప్రముఖులు హాజరుకానున్నందున భారీభద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాణస్వీకారోత్సవ బహిరంగసభ వద్ద ప్రధాన వేదికను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. బహిరంగసభా ప్రాంగణంలో భారికేడ్లు ఏర్పాటు చేసి వివిఐపిలు, విఐపిలు, మీడియా, అధికారులు, పార్టీకార్యకర్తలను ప్రజల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలు సిద్దం చేసారు. గ్యాలరీల్లోకి చేరుకునేందుకు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేసారు. గత ఐదురోజులుగా వివిధ ప్రభుత్వశాఖల కార్యదర్శులు, కమిషనర్‌లు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ >>2



చంద్రబాబు ప్రమాణస్వీకారానికి సిద్ధమైన వేదిక

## చంద్రబాబుకు గవర్నర్ ఆహ్వానం

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్డీఏ శాసనసభాపక్ష నేత నారా చంద్రబాబుని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆహ్వానించారు. చంద్రబాబునాయుడు సోమవారం సాయంత్రం ఆయనను కలుసుకుని ప్రభుత్వం ఏర్పాటు >>2



## అమిత్‌షాతో బాబు భేటీ



**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,బుధవారం సీఎంగా బాధ్యతలను స్వీకరిస్తున్న చంద్రబాబు నడుమ మంగళవారం రాత్రి పొద్దుపోయే సమయంలో ఓ ప్రత్యేక లాంచ్‌లో కీలక బేటీ జరిగింది.రాష్ట్రంలో టీడీపీ,జనసేన, బిజెపికూటమిగా ఉన్న మంత్రివర్గ కూర్పు,ఆయా వాగ్దానాల అమలుపై స్పష్టతతో పాటు,ల్యాండ్ టైటిల్ యాక్ట్, ముఖ్యంగా మహిళలకు ఉచిత ప్రయాణం ఇతరంశాలకు సంబం దించి కార్యచరణను పాటించడం. ప్రమాణ స్వీకా రం అనంతరం సంతకం చేసే ఫైల్స్,ఎన్డీఏ జాతీ యస్థాయి విధానాలకు భిన్న విధానాలు ప్రకటించకుండాపై అమిత్‌షా,చంద్రబాబు నడుమ చర్చ జరిగిందన్నారు.బేటీ అంశాలపై ఇంకా స్పష్టత లేదు.అమిత్‌షా ఈ రోజు బిజెపి జాతీయ అధ్య క్షుడు, కేంద్రమంత్రి జెపీ నడ్డా, కాపు జాగృతి నేత,బిజెపి తెలంగాణ మాజీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి బండిసంజయ్,కింజరపు రామ్మోహన నాయుడుతో పాటు ఈ రాత్రి ప్రత్యేక విమానంలో విజయవాడ(గన్నవరం) >>2

## ప్రజలు మెచ్చేపాలన అందిద్దాం

### అభివృద్ధిని సమష్టిగా ముందుకు తీసుకు వెళ్దాం: జనసేన అధినేత పవన్ కల్యాణ్



**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధిని సమిష్టిగా ముందుకు తీసుకుని వెళ్ళాల్సిన బాధ్యత,అవసరం ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలపై ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు.రాష్ట్ర ప్రజలు కూటమికి అద్భుతమైన మేజార్టీని ఇచ్చారు.అయిదు కోట్ల ప్రజలు మన మీద ఆశలు పెట్టుకున్నారన్నారు. వ్యక్తిగగతదూషణలకు, కక్షసాధింపులకు ఇది సమయం కాదన్నారు.మనమంతా అపార పరిపాలన దక్షుడు చంద్రబాబు నేతృత్వంలో ముందుకు అడుగులు వేద్దామన్నారు.విజయవాడ ఏ-వన్ కన్వెన్షన్ హాల్:లో జరిగిన ఎన్డీఏ కూటమిలో పవన్ ఉద్వేగంతో మాట్లాడుతూ అహంకారులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.తప్పు చేసిన వారిని వదలం చట్టప రమైన చర్యలుంటాయి.అయితే ఎవ్వరిపైనా వ్యక్తిగతంగా >>2






12-6pg8 BZ-GNTFINAL.qxd:12-6pg4.qxd 01/01/01 7:16 AM Page 1



